ఉపరాష్ట్రపతి వెంకయ్య సన్మాన సభకు సన్నాహాలు

సచివాలయ పరిసర ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్ శశిధర్ 7

రోబోటిక్ సర్జరీలకు పెరుగుతున్న ప్రాధాన్యం

- ల్యాప్రోస్కోపిక్ సర్జన్ పళనివేల్
- ఆసక్తికరంగా సైంటిఫిక్ సెషన్

8



మెయిన్‌లో..

గుంటూరు విద్యార్థికి అరుదైన అవకాశం

- స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా నియామకం

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



అమరావతి
గుంటూరు

ఆదివారం 20 ఆగస్టు 2017 | 20 | 1, 2 ★

తాలు కాయలతో కారం తయారీ



3

- లైసెన్సులు లేకుండానే వ్యాపార లావాదేవీలు
- ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులతో వెలుగులోకి..
- 36 శ్యాంపిల్స్ సేకరించి ల్యాబ్‌లకు పంపిన అధికారులు

మూడు నెలలైనా.. ముడిపడలేదు!

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర స్థాయి మహానాడుకు ముందే ప్రకటించాల్సిన అర్బన్, యువత కమిటీలను నేటికీ నియమించకపోవడం పార్టీ కేడర్‌లో నిస్తేజాన్ని ఆవహించేలా చేస్తున్నది. కమిటీల పదవీ కాలం ముగిసి మూడు నెలలు పూర్తి కావస్తున్నా, నూతన కార్యవర్గాలను ప్రకటించలేని పరిస్థితి కొనసాగుతుండటంపై రాష్ట్ర కమిటీ దృష్టి సారించాలని టీడీపీ కేడర్ కోరుకుంటున్నది.

20

- టీడీపీ నగర, యువత కమిటీల ప్రకటన ఎప్పటికో?
- రాష్ట్ర కమిటీ దృష్టి సారించాలని కోరుతున్న కేడర్

మన హార్డ్‌డిస్క్ భద్రమేనా?



- శరీరంలో అతి ముఖ్యమైన అవయవం మెదడు
- మనల్ని నడిపించే ఇంజన్ అదే
- మనలో జరిగే ప్రతి క్రియ, ప్రతిక్రియ దాని ఆదేశాల మేరకే జరుగుతుంది
- మెదడు ఆరోగ్యమే మన ఆరోగ్యం
- శరీరంలో అత్యంత శక్తి వినియోగదాయని
- పోషకాహారంతోనే సంపూర్ణ శక్తి
- అనునిత్యం మైండ్ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలి

శరీరంలో అతి ముఖ్యమైన భాగం మెదడు. కంప్యూటర్‌కు హార్డ్ డిస్క్ ఎలాంటిదో శరీరానికి మెదడు అలాంటిది. కోటాను కోట్ల జ్ఞాపకాలను భద్రపర్చుకునే శక్తి దీని సొంతం. శరీరంలోని అన్ని అవయవాలతో అనుసంధానమై ఉండే ఏకైక అవయవం మెదడు. శరీరానికి ఏ సమస్య వచ్చినా తొలుత స్పందించేది మెదడే. ఇంతటి ప్రయోజనవంతమైన మెదడు మనం చేసే కొన్ని పనుల వల్ల అనారోగ్యం బారిన పడుతోంది. జరుగుతున్న నష్టం తెలిసినా చాలామంది ఆ పనుల గురించి ఆలోచించరు. చిన్న పనులుగా కనిపించే వాటి వల్ల మెదడు ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. *- గుంటూరు*

ఏ యంత్రమైనా పనిచేయాలంటే శక్తి తప్పనిసరి. శరీరం కూడా యంత్రం వంటిదే. అందువల్ల ఆహారం ద్వారా దీనికి శక్తిని అందించాలి. పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే అది వివిధ ప్రక్రియల ద్వారా రక్తంలో కలిసి ఆయా రంగాలకు శక్తి అందుతుంది. అందువల్ల క్రమం తప్పకుండా ఆహారం తీసుకోవాలని వైద్యులు చెప్పేది అందుకే. ఇక మెదడు చురుకుగా పనిచేయాలంటే ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తప్పనిసరిగా చేయాలి. ఎందుకంటే రాత్రి భోజనం చేశాక ఎన్నోగంటల విరామం లభిస్తుంది. లాంగ్ గ్యాప్ వల్ల శరీరం శక్తి కోసం ఆతృతగా ఎదురు చూస్తుంది. ఈ క్రమంలో మెదడు చురుకుగా పనిచేయాలంటేఉదయాన్నే పోషకాహారం అందించడం తప్పనిసరి. తీసుకునే ఆహారంలో మంచి పోషకాలుంటే మెదడు చక్కగా పనిచేస్తుంది. బ్రేక్ ఫాస్ట్ చేయకపోతే శరీరానికి శక్తి సరిగ్గా అందదు. గ్లూకోజ్ లెవల్స్ పడిపోతాయి. దీనివల్ల రోజంతా చురుకుగా ఉండలేరు. ఏ పని సరిగ్గా చేయడం కుదరదు. చక్కెర ఎక్కువగా ఉండే తీపి పదార్థాలు, గ్లూకోజ్ ఎక్కువగా ఉండే కార్బొహైడ్రేట్లు ఉండే పదార్థాలను ఎక్కువగా తినకూడదు. అవి తింటే మెదడుకు పోషణ సరిగ్గా అందదు. దీని వల్ల మెదడు సరిగ్గా అభివృద్ధి చెందదు. మానసికంగా ఎదుగుదల తగ్గుతుంది.





ఓవర్ రియాక్ట్ అవడం

కొందరు చిన్న విషయాలకు ఓవర్‌గా రియాక్ట్ అవుతారు. ఇది మంచిది కాదు. ఓవర్‌గా రియాక్ట్ అవడం వల్ల మెదడుపై తీవ్ర ప్రభావం పడుతుంది. అది మెదడులోని రక్తనాళాలను బ్లాక్ చేస్తుంది. దీని వల్ల మానసిక శక్తి సన్నగిల్లుతుంది. అంతే కాకుండా గాలిలో కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఉండకూడదు. ఉంటే మెదడుకు ఆక్సిజన్ సరిగ్గా అందదు. ఫలితంగా మెదడు కణాలు నాశనమవుతాయి. దీనివల్ల మెద డు పనితనంపై ప్రభావం పడుతుంది.



ఎటువంటి ఆహారం తీసుకోవాలి

వాల్‌నట్స్: వాల్‌నట్స్‌లోని ఫోలిఫినాల్స్ న్యూరాన్స్ మెదడు కమ్యూనికేషన్స్ అభివృద్ధి చేస్తుంది. గుప్పెడు వాల్‌నట్స్ తీసుకోవడం వల్ల 19 శాతం జ్ఞాపకశక్తిని మెరుగుపరుచుకోవచ్చు.

కాఫీ: కాఫీలోని కెఫిన్ మెదడు చురుగ్గా ఉండడానికి పనిచేస్తుంది. కెఫిన్ అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఒకటి, రెండు కప్పుల కంటే ఎక్కువ కాఫీ తీసుకోకూడదు.

చేపలు: చేపల్లో ఒమేగా 3 ఫ్యాటి యాసిడ్స్ ఎక్కువగా వుంటాయి. ఇవి మెదడు చురుగ్గా ఉండడానికి సహాయపడతాయి. చేపలను రోజు డైట్‌లో తీసుకోవడం వల్ల మెదడు శక్తి పెరుగుతుంది.

ఆకుకూరలు : శరీరం మొత్తం, మెదడుకు విస్తరించిన రక్తనాళాలకు అవసరమయ్యే మెగ్నీషియం ఆకుకూరల్లో ఎక్కువగా ఉంటుంది. అందుకే మెదడు పవర్‌కు ఆకుకూరలు చాలా అవసరం.

ఫ్లాక్ సీడ్స్ : ఇవి చూడడానికి చాలా చిన్నవిగా ఉంటాయి. ఈ చిన్న వాటిలో ప్రోటీన్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ విత్తనాలు బ్రెయిన్ పవర్‌ను పెంచుతాయి. వీటిని పెరుగు, ఇతర వాటిలో కలుపుకుని తినవచ్చు.

ముస్సేల్స్: ముస్సేల్స్‌లో మెదడు కణాలను నిరోధించడానికి సహాయపడే విటమిన్ బి 12 అత్యధికంగా ఉంటుంది.

చాక్లెట్స్ : మెదడుకు రక్త ప్రవాహం మెరుగు పరచడంలో చాక్లెట్‌లు బాగా పనిచేస్తాయి. వీటిలో డార్క్ చాక్లెట్స్ మెదడును చురుగ్గా ఉంచేందుకు దోహదపడతాయి.

పెరుగు: చిక్కటి పెరుగులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. మెదడుకు సంబంధించిన అన్ని పనులు, మెదడు ఆరోగ్యాన్ని పెంచడంలో పెరుగు చక్కని ఆహారం.

ఆస్పరాగస్: ఫోల్లెట్ లెవల్స్ తక్కువ ఉన్నవారు డిప్రెషన్‌తో బాధపడుతుంటారు. ఆస్పరాగస్‌లో ఫోల్లెట్ ఎక్కువగా ఉంటుంది. ఇది తీసుకోడంలో డిప్రెషన్ నుంచి ఉపశమనం లభిస్తుంది.

పుదీనా : తాజా పుదీనా వాసన మెదడు పనితీరు పెంచడంలో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా మెదడును చురుగ్గా ఉంచేలా చేస్తుంది.

బ్లూ బెర్రీస్ : ఇవి శరీర ఆరోగ్యంతోపాటు బ్రెయిన్ ఫుడ్‌గా తీసుకుంటారు. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల మెదడును చురుగ్గా ఉంటుంది.

పసుపు: అల్జీమర్స్ వ్యాధిని నివారించడంలో పసుపు మంచి ఆహారం. అందుకే వంటకాల్లో పసుపు వేస్తుంటారు. వంటల్లో పసుపు వినియోగించడం వల్ల మెదడుకు సంబంధించిన ప్రమాదకర వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు.



టమాటా : మెదడు కణాలను నాశనం చేసే ఫ్రీరాడికల్స్ నుంచి రక్షించే లైకోపిన్ అనే పవర్‌ఫుల్ యాంటి ఆక్సిడెంట్‌లు టమాటాలో పుష్కలంగా ఉంటాయి. టమాటాలను రోజు తీసుకోవడం మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది.

అరటిపండ్లు: అరటిపండ్లలో మ్యాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. మెదడు పెరుగుదలలో మ్యాంగనీస్ చాలా ఉపయోగపడుతుంది.

గుడ్లు : గుడ్డులోని పచ్చసొన మెదడుకు ఉపయోగపడుతుంది. ఇందులోని పోషకాలు బ్రెయిన్ సెల్స్‌కు హెచ్చరికలను అందజేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి.


నీరు : బ్రెయిన్ యాక్టివ్‌గా వుండాలంటే నీరు చాలా అవసరం. మానసిక స్థితి మెరుగుపరచడంలో నీళ్లు చాలా కీలకం. శరీరంలో హైడ్రేషన్‌లో ఉంచడానికి నీరు అవసరం ఉంది.

ప్రతిరోజూ 7 నుంచి 8 గ్లాస్‌లు నీరు తప్పనిసరిగా తాగాలి. ఇవేకాకుండా ఆపిల్స్, చెర్రీస్, ద్రాక్ష, బ్రకోలీ, ఎండు ద్రాక్ష, గుమ్మడి గింజలు, ఓట్స్, బీట్‌రూట్, ధాన్యపు ఆహారం తీసుకోవడం మెదడు ఆరోగ్యానికి ఉపయోగపడతాయి.



మెదడుకు మేత

నిత్యం రొటీన్ జీవితం గడిపేవారు అప్పడప్పుడు మెదడుకు పని కల్పించాలి. సుడోకు ఆడడం, పజిల్స్ నింపడం, క్రియేటివ్‌గా ఆలోచించి వస్తువులు తయారుచేయడం వంటి పనులు చేస్తే మెదడు నిత్యం చురుకుగా పనిచేస్తుంది. ఎక్కువగా మాట్లాడకుండా వుండడం కూడా మంచిది కాదు. మితభాషిగా ఉండడం మంచిదే కానీ అవసరం వచ్చినప్పుడు మాత్రం అనర్గళంగా మాట్లాడాలి. దీనివల్ల కూడా మెదడు చురుగ్గా పనిచేస్తుంది. శరీర బరువులో మెదడు బరువు కేవలం రెండు శాతమే. కానీ గుండె నుంచి పంప్ అయిన రక్తంలో 15 శాతం మెదడే తీసుకుంటుంది. మనం పీల్చే ఆక్సిజన్‌లో 20 శాతం మెదడే స్వీకరిస్తుంది. శరీరానికి అందిన శక్తిలో ఐదో వంతు మెదడు వినియోగించుకుంటుంది. మనకోసం, మన శరీరం కోసం అనుక్షణం ఆలోచించేది మెదడే. ప్రతి ఆలోచన, ప్రతి కదలిక మెదడు ఆదేశాల మేరకే జరుగుతుంది. ఒక్క క్షణం కూడా విశ్రాంతి లేకుండా పనిచేసేది మెదడు. అందువల్లే దానికి శక్తి కూడా ఎక్కువ అవసరం అవుతుంది. మెదడు చురుగ్గా పనిచేయాలన్నా, ఆరోగ్యంగా వుండాలన్నా మంచి ఆహారం తీసుకోవడం తప్పనిసరి.



అనారోగ్యం చేస్తే విశ్రాంతి తప్పనిసరి

శరీరానికి ఆయా సందర్భాల్లో విశ్రాంతి తప్పనిసరి. అనారోగ్యం చేసినా కొంతమంది విశ్రాంతి తీసుకోకుండా పనిచేస్తారు. ఇలా చేయడం మంచిది కాదు. ఎందుకంటే అనారోగ్యంగా ఉన్నప్పుడు మెదడు విశ్రాంతి స్థితిలో వుంటుంది. అలాంటి స్థితిలో పనిచేస్తే మెదడుపై అధిక భారం పడుతుంది. ఫలితంగా మెదడుపై ఒత్తిడి పెరిగి అనారోగ్యం ఇంకా ఎక్కువవుతుంది. నిద్ర కూడా తగినంత ఉండాలి. నిద్ర తక్కువైతే మెదడుకు విశ్రాంతి వుండదు. దీనివల్ల మెదడు కణాలు నశిస్తాయి. ఇది మెదడు పనితీరుపై ప్రభావం చూపుతుంది.



పొగ ప్రభావం

ధూమపానం వల్ల మెదడుకు తీవ్ర హాని జరుగుతుంది. పొగ తాగడం వల్ల మెదడు కుంచించుకుపోతుంది. దీనివల్ల అల్జీమర్స్ అనే మతిమరుపు వ్యాధి వస్తుంది. మెదడు పనితనం తగ్గుతుంది. నిద్రించేటప్పుడు కొందరు తలకు దిండులు, లేదా దుప్పట్లు చుట్టుకుని పడుకుంటారు. ఇలా చేయడం వల్ల మెదడు నుంచి వచ్చే కార్బన్ డయాక్సైడ్ సరిగ్గా బయటకు వెళ్లదు. ఈ చర్యలు కూడా మెదడు పనితీరుపై ప్రభావం చూపుతాయి.

తాలు కాయలతో కారం తయారీ

- లైసెన్సులు లేకుండానే వ్యాపార లావాదేవీలు
- ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులతో వెలుగులోకి
- 36 శ్యాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపిన అధికారులు




కారంపొడి ప్యాకెట్లను పరిశీలిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు. కారం తయారీకి ఉపయోగిస్తున్న తాలు కాయలు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: కారం మిల్లులపై నిఘా తగ్గిందే తడవుగా మళ్లీ నాసిరకం పదార్థాలతో కారం పొడిని ఉత్పత్తి చేస్తున్నారు. లైసెన్సులు లేకుండానే ఈ కారాన్ని మార్కెట్‌లోకి వదులుతున్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు రెండు రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని రైతు బజార్‌లో నిర్వహించిన తనిఖీల్లో పరిశీలించిన కారంపొడిపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. దాంతో ఆయన ఆహార భద్రత శాఖ కమిషనర్ సుజాత శర్మతో మాట్లాడి నగరంలోని మిల్లులన్నింటిలో శ్యాంపిల్స్ తీయించాల్సిందిగా ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు శనివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన ఫుడ్ సేఫ్టీ అధికారులు ముగ్గురు చొప్పున 10 బృందాలుగా విడిపోయి 30 మిల్లులను తనిఖీ చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగిన ఈ దాడుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కారం తయారు చేస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది.

ఫుడ్ సేఫ్టీ నిబంధనల ప్రకారం నాణ్యమైన మిరపకాయలతోనే కారం ఉత్పత్తి చేయాలి. కారంపొడికి రంగు తీసుకొచ్చేందుకు ఎలాంటి మిశ్రమాలు కలపకూడదు. అయితే కారం మిల్లుల యాజమానులు ఇవేవీ పాటించడం లేదు. యార్డులో తాలు కాయలను క్వింటాల్ రూ. వెయ్యి నుంచి రూ. 2000కు కొనుగోలు చేసి కారంపొడి తయారు చేస్తున్నారు. వాటిల్లో ఫంగస్ ఉంటున్నా తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. కొందరైతే తొడిమెలతో కలిపి మిరపకాయలను కారం తయారీకి వినియోగిస్తున్నారు. తొడిమెలు వినియోగించడం ప్రమాదకరమని తెలిసినా పట్టించుకోవడం లేదు. ఇలా తయారు చేసిన కారంపొడికి రంగును మిశ్రమం చేసి ఆకర్షణీయంగా మారుస్తున్నారు. తూనికలు కొలతల శాఖ నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండానే ఆకర్షణీయమైన ప్యాకెట్లలో బ్రాండింగ్ చేసి మార్కెట్‌లోకి పంపిస్తున్నారు. హోటళ్లు, మెస్‌లు, కేటరింగ్ కాంట్రాక్టర్లు, హాస్టళ్లలో ఈ కల్తీకారం పొడినే ఎక్కువగా వినియోగిస్తోన్నారనేది బహిరంగ రహస్యమే. శనివారం జాయింట్ కమిషనర్ స్వరూప్ నేతృత్వంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్లు 10 బృందాలుగా ఏర్పడి 36 శ్యాంపిల్స్ తీసి లేబొరేటరికీ పంపించారు.

మిర్చి యార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు నేతృత్వంలో గతంలో 56 మిల్లులపై కేసులు నమోదు చేశారు. అప్పట్లో 20 వేల కల్తీ కారం బస్తాలను డంపింగ్ యార్డులకు తరలించారు. ఆ 56 కేసుల్లో లేబొరేటరీ నివేదికలు కూడా వచ్చాయి. 18 కేసుల్లో కారం సురక్షితం కాదని రావడంతో క్రిమినల్ కేసులు నమోదు చేసి మార్కెటింగ్ లైసెన్సులను రద్దుచేశారు. అయితే వాటిని సీజ్ చేయకపోవడంతో కారం ఉత్పత్తి ఏమాత్రం ఆగలేదు. 38 కేసులు జేసీ కోర్టులో విచారణ జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో క్రిమినల్ కేసులు నమోదు చేసిన 18 మిల్లులను మూసి వేయించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఫుడ్ సేఫ్టీ కమిషనర్‌కు యార్డు ఛైర్మన్ తాజాగా లేఖ రాశారు.

సెలూన్‌లో బార్బర్ ఆత్మహత్య

వినుకొండ: యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పట్టణంలోని రైల్వేపేటకు చెందిన రాయవరం అజయ్ లాయర్స్ స్ట్రీట్‌లోని ప్రిన్స్ సెలూన్‌లో బార్బర్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి సెలూన్‌లోని ఏసీ పాడవడంతో యజమాని అతడికి తాళాలు ఇచ్చి మరమ్మతు చేయించాలని చెప్పాడు. రిపేరు అనంతరం సెలూన్‌లోనే అతడు ఉరివేసుకొని ఉంటాడని భావిస్తున్నారు. ఉదయాన్నే షాపునకు వచ్చిన యజమాని షట్టర్‌ను పైకెత్తి చూడగా సెలూన్‌లోనే అజయ్ ఉరివేసుకొని ఉన్నాడు. దీంతో అతడి బంధువులకు, పోలీసులకు యజమాని సమాచారం అందించాడు. ఎస్ఐలు శివరామయ్య, శ్రీనివాసరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు విచారణ చేపట్టారు.

బైక్ ఢీకొని సైక్లిస్టు దుర్మరణం

- మోటారు సైక్లిస్టుకు తీవ్రగాయాలు




మృతిచెందిన కర్రి సుబ్బారావు. తీవ్ర గాయాలైన పాలపర్తి హర్ష

పడమర బాపట్ల (బాపట్లరూరల్): సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని వెనుక నుంచి బైక్ ఢీకొట్టిన ఘటనలో ఒకరు మృతిచెందగా మరొకరు తీవ్రగాయాల పాలయ్యారు. మండల పరిధిలోని పడమరబాపట్ల పంచాయతీలో ఉన్న సుబ్బారెడ్డిపాలెం అడ్డ రోడ్డు వద్ద శనివారం ఉదయం ఆ ప్రమాదం జరిగింది. రూరల్ ఎస్సై చల్లా సురేష్ తెలిపిన సమాచారం ప్రకారం... వెదుళ్ళపల్లి కుప్పలమిట్ట ప్రాంతానికి చెందిన కర్రి సుబ్బారావు (45) నాగేంద్రపురం వెళ్లేందుకు సైకిల్‌పై బయలుదేరాడు. ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోని సుబ్బారెడ్డిపాలెం అడ్డరోడ్డులో మలుపు తిరుగుతున్న సమయంలో వెదుళ్ళపల్లి నుంచి బైక్‌పై వస్తున్న పాలపర్తి హర్ష వేగంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సుబ్బారావు కాలుతెగి అవతల పడిపోవటమే కాకుండా రోడ్డుకు దూరంగా పడి అక్కడికక్కడే మృతిచెందాడు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పాలపర్తి హర్ష తీవ్రంగా గాయపడటంతో అతడిని ఏరియా వైద్యశాలకు తరలించారు. అప్పటికే అతను అపస్మారక స్థితికి చేరుకోవటంతో మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

కరెంటు షాక్‌తో తాపీ మేస్త్రీ మృతి



విద్యుత్ షాక్‌తో మృతిచెందిన షేక్ బాజీ

రొంపిచర్ల: మండలంలోని సంతగుడిపాడులో ఇంటి పని చేస్తుండగా విద్యుదాఘాతంతో తాపీ మేస్త్రి మృతిచెందాడు. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి: గ్రామానికి చెందిన షేక్ బాజీ(31) తాపీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గ్రామంలో ఓ ఇంటి నిర్మాణం కోసం శనివారం పని చేస్తుండగా పక్కనే విద్యుత్ వైర్లు తగిలి కింద పడిపోయి మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించారు. భార్య ఉజ్వానా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ నక్కా ప్రసాదరావు తెలిపారు. మృతుడికి ఇద్దరు సంతానం ఉన్నారు.

24న మండల పరిషత్ కార్యాలయంలో రుణ మేళా : ఎంపీడీవో

మంగళగిరి రూరల్ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 24వ తేదీ ఉదయం 11 గంటలకు రుణ మేళా నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జి.పద్మావతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యక్తిగత రుణాలు, 2017 - 2018 ఏడాదికి సంబంధించి అన్ని కార్పొరేషన్ల రుణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఈ క్యాంపును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు, సంబంధిత బ్యాంకు మేనేజర్లు అందరూ హాజరుకావాలని కోరారు.

'ఛాయాచిత్రాలతో జ్ఞాపకాలు పదిలం'

● మంగళగిరి ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

మంగళగిరి: భావితరాలకు మధుర జ్ఞాపకాలను అందించేది ఛాయాచిత్రాలేనని మంగళగిరి ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల అమర్‌నాథ్ అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా గాలిగోపురం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. పాతమంగళగిరి శ్రీకృష్ణ చైతన్య వృద్ధుల ఆశ్రమం, నవులూరు షారోను అనాథ బాలల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి ప్రదర్శనగా వెళ్లి తహసీల్దారు సంగా విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ అభివృద్ధి, అవసరాల నిమిత్తం కార్యాలయం ఏర్పాటు చేసుకునేందుకు స్థలం



లూయిస్ డాగ్యురే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఫొటో, వీడియోగ్రాఫర్లు

మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కొండా సుబ్బారావు, నందం నరసింహారావు, ఉపాధ్యక్షులు ఎం.నాగిరెడ్డి, గొడవర్తి జాన్‌బాబు, సహాయ కార్యదర్శి పల్లి ప్రకాష్‌బాబు, కోశాధికారి కొండా విజయ్‌కుమార్, జంజనం వీర్లు, వాసు విడేల, నందం వీరాంజనేయులు, కన్యాకుమార్, ఆమెన్, ప్రసాద్, నాగరాజు, వెంకటేశ్వరరావు, బిత్రా ఉమా, స్వామి, వెంకట్, సూర్యం, అన్నవరపు ధీరజ్, జాన్‌బాబు, పవన్, చక్రి, సురేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

29న అగ్రిగోల్డ్ చైతన్య యాత్ర రాక


చైతన్య యాత్ర గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న సీపీఐ నేతలు

మంగళగిరి టౌన్: అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్ర ఈ నెల 29వ తేదీన మంగళగిరి విచ్చేస్తుందని సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య తెలిపారు. ఈ యాత్రకు సంబంధించిన గోడప్రతులను మంగళగిరి సీపీఐ కార్యాలయం వేములపల్లి శ్రీకృష్ణ భవన్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాశయ్య మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాత్ర చేపట్టినట్లు చెప్పారు. అగ్రిగోల్డ్ బాధితులను చైతన్యవంతం చేసి వారికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని తెలిపారు. అగ్రిగోల్డ్ బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రకు స్వాగతం పలకాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నేతలు కృష్ణ, చక్రధరబాబు, వై.శివయ్య, వి.నరసింహారావు, దస్తగిరి, జవహర్‌జానీ పాల్గొన్నారు.

రుణ మేళాకు అనూహ్య స్పందన

తాడేపల్లి టౌన్: స్థానిక పురపాలక సంఘం ఆధ్వర్యంలో 2017-18 సంవత్సరానికి గానూ ఉండవల్లి సెంటరులో శనివారం ఏర్పాటు చేసిన రుణ మేళాకు అనూహ్య స్పందన లభించింది. ఎస్సీ అభ్యర్థులు 230 మంది, కాపులు 180, బీసీలు 125, ఎస్టీలు 42, మైనార్టీలు 46, క్రిస్టియన్ మైనార్టీ ఒక్కరు, వాషర్‌మెన్ ఫెడరేషన్‌కు సంబంధించి ఒక అభ్యర్థి మేళాకు హాజరయ్యారు. వివిధ బ్యాంకుల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. ధ్రువీకరణ పత్రాలు పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డి, సిబ్బంది పర్యవేక్షించారు.


రుణ మేళాకు హాజరైన దరఖాస్తుదారులు

యువతి తల్లిదండ్రులకు పోలీసుల కౌన్సెలింగ్

తాడేపల్లి: తమ కుమార్తె కనిపించడం లేదంటూ తాడేపల్లి మండలం కుంచనపల్లి గ్రామానికి చెందిన కె.లక్ష్మారెడ్డి ఈ నెల ఒకటిన తాడేపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సదరు యువతి కొల్లిపర మండలానికి చెందిన ఎల్.అనంత కుమార్ అనే యువకుడిని పెళ్లి చేసుకుని హైదరాబాద్‌లో ఉంటూ న్యాయవాది ద్వారా తమకు రక్షణ కల్పించాలని తాడేపల్లి పోలీసులు, తల్లిదండ్రులపై హైకోర్టులో రిట్ వేసింది. దీనికి సంబంధించి పోలీసులు కౌంటర్ కూడా దాఖలు చేశారు. సదరు జంట న్యాయవాది వద్ద ఉన్నట్టు హైకోర్టుకు విన్నవించడంతో యువతీ, యువకులను అప్పగించమని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో పోలీసులు వారిని కోర్టు ఎదుట హాజరు పరచి శనివారం తాడేపల్లి పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చారు. తల్లిదండ్రుల వద్దకు వెళ్లమని చెప్పగా ఆ యువతి ససేమిరా అని, తాము మేజర్లమని చెప్పడంతో మహిళ తల్లిదండ్రులను పిలిచి ఎలాంటి హాని తలపెట్టవద్దని కౌన్సెలింగ్ ఇచ్చి పంపివేసినట్టు తాడేపల్లి పోలీసులు విలేకరులకు తెలిపారు.

కొలనుకొండలో 'రైతు సేవలో రెవెన్యూ శాఖ'

తాడేపల్లి: మండలంలోని కొలనుకొండ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాడేపల్లి తహసీల్దార్ పద్మనాభుడు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పొలాలకు సంబంధించిన సమస్యలను అర్జీల రూపంలో అందిస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సుమారు 15 మంది రైతులు సమస్యలను అర్జీల రూపంలో అందించి పరిష్కరించాలని తహసీల్దారుకు విన్నవించారు. సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గరిక అనిత, ఆర్ఐ దుర్గారావు, వీఆర్వో ఆశా, సర్వేయర్ సాంబశివరావు, ఇన్‌చార్జి గ్రామ కార్యదర్శి గల్లా అమరేష్, స్థానిక రైతులు, మహిళలు పాల్గొన్నారు.



రెవెన్యూ సదస్సులో పాల్గొన్న తహసీల్దార్ తదితరులు

ఆమోదిని అనాథాశ్రమ బాలలకు వస్తువుల పంపిణీ

మంగళగిర రూరల్ : మండలంలోని కాజ టోల్‌ప్లాజా సమీపంలోని ఆమోదిని అనాథాశ్రమ బాలికలకు వీజే డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం టవల్స్, చెప్పులు, పండ్లు, బాలికలకు అవసరమైన వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ ప్రగడ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్నతనం నుంచే సేవాభావాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ నాదెళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు, అధ్యాపకుల సహకారంతో పది వేల రూపాయల విలువైన వస్తుసామగ్రిని ఆమోదిని వీధిబాలల రక్షణ కేంద్రానికి అందజేశామన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శిఖా శంకర్, పలువురు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


అనాథాశ్రమంలోని బాలికలకు టవల్స్ అందజేస్తున్న వీజే డిగ్రీ కళాశాల సిబ్బంది

31కి హౌసింగ్ సర్వే పూర్తి చేయాలి

మంగళగిరి రూరల్: ఉన్నతాధికారుల సూచనల మేరకు తమకు నిర్దేశించిన టార్గెట్లను సకాలంలో పూర్తిచేయాలని గ్రామ పంచాయతీల విస్తరణాధికారి పెద్దింటి రవి కుమార్ చెప్పారు. మండలంలోని చినకాకానిలో పంచాయతీ రాజ్ ఇన్‌ఫర్మేటిక్స్ సిస్టం (పీఆర్ఐఎస్ సర్వే) ను ఆయన శనివారం పరిశీలించారు. హౌసింగ్ సర్వేను ఆగస్టు 31వ తేదీలోపు పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారులు ఆదేశించినట్లు చెప్పారు. ప్రతి మండలానికి టార్గెట్లు నిర్ణయించారని, పంచాయతీ కార్యదర్శి ప్రతి రోజూ వారికి కేటాయించిన టార్గెట్ల ప్రకారం సర్వే చేసి, అధికారులు ఇచ్చిన సమయంలోపు సర్వే పూర్తి చేయాలన్నారు. కార్యదర్శి జి.శ్రీరామ్మూర్తి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


చినకాకానిలో సర్వే వివరాలు పరిశీలిస్తున్న రవికుమార్

కుంచనపల్లిలో సోషల్ ఆడిట్

తాడేపల్లి: మండలంలోని కుంచనపల్లి గ్రామ పంచాయతీలో శనివారం సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఆయా ప్రాంతాలకు వెళ్లి అధికారులు, సిబ్బంది పలుపనులపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో పెన్షన్లు పంపిణీ, ఎన్ఆర్ఈజీఎస్ పనులు తదితరాలపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించారు. పెన్షన్ల పంపిణీ సక్రమంగానే ఉందని పలువురు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ప్రతినిధి గోపి, డీఆర్‌టీ ప్రతినిధి లీల, గ్రామ కార్యదర్శి ఉమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

డాన్‌బాస్కోలో సేవా కార్యక్రమాలు

మంగళగిరి రూరల్ : మండలంలోని ఎర్రబాలెం డానాబాస్కో స్కూలులో అక్షయపాత్ర, థాంసన్ రాయిటర్స్ కార్పొరేషన్, హైదరాబాద్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్కూలు ఆవరణలో మొక్కలు నాటారు. బ్లాక్ బోర్డులకు పెయింటింగ్స్ వేశారు. విద్యార్థులకు ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్సుపై అవగాహన కల్పించారు. స్త్రీల రక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అక్షయ ప్రతినిధులు డిప్యూటీ మేనేజర్ లీల, సీనియర్ ఎగ్జిక్యూటివ్ రాఘవేంద్ర, ప్రదీప్, రవితేజ, థాంసన్ రాయిటర్స్ కార్పొరేషన్ ఉద్యోగులు 38 మంది పాల్గొన్నారు.

పిల్లలకు నచ్చిన రంగంలో ప్రోత్సహించాలి



ఫ్రెషర్స్ డే వేడుకల్లో ప్రసంగిస్తున్నడాక్టర్ సుబ్బారావు

మంగళగిర టౌన్: తల్లిదండ్రులు పిల్లలను విద్యా పరంగా ఒత్తిడికి గురిచేయరాదని, పాఠ్యాంశాలతోపాటుగా వారికి నచ్చిన రంగంలో రాణించేందుకు ప్రోత్సాహం అందించాలని సైకాలజిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు అన్నారు. మంగళగిరి వీజేపీ అండ్ డీఎల్‌బీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ వీవీ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ ప్రగతి, సమాజాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకమన్నారు. కళాశాల పూర్వ విద్యార్థిని పి.స్వాతి త్రివేణి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ద్వారా ప్రతిభా పురస్కారం అందుకున్న సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు, హస్తకళల బోర్డు మెంబరు అప్పికట్ల శ్రీహరినాయుడు, ఏఎన్‌యూ ప్రొఫెసర్ మధు, డాక్టర్ రహీమ్‌బాషా, చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి వి.వెంకటేశ్వరరావు, కళాశాల ఏవో వి.శ్రీధర్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులపై దౌర్జన్యం : ముగ్గురిపై కేసు నమోదు

తాడేపల్లి: విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై ముగ్గురు యువకులు దౌర్జన్యం చేసి పోలీసు జీపు అద్దాలు పగలగొట్టిన ఘటనకు సంబంధించి తాడేపల్లి పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుంచనపల్లి గ్రామానికి చెందిన క్రాంతికుమార్‌రెడ్డి బైపాస్‌లో కాఫీ డే పేరుతో షాపు నిర్వహిస్తున్నాడు. ఉదయం వేరే పని చేసుకుని సాయంత్రం కాఫీ షాపు నిర్వహిస్తూ ఉంటాడు. శుక్రవారం అర్థరాత్రి సమయంలో తాడేపల్లికి చెందిన పోలీసు సిబ్బంది నైట్ బీట్‌కు వెళుతూ షాపు తీసి ఉండడాన్ని గమనించి మూసివేయమని చెప్పారు. దీంతో క్రాంతికుమార్ తాను ఎస్‌ఐ గారికి చెప్పి షాపు నడుపుకుంటున్నానని బదులివ్వగా, రాత్రి సమయంలో షాపు తీసేందుకు వీల్లేదని పోలీసులు చెప్పారు. ఇంతలో హెడ్‌కానిస్టేబుల్ ప్రకాష్ అక్కడికి వచ్చి షాపు మూయాలని చెప్పడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. క్రాంతికుమార్‌కు బాసటగా మరో ముగ్గురు యువకులు వచ్చి హెచ్‌సీ ప్రకాష్‌తో వాగ్వాదానికి దిగి తాము దుకాణం మూసేది లేదని తేల్చి చెప్పి అక్కడ ఉన్న పోలీసు జీపుపై రాయి వేయడంతో జీపు అద్దాలు పగిలిపోయాయి. దీంతో విధి నిర్వహణలో ఉన్న తనను అడ్డుకున్నారంటూ హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ ఫిర్యాదు చేయడంతో క్రాంతికుమార్‌రెడ్డి, మరో ఇరువురిపై పోలీసులు ఐపీసీ సెక్షన్లు 353, 427 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డీఆర్ సిరీస్ నంబర్లకు భలే గిరాకీ

ఏపీ 16 డీఆర్ 6666కు రూ.5.10లక్షలు

విజయవాడ, ఆంధ్రజ్యోతి : రవాణాశాఖ కార్యాలయంలో డీఆర్ సిరీస్‌కు శనివారం నిర్వహించిన వెలంలో ఐదు దరఖాస్తులకు గాను రూ.80 వేలు, బిడ్డింగ్‌లో 12 దరఖాస్తులుగాను రూ.2,30,000+ 15,14, 198 సమకూరినట్లు రవాణా శాఖ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఫీజు కింద రూ.3,10,000, బిడ్డింగ్ కింద రూ.15,14,198 లభించినట్లు కార్యాలయం వివరించింది. ఏపీ 16 డీఆర్ 3456ను పున్నమ్మతోటకు చెందిన చాగర్లమూడి నిరుపమా చౌదరి తన ఆడికార్ కోసం రూ.3,27,500లకు దక్కించుకున్నారు. ఏపీ 16డీఆర్ 6666 నంబర్‌ను వర్సిటీ ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఆడికార్‌కు రూ.5,10,000కు దక్కించుకున్నారు. ఏపీ 16 డీఆర్ 7777 నంబర్‌ను రూ.3,10,999లకు చలసాని భార్గవ్ తన మెర్సిడస్ బెంజికార్ కోసం దక్కించుకున్నారు. ఏపీ 16 డీఆర్ 9999 నంబర్‌ను రూ.1,90,000లకు వీరపనేని రవికాంత్ తన కారు కోసం దక్కించుకున్నారు.

విజయవాడ రైల్వేకు పతకాలు తెచ్చిన మహిళా అథ్లెటిక్స్



పతకాలు సాధించిన క్రీడాకారిణులు

విజయవాడ: తమిళనాడులోని తిరుచ్చిలో జరుగుతున్న ఆల్ ఇండియా రైల్వే అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో విజయవాడ డివిజన్‌కు చెందిన క్రీడాకారిణులు పతకాలు సాధించారు. మహిళల అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్ల రిలేలో సౌత్ సెంట్రల్ మహిళా జట్టు క్రీడాకారిణులు అఖిల, సౌమ్య, కార్తీక్ లు గోల్డ్ మెడల్ సాధించారు. క్రీడాకారిణి సౌమ్య హిప్తోలైన్ ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించగా, క్రీడాకారిణులు అఖిల, కార్తీక్‌లు 100 మీటర్ల ట్రిపుల్ జంప్ వ్యక్తి గత ఈవెంట్‌లో నాల్గవ స్థానంలో నిలిచారు. 100 మీటర్ల హర్డ్‌లెస్ విభాగంలో సౌమ్య కాంస్య పతకం సాధించింది.

చినపాలెం చోరీ కేసులో ఐదుగురు నిందితుల అరెస్టు

● రూ.1.60 లక్షల విలువైన వస్తువులు స్వాధీనం ● నిందితులు వడ్లపూడి యువకులు



విలేకరుల సమావేశంలో చోరీ కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌ఐ, వెనుక నిందితులు

దుగ్గిరాల: మండలంలోని చినపాలెం గ్రామ శివారులో ఇటీవల జరిగిన చోరీ కేసులో ఐదుగురు నిందితులను శనివారం అరెస్టు చేసినట్లు దుగ్గిరాల ఎస్‌ఐ ఎం.మురళి తెలిపారు. ప్రస్తుతం తెనాలిలో నివాసముంటున్న చినపాలేనికి చెందిన పెమ్మసాని మురళీకృష్ణ ఇంట్లో రూ.లక్షా 90 వేల విలువైన వస్తువులు గత నెల 16న చోరీకి గురయ్యాయి. రేవేంద్రపాడు వద్ద శనివారం ఉదయం అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితులను పట్టుకుని విచారించగా అపహరించిన ఫ్రిజ్, ఏసీ, ఫ్యాన్లు, నీటిమోటార్ తదితర పరికరాలు వారి ఇళ్లలో ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. గతంలో పలు నేరాలతో సంబంధం ఉన్న మంగళగిరి మండలంలోని వడ్లపూడికి చెందిన షేక్ ఖాజావలి(మున్నా) రూపొందించిన పథకం ప్రకారం అదే గ్రామానికి చెందిన ఐదుగురు యువకులు చోరీకి పాల్పడ్డారని చెప్పారు. మద్యం, దురలవాట్లకు బానిసలైన యువకులు మున్నా ప్రోద్బలంతో చినపాలెం గ్రామ శివారులో కాపలాలేని ఇంటిని గుర్తించి, తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారని వివరించారు. చోరీకి పాల్పడిన వారిలో ఈడె మహేష్, పాలేటి లోహిత్, కీర్తి కామేష్, కాకినేని నరేంద్రగోపిలు అరెస్టు కాగా ప్రధాన నిందితుడు మున్నా పరారీలో ఉన్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మద్యం సేవించి విద్యార్థుల గలాట

● ఒకరికి కత్తిగాయాలు ● యువతి విషయమై ఘర్షణ..!

తెనాలి క్రైం: తెనాలి శివారు ప్రాంతాలకు చెందిన రెండు కళాశాలల విద్యార్థులు పది మందిపైగా శనివారం రాత్రి సోమసుందరపాలెం- తేలప్రోలు డొంకరోడ్డులో మద్యం సేవించి ఘర్షణ పడ్డారు. ఓ యువతి విషయమై వారిమధ్య వివాదం చేసుకున్నట్లు తెలుస్తోంది.

ఓ కళాశాలకు చెందిన రవిశంకర్ అనే విద్యార్థిని మరో కళాశాలకు చెందిన విద్యార్థులు కత్తితో తీవ్రంగా గాయపరిచినట్లు సమాచారం. తెనాలి రూరల్ సీఐ బి. చినమల్లయ్య, ఎస్‌ఐ డి.జయకుమార్ తెనాలి ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు వెళ్లి చికిత్స పొందుతున్న రవిశంకర్ నుంచి వివరాలు సేకరించారు.

మంత్రి అచ్చెన్నాయుడికి ఘన సన్మానం



అచ్చెన్నాయుడిని సన్మానిస్తున్న ఎన్‌ఎంయూ నేతలు

విజయవాడ : రవాణా శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడుని ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. సమైక్యాంధ్ర ఉద్యమంలో ఏపీఎన్‌జీవోలతో పాటు ఏపీఎస్ ఆర్టీసీ కార్మికులు 2013 ఆగస్టు 13 నుంచి అక్టోబర్ 11 వరకు సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెకాలం 60 రోజులను ప్రత్యేక సెలవుగా ప్రకటించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబును, మంత్రి అచ్చెన్నాయుడులను పలు దఫాలు కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి పలు సూచనలు రవాణా మంత్రికి చేశారు. దీంతో శుక్రవారం సమైక్యాంధ్ర సమ్మెకాలం 60 రోజులు ప్రత్యేక సెలవుగా పరిగణిస్తున్నట్లు ఆర్టీసీ ఎండీ ఆదేశాలు జారీ చేశారు. దీంతో నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ శనివారం విజయవాడలో మంత్రి నివాసంలో కలిసి ఆయను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య కార్యనిర్వాహక అధ్యక్షుడు పివి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు ఎం.దుర్గాప్రసాద్, విజయవాడ రీజియన్ కార్యదర్శి సుబ్బారావు, వందలాది కార్మికులు పాల్గొన్నారు.

12న ఎన్‌ఎంయూ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

ఆర్టీసీ ఎన్‌ఎంయూ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు సెప్టెంబర్ 12న సాయంత్రం 4.30 గంటలకు పీబీఎస్ఎస్ ఎదురుగా ఉన్న పద్మావతి ఘాట్‌లో నిర్వ హిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు చల్లా చంద్రయ్య వై.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఒక ఇండిపెండెంట్ ట్రేడ్ యూనియ న్‌గా ఏపీఎస్ ఆర్టీసీలో కార్మికుల మన్ననలు పొందు తూ అతి పెద్ద సంఘంగా ఆర్టీసీలో కొనసాగుతూ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చేతులు మీదుగా సావనీర్ విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

అధికారుల పర్యవేక్షణలో ఇసుక రవాణా

● అధికారులతో సమీక్షలో కృష్ణా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం



అధికారుల సమావేశంలో కృష్ణా కలెక్టర్ లక్ష్మీకాంతం

విజయవాడ: ప్రభుత్వం విడుదల చేసిన నూతన ఇసుక చార్జీల అమలు, అనధికార ఇసుక రవాణా నియంత్రణ వంటి అంశాలతో పాటు అధికారుల పర్యవేక్షణలో ఇసుక రవాణా జరగాలని కృష్ణా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. క్యాంపు కార్యాలయంలో శనివారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక రవాణాలో నిర్దిష్ట మైన విధానాలను అమలు చేస్తున్నప్పటికీ ప్రజల నుంచి స్పందన రావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రెవెన్యూ, పోలీస్, మైన్స్, రవాణా శాఖలు నిరంతరం పర్యవేక్షిస్తూ రవాణా చార్జీల్లో అధికంగా వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక రీచ్‌ల్లో సీసీ కెమెరాలు వారం రోజుల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గన్నవరం విమానాశ్రయ విస్తరణ, వినాయక చవితి ఉత్సవాల అనుమతులపై మార్గదర్శకాలు జారీ చేశారు.

బెల్టుషాపులపై కఠిన చర్యలు

జిల్లా వ్యాప్తంగా బెల్టు షాపులను నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ బి. లక్ష్మీకాంతం అన్నారు. క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన అధికారుల సమావేశంలో మాట్లాడతూ జిల్లాలో అనధికారంగా 191 బెల్టు షాపులు మూయించి 1,897 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని, 10 వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. వీటితో పాటు ఇసుక అనధికార రవాణా దారులపై, గుట్కా అమ్మకాలు, అనధికార బియ్యం నిల్వలు, కాలం చెల్లిన మందుల అమ్మకాలు లాంటి వాటిపై ఉక్కుపాదం మోపుతామన్నారు.

బోరుబావి చిన్నారి జీజీహెచ్ నుంచి డిశ్చార్జి



చిన్నారి చంద్రశేఖర్‌కు వీడ్కోలు చెబుతున్న డాక్టర్ రాజునాయుడు తదితరులు

గుంటూరు (మెడికల్): వినుకొండ మండలం ఉమ్మడివరంలో బోరుబావిలో పడి సురక్షితంగా బయటపడ్డ రెండేళ్ల చిన్నారి చంద్రశేఖర్ ఆరోగ్యపరంగా కోలుకోవడంతో శనివారం గుంటూరు ప్రభుత్వాస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. శిశు వైద్య విభాగం ప్రొఫెసర్ యశోధర నేతృత్వంలో చిన్నారికి వైద్య సేవలు అందించారు. పూర్తిగా కోలుకోవడంతో తాము ఇంటికి వెడతామని బాలుడి తల్లిదండ్రులు మల్లికార్జున, అనూష కోరడంతో అధికారులు డిశ్చార్జ్ చేశారు. సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడు, ఆర్ఎంవో డాక్టర్ ఆదినారాయణ, అడ్మినిస్ట్రేటర్ బీ ప్రవీణ్‌కుమార్ తదితరులు చంద్రశేఖర్‌కు బెలూన్లు, ఆటవస్తువులు అందజేశారు. ఆంబులెన్స్‌లో ఇంటికి పంపారు. ఆసుపత్రి గేటు వరకు వచ్చి వీడ్కోలు పలికారు. తమ బిడ్డకు చక్కటి సేవలు అందించిన జీజీహెచ్ వైద్యులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

కడుపు కోత మిగిల్చిన కాన్పు

శిశువు మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని తల్లిదండ్రుల ఆరోపణ





మృతిచెందిన శిశువు. వైద్యురాలితో వాగ్వివాదానికి దిగిన గ్రామస్థులు

చందోలు (పిట్టలవానిపాలెం): నెలలు నిండి కాన్పుకోసం ప్రభుత్వ వైద్యశాలకు వెళితే ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మృతితో కడుపుకోత మిగిలిందని తల్లిదండ్రులు జిలాని, మాలిన్ కన్నీటి పర్యంతమయ్యారు. పిట్టలవానిపాలెం మండలంలోని చందోలు గ్రామానికి చెందిన సయ్యద్ జిలాని భార్య మాలిన్ రెండో కాన్పు కోసం శుక్రవారం ఉదయం 11 గంటలకు పిట్టలవానిపాలెంలోని సామాజిక కేంద్రానికి వచ్చారు. అక్కడ వైద్యాధికారి (గైనకాలజిస్ట్) జరీనా పరిశీలించి అంతా బాగానే ఉందని అడ్మిట్ చేసుకున్నారు. శనివారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో నొప్పులు కొద్దిగా రావటంతో నొప్పులు పెరిగేందుకు ఇంజక్షన్ వైద్యశాలలో లభించదనీ, బయట కొని తీసుకు రావాలనీ చెప్పారు. ఇంజక్షన్ చేసిన తర్వాత 1.30 గంటల సమయంలో సాధారణ కాన్పు జరిగి మగశిశువు జన్మించాడు. అయితే శిశువు గుండె నెమ్మదిగా కొట్టుకుంటోందనీ, చిన్నపిల్లల వైద్యశాలకు తీసుకెళ్ళాలని వైద్యులు చెప్పటంతో చెరుకుపల్లి ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లారు. అయితే అప్పటికే శిశువు మృతిచెందినట్లు అక్కడి వైద్యులు చెప్పారు. దీంతో సామాజిక ఆరోగ్య కేంద్రానికి చెరుకొని ఆందోళనకు దిగారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే శిశువు చనిపోయాడని వారు ఆరోపించారు. శిశువును తమకు అప్పగించే సమయంలో కదలికలు లేవనీ, అప్పటికే మృతి చెందాడనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు.

కాలేజీ బస్సును ఢీకొన్న ట్యాంకర్: ఏడుగురికి గాయాలు

ఫిరంగిపురం: కళాశాల బస్సును ఆయిల్ ట్యాంకర్ ఢీకొనడంతో ఆరుగురు విద్యార్థినులకు తీవ్రగాయాలయ్యాయి. మరో మహిళ స్వల్పంగా గాయపడింది. శనివారం ఉదయం 8 గంటల సమయంలో మండలంలోని రేపూడి గ్రామ శివారులోని మిర్చి ఏసీ వద్ద ఈ ప్రమాదం జరిగింది. నరసరావుపేటకు చెందిన శ్రీ చైతన్య జూనియర్ కళాశాల బస్సు మండలంలోని పలు గ్రామాల నుంచి 15 మంది విద్యార్థినులను ఎక్కించుకొని నరసరావుపేటకు ఉదయం 8 గంటలకు బయలు దేరింది. అదే సమయానికి పెట్రోలు ట్యాంకర్ గుంటూరువైపు అతి వేగంగా వస్తూ రేపూడి శివారులోని మిర్చి ఏసీ వద్ద కళాశాల బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సు నుజ్జునుజ్జయింది. బస్సులోని ఆరుగురు విద్యార్థినులు సహా మరో మహిళకు గాయాలయ్యాయి. గాయపడిన విద్యార్థినులను 108లో గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు.

మండలంలో రోజుకు 25 ఇళ్ల నిర్మాణం చేపట్టాలి

- రోజుకు పది గృహాలు పూర్తి కావాలి
- గృహ నిర్మాణాల లక్ష్యం చేరుకోవాలి
- జేసీ-2 ముంగా సమీక్ష

ఆంధ్రజ్యోతి, గుంటూరు: ఎట్టి పరిస్థితుల్లోనూ గృహ నిర్మాణాల లక్ష్యం చేరుకోవాలని క్షేత్ర స్థాయి సిబ్బందికి జేసీ-2 ముంగా వెంకటేశ్వరరావు స్పష్టంచేశారు. జిల్లాలో శాశ్వత గృహ నిర్మాణాలపై శనివారం జడ్పీ మీటింగ్ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి హౌసింగ్ పీడీ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గృహనిర్మాణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వాటిని వేగవంతం చేయాలని మండలస్థాయి అధికారులకు సూచించారు. జిల్లాలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలకు శాశ్వత గృహాలు నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదించిందనీ, స్థలాలు లేని పేదలను గుర్తించి వారికి స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మిస్తామనీ అన్నారు. మండలాన్ని కేంద్రంగా తీసుకొని గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక వేగవంతం చేయాలని సూచించారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న హౌసింగ్ పీడీ నాగశివరావు. హాజరైన అధికారులు, సిబ్బంది

ప్రాజెక్టు డైరెక్టర్ నాగశివరావు మాట్లాడుతూ మండలంలో రోజుకు 25 గృహాల నిర్మాణాలు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రోజుకు పది గృహాలు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు. లబ్ధిదారుని బ్యాంకు అకౌంట్ నెంబర్‌తో, ఎన్‌పీసీఐతో అనుసంధానంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని మండలస్థాయి అధికారులకు సూచించారు. దీనికై ఓ కరపత్రాన్ని విడుదల చేశారు. తాడికొండ ఏఈ, వినుకొండ డీఈ పనితీరు సరిగా లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. పనితీరు మార్చుకోకపోతే మెమోలు ఇస్తామని హెచ్చరించారు.

పంట నమోదు వేగవంతం చేయాలి: వ్యవసాయ శాఖ జేడీ

(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

పంటల నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ జేడీ కృపాదాస్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో శనివారం జిల్లాలోని ఆ శాఖకు చెందిన ఏడీలు, డీడీలు, ఇతర అధికారులతో సమీక్షించారు. ఖరీఫ్ పంటలు ఈ-క్రాఫ్ బుకింగ్‌లో నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జేడీ అన్నారు. పంటల నమోదుతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందనీ, ఖచ్చితమైన పంటల సాగు వివరాలు అందుతాయనీ చెప్పారు. కాబట్టి క్షేత్ర స్థాయిలో ఏవోలు, ఎంపీఈవోలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు దీనిపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏఈవో, ఎంపిఇవోలు సుమారు 490 మంది ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రాప్ బుకింగ్‌లో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఖరీఫ్‌లో ఇప్పటి వరకు లక్షా 60వేల 316 హెక్టార్లలో పత్తి సాగు చేసినట్లు చెప్పారు. గులాబీ రంగు పురుగు ఉనికిపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎక్కడైనా పురుగును గమనిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పురుగు మందులు, ఎరువులు, విత్తన నిల్వలు, పొలం పిలుస్తోంది, పొలం బడి, చంద్రన్న రైతు క్షేత్రాలు, వ్యవసాయ యాంత్రీకరణపై అధికారులు దృష్టి పెట్టాలని ఆదేశించారు. సమావేశంలో డీడీ తిరుపయ్య, శిక్షణ ఏడీ పద్మావతి, తదితరులు ప్రసంగించారు.



అధికారులతో సమీక్షిస్తున్న జేడీ కృపాదాస్

కల్తీ పచ్చళ్ల స్థావరాలపై కొనసాగిన దాడులు

- రంగంలోకి దిగిన ఫుడ్ సేఫ్టీ బృందాలు
- కల్తీ కారం, పచ్చళ్లను ఏరివేయాలని మంత్రి ప్రత్తిపాటి ఆదేశాలు
- కేదార్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు

(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

గుంటూరులో కల్తీ పచ్చళ్ల స్థావరాలపై దాడులు కొనసాగుతున్నాయి. అమరావతి రోడ్డులో కేదార్ పచ్చళ్ల తయారీ కేంద్రంపై విజిలెన్స్ అధికారులు దాడులు చేసి రూ. కోటి విలువైన 50 వేల కిలోల పచ్చళ్లను సీజ్ చేశారు. ఈ స్థావరంలో శనివారం కూడా విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేశారు. ఎస్పీ శోభా మంజరి, ఏవో వెంకటరావు, సిబ్బంది మరోసారి సంస్థలోని అన్ని రకాల ఉత్పత్తులను పరిశీలించారు. సుమారు 10 రకాల శాంపిల్స్ సేకరించారు. ఫుడ్ సేఫ్టీ, పోలీస్, ఇతర ప్రభుత్వ అధికారులతో చర్చించారు. సంస్థ యజమాని చీతిరాల సాయిబాబాపై క్రిమినల్, చీటింగ్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.



డ్రమ్ముల్లో బూజుపట్టిన వివిధ రకాల పచ్చళ్లు

ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు ఫుడ్‌సేఫ్టీ అధికారులు, ఉద్యోగులు పది బృందాలుగా గుంటూరు మిర్చి యార్డు, ఆటోనగర్, పరిసర ప్రాంతాల్లోని కల్తీ కారం, పచ్చళ్ల స్థావరాలపై దాడులు చేశారు. జిల్లాలో కల్తీ సరుకు ఉండటానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ఆటోనగర్ అన్ని రకాల అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా ఉంది. బెస్ట్ ప్రైజ్ సమీపంలోని శ్రీనివాస కాలనీలో గుట్టు చప్పుడు కాకుండా కేదార్ పచ్చళ్ళ, శీతల పానీయాల తయారీ కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఏటా రూ. కోట్లలో వ్యాపారం చేస్తున్న ఈ సంస్థలు కేవలం చిన్న తరహా పరిశ్రమల లైసెన్సుతో కొనసాగుతున్నాయి. ప్రభుత్వానికి ఎటువంటి పన్నులు చెల్లించకుండా ఆహార ఉత్పత్తుల పేరుతో ఈ తంతును కొనసాగిస్తున్నారు. నాణ్యత లేని కారం, పచ్చళ్లను తయారు చేసి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తున్నారు. కాగా, ఆటోనగర్‌లో సుమారు 200 డ్రమ్ముల్లో 50 టన్నుల కల్తీ పచ్చడి, శీతల పానీయాలు లభించిన సంస్థపై చర్యలు తీసుకోకుండా వ్యవహారాన్ని సెటిల్ చేయడానికి అధికార పార్టీ నేత రంగంలోకి దిగారని తెలిసింది.

● ఘంటసాలలో రూ.1.5 కోట్లతో బౌద్ధ ప్రాజెక్ట్



బౌద్ధ ప్రాజెక్ట్ నమూన విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

బౌద్ధ కేత్రమైన ఘంటసాలను పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో భాగంగా రూ.1.5 కోట్ల నిధులతో రాష్ట్ర ప్రభుత్వం మహాపరినిర్వాణ బౌద్ధ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. బౌద్ధ ప్రాజెక్ట్‌కు సంబంధించిన నమూనా పోస్టర్ ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 100 అడుగుల పొడవు, 15 అడుగుల ఎత్తు గల శయన బుద్ధుని విగ్రహం ఏర్పాటు చేసి ఘటశాలను పర్యాటకంగా తీర్చిదిద్దుతామన్నారు. బుద్ధుని ప్రతిమను రెండు అంతస్థుల భవనంపై నిర్మిస్తామన్నారు. బౌద్ధక్షేత్రానికి వచ్చే భక్తులు, బిక్షవులు ప్రార్థనలు, ధ్యానాలు చేసుకునేందుకు వీలుగా గదులు నిర్మించనున్నామన్నారు. రానున్న బుద్ధ జయంతి నాటికి నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో జేసి2 మార్కండేయులు, డీఆర్వో ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఆర్డీవోలు ఎస్.హరీష్, పి.సాయిబాబు, సీహెచ్ రంగయ్య ఉన్నారు.

- విజయవాడ

● నృసింహునికి సహస్ర దీపాలంకరణ



మంగళాద్రి వాసునికి శనివారం సాయంకాలం సహస్ర దీపాలంకరణ ఉత్సవం జరిగింది. దిగువ సన్నిధిలోని శ్రీకృష్ణదేవరాయ ముఖమండపంలో ఈ ఉత్సవం అత్యంత కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీదేవీ, భూదేవీ సమేతుడైన శ్రీలక్ష్మీనృసింహస్వామి వారిని దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న సహస్ర దీపాల మధ్య వున్న ఊయలపై అధిష్టింపజేశారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ స్వామివార్లకు ఊంజల్ సేవ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మండెపూడి పానకాలరావు, ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

- మంగళగిరి టౌన్

ఉప రాష్ట్రపతి వెంకయ్య

సన్మానసభకు సన్నాహాలు



ఐనవోలులో హెలిప్యాడ్ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శశిధర్ తదితరులు

ఆంధ్రజ్యోతి, అమరావతి: ఉప రాష్ట్రపతిగా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన తెలుగుతేజం ముప్పవరపు వెంకయ్య నాయుడికి ఈ నెల 26న జరగనున్న సన్మానసభకు అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయ సముదాయ ప్రాంగణంలో జరపాలని ఇప్పటికే ప్రాథమికంగా నిర్ణయించారు. అయితే అందులో ఎక్కడ అనే విషయాన్ని నిర్ధారించడంలో సీఆర్డీయే, గుంటూరు జిల్లా రెవెన్యూ యంత్రాంగం నిమగ్నమై ఉన్నాయి. ఇందుకోసమే సీఆర్డీయే కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్, గుంటూరు జిల్లా కలెక్టర్ కోన శశిధర్ తదితర అధికారులు శనివారం నాడు వెలగపూడి సచివాలయ సముదాయంలో పరిశీలన జరిపారు. 2, 3 ప్రదేశాలను చూసినప్పటికీ గతంలో రాష్ట్ర మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించిన చోటే వెంకయ్యనాయుడి సన్మానసభనూ జరిపితే బాగుంటుందనే అభిప్రాయం అధికారుల్లో ఉందని తెలిసింది. ఒకట్రెండు రోజుల్లోనే స్థలాన్ని ఖరారు చేసి, సన్మాన కార్యక్రమానికి సంబంధించిన సన్నాహాలను చేపట్టాలని అధికారులు భావిస్తున్నారని, ఉప రాష్ట్రపతి పదవిని చేపట్టిన తర్వాత వెంకయ్యనాయుడు రాష్ట్రాన్ని సందర్శిస్తుండడం ఇదే ప్రథమమైనందున ఈ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, విస్తృత ఏర్పాట్లు చేయనున్నారని సమాచారం.

కలెక్టర్ పరిశీలన

తుళ్లూరు: ఉద్దండ్రాయునిపాలెం రాజధాని శంకుస్థాపన ప్రాంతం వద్ద గల హెలిప్యాడ్‌ను అలాగే సచివాలయం దక్షిణ వైపు స్థలం, ఐనవోలు దగ్గరలో ఉన్న హెలిప్యాడ్‌ను కలెక్టర్ శశిధర్ నేతృత్వంలోని అధికారుల బృందం పరిశీలించింది. వెలగపూడి సచివాలయం పక్కన ఉన్న స్థలంలో వెంకయ్యనాయుడు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులు సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చారు. సీఆర్‌డీయే కమిషనర్ శ్రీధర్, భూవ్యవహారాల డైరెక్టర్ చెన్నకేశవరావు, రూరల్‌ఎస్పీ అప్పలనాయుడు, అమరావతి ఎస్పీ విక్రాంత్ పాటిల్, సీఐ సుధాకర్ ఎలక్ట్రిల్ ఎస్ఈ, ఆర్అండ్‌బీ ఈఈ కలెక్టర్ వెంట ఉన్నారు.

'ఎన్‌డీఆర్ఎఫ్' ప్రతిపాదిత ప్రాంతం పరిశీలన

● భూ వివరాలు తెలుసుకున్న ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్

కొండపావులూరు(గన్నవరం): గన్నవరం మండలం కొండపావులూరులో ఎన్‌డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ నిర్మించనున్న ప్రాంతాన్ని శనివారం ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ పరిశీలించారు. భూమి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్‌డీఆర్ఎఫ్‌కు 50 ఎకరాల భూమి కేటాయించినట్లు కమాండెంట్ జాహెద్‌ఖాన్ వివరించారు. తొలుత రూ.75 కోట్లతో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, ఆఫీసర్స్ మెస్, క్వార్టర్స్ నిర్మించేందుకు ప్రతిపాదనలు ఉన్నట్లు తెలిపారు. నిధులు విడుదల చేసేందుకు భూమి స్థితిగతులను పరిశీలించేందుకే కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ వచ్చినట్లు సమాచారం అలాగే ఎన్ఐడీఎంకు కేటాయించిన పదెకరాల భూమిని కూడా పరిశీలించారు. సెకండ్ కమాండెంట్ లవ్‌కుమార్, నూజివీడు ఆర్డీవో చెరుకూరి రంగయ్య, ఇన్‌చార్జి తహసీల్దారు ముత్యాల శ్రీనివాస్, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

హోంగార్డులకు రెండు బీమా పథకాలు

● సద్వినియోగం చేసుకోవాలని డీఎస్పీ సూచన

● గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల హోంగార్డ్స్‌కు అవగాహన సదస్సు





అవగాహన సదస్సులో మాట్లాడుతున్న హోంగార్డ్స్ డీఎస్పీ రామకృష్ణ

గుంటూరు : చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న హోంగార్డుల కోసం రెండు బీమా పథకాలను ప్రవేశపెట్టినట్లు గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల హోంగార్డ్స్ డీఎస్పీ సిహెచ్ రామకృష్ణ స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం గుంటూరులోని పోలీస్ కల్యాణ మండపంలో అర్బన్, రూరల్ హోంగార్డులకు ఆయా బీమా పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోంగార్డ్స్ ఐజీ హోంగార్డుల సంక్షేమం కోసం ఈ రెండు పాలసీలను అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. ఇందులో గ్రూప్ జనతా, యాక్సిడెంట్ బీమా ఒకటి కాగా, గ్రూప్ మెడి క్లైమ్ బీమా మరొకటి అన్నారు. ఈ రెండు బీమా పథకాలకు గాను ఒక్కో హోంగార్డు ఏడాదికి రూ.2,097 చెల్లించాలన్నారు.

ఆ విధంగా ప్రీమియం చెల్లించిన వారికి జనతా యాక్సిడెంట్ బీమా ద్వారా రోడ్డు ప్రమాదంలో మృతి చెందితే రూ.2 లక్షలు వస్తాయన్నారు. రోడ్డు ప్రమాదంలో శాశ్వత అంగ వికలాంగులైతే వారికి రూ.లక్ష వస్తుందన్నారు. గ్రూప్ మెడి క్లైమ్ ద్వారా అనారోగ్యానికి గురైతే ఆయా వైద్య సేవలకు సంబంధించి రూ.50వేలు రీయింబర్స్‌మెంట్ వస్తుందన్నారు. అది కూడా సరిపోని పక్షంలో హోంగార్డ్స్ ఐజీని సంప్రదిస్తే ఆయన అవసరమైన మిగిలిన మొత్తాన్ని అందిస్తారన్నారు. ఇందుకు గాను ఇన్సూరెన్స్ సంస్థ రూ.18 లక్షలు పక్కన పెడుతుందన్నారు. ఆ మొత్తాన్ని ఈ విధంగా రీయింబర్స్‌మెంట్‌కు ఎక్కువ మొత్తంలో అవసరమైన వారికి కేటాయించే వీలు ఉందన్నారు.

ఇది హోంగార్డులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ రెండు బీమా పథకాలకు బీమా చెల్లించి సభ్యులుగా చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ మెహర్ బాబు, హోంగార్డ్స్ ఆర్ఐ కృష్ణ, ఆర్ఐ విజయ సారధి, హోంగార్డులు పాల్గొన్నారు.

రోబోటిక్ సర్జరీలకు పెరుగుతున్న ప్రాధాన్యం

- ల్యాప్రోస్కోపిక్ సర్జన్ పళనివేల్
- ఆసక్తికరంగా సైంటిఫిక్ సెషన్

గుంటూరు (మెడికల్): వైద్యరంగంలో రోబోటిక్ సర్జరీలకు ప్రాధాన్యం పెరుగుతోందని జెమ్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ (కోయంబత్తూరు)కు చెందిన సుప్రసిద్ధ ల్యాప్రోస్కోపిక్ సర్జన్, బీసీ రాయ్ అవార్డు గ్రహీత డాక్టర్ సి.పళనివేల్ తెలిపారు. గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో జరుగుతున్న అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సదస్సు ఎసికాన్‌లో శనివారం జరిగిన సైంటిఫిక్ సెషన్‌లో ఆయన ప్రసంగించారు. గతంలో సాంకేతిక పరిజ్ఞానం అంతగా అభివృద్ధి చెందని రోజుల్లో ఓపెన్ సర్జరీలే చేయాల్సి వచ్చేదని, నేడు ల్యాప్కోస్కోపీ, ఎండోస్కోపీ, రోబోటిక్ సర్జరీలు వంటివి అందుబాట్లోకి వచ్చినట్లు చెప్పారు. రోబోటిక్ సర్జరీ వల్ల రక్తస్రావం ఉండదని, తక్కువ నొప్పి, తక్కువ కోత ఉంటుందని, రోగి ఒకరోజు లోనే ఇంటికి వెళ్లవచ్చని వివరించారు. పలు రకాల కేన్సర్ సర్జరీలకు రోబోటిక్ విధానం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. కేన్సర్ కణజాలం మొత్తం తొలగించడం వల్ల భవిష్యత్తులో రోగికి తిరిగి వ్యాధి సోకే అవకాశం బాగా తగ్గిపోతుందని ఆయన స్పష్టం చేశారు.



సదస్సులో ఏర్పాటు చేసిన స్టాల్స్

రొమ్ము కేన్సర్ స్క్రీనింగ్‌పై శిక్షణ...

దేశంలో ఏటా లక్షా 54 వేల మంది మహిళలు కొత్తగా రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నట్లు ఉషాలక్ష్మీ బ్రెస్ట్ కేన్సర్ ఫౌండేషన్ (హైదరాబాద్) చైర్మన్, ప్రముఖ బ్రెస్ట్ సర్జన్ డాక్టర్ పి.రఘురామ్ ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాధిని తొలిదశలో గుర్తించే మామోగ్రఫీ, ఇతర బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఖరీదైనవి కావడంతో అందరికీ అందుబాట్లో లేవన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య కార్యకర్తలకు క్లినికల్ బ్రెస్ట్ స్క్రీనింగ్ పరీక్షలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 3,061 మంది ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇవ్వగా, వీరు క్షేత్రస్థాయిలో 3,990 గ్రామాల్లో 2 లక్షల మందికి బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు. 221 మంది రొమ్ము క్యాన్సర్ రోగులను గుర్తించినట్లు చెప్పారు. అతి తక్కువ ఖర్చుతో సులువుగా వ్యాధి నిర్ధారణ చేసేందుకు ఆరోగ్య కార్యకర్తల శిక్షణ కార్యక్రమం గురించి కేంద్ర ఆరోగ్య శాఖకు ప్రతిపాదనలు పంపినట్లు ఆయన వెల్లడించారు. జాతీయస్థాయిలో ఈ కార్యక్రమం అమలు చేసేందుకు ప్రధానమంత్రి మోదీ ఆసక్తిగా ఉన్నట్లు డాక్టర్ రఘురామ్ తెలిపారు. సైంటిఫిక్ సెషన్‌లో కాంటినెంటల్ హాస్పిటల్ (హైదారాబాద్)కు చెందిన బేరియాట్రిక్ సర్జన్ డాక్టర్ వి.మహిధర్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజిస్ట్ డాక్టర్ వెనిగళ్ల ప్రతాప్ మౌళి, డాక్టర్ చంద్రమోహన్ తదితరులు వివిధ అంశాలపై ప్రసంగించారు.



ప్రసంగిస్తున్న డాక్టర్ పళనివేల్, రఘురామ్

నేడు లైవ్ సర్జికల్ వర్క్‌షాప్

ఏపీ ఎసికాన్ సదస్సులో ప్రధాన ఆకర్షణగా ఆదివారం జరిగే లైవ్ సర్జికల్ వర్క్‌షాప్ నిలవనుంది. ప్రభుత్వాస్పత్రిలోని పొదిల ప్రసాద్ బ్లాక్‌లో మాడ్యులార్ థియేటర్లలో నిర్వహించే పలు శస్త్రచికిత్సలను జింకానా ప్రధాన ఆడిటోరియంలో హైలూమినెంట్ బ్రైట్ ఎల్‌సీడీ ప్రొజెక్టర్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. వీటిని తిలకిస్తూ ఆడిటోరియంలో వైద్యులు అడిగే ప్రశ్నలకు ఆపరేషన్లు చేస్తూనే సర్జన్లు సమాధానం ఇస్తారు. సుప్రసిద వైద్యనిపుణులు పళనివేల్ తదితరులు లైవ్ సర్జికల్ డెమాన్‌స్ట్రేషన్ నిర్వహించనున్నారు. ఈ వర్క్‌షాప్ పీజీ విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరగా ఉంటుంది. జింకానా ఆడిటోరియం సెల్లార్‌లో మందుల కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పెద్దసంఖ్యలో వైద్యులు తిలకించారు. ప్రదర్శన ఉంచిన ఆధునిక వైద్య పరికరాలను పరిశీలించారు.

నోటి క్యాన్సర్ నివారణకు పరిశోధనలు చేపట్టాలి

- విజయవాడలో ప్రారంభమైన ఆసియా రీజన్ ఓరల్ పెథాలజి స్పెషలిస్టుల సదస్సు
- ప్రారంభించిన ఏపీ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ బాబ్జి

గుంటూరు (కార్పొరేషన్): నోటిలో వచ్చే క్యాన్సర్ నివారణకు పరిశోధనలు చేపట్టాలని ఏపీ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ బాబ్జి తెలిపారు. గుంటూరు సిబార్ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే ఆసియా రీజియన్ ఓరల్ ఫెథాలజి స్పెషలిస్టుల 8వ వార్షికోత్సవ సదస్సును శనివారం విజయవాడలోని హోటల్ గేట్‌వేలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబ్జి మాట్లాడుతూ ఏటా వేలాదిమంది యువత నోటి క్యాన్సర్‌తో మరణిస్తున్నారని తెలిపారు. గుంటూరు సిబార్ దంత వైద్య కళాశాల డీన్ డాక్టర్ లింగమనేని కృష్ణప్రసాద్ మాట్లాడుతూ క్యాన్సర్ కారక ఉత్పత్తులను నిషేధించాలని కోరారు. రానున్న రోజుల్లో నోటి క్యాన్సర్ నివారణకు మరిన్ని ప్రయోగాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. సదస్సులో భారతదేశంలోని వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో పాటు మలేషియా, శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, దక్షణ కొరియా దేశాల నుంచి సుమారు 250 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. సదస్సులో ఆయా దేశాల ప్రతినిధులు పరిశోధన పత్రాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఓరల్ ఫెథాలజి అంతర్జాతీయ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ తిలకరత్నే, ఆసియా విభాగం అధ్యక్షుడు డాక్టర్ రోజ్నా బింటీ జైన్, కార్యదర్శి, సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ రంగనాధన్ కన్నన్, సదస్సు ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ బీవీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో ప్రసంగిస్తున్న డాక్టర్ బాబ్జి

అయేషా కేసు పునర్విచారణ పిటీషన్ తిరస్కరణ

ఆంధ్రజ్యోతి, విజయవాడ : అయేషా హత్య కేసు పునర్విచారణకు అనుమతి ఇవ్వాలని విజయవాడ నాలుగో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ కోర్టులో ప్రభుత్వ న్యాయవాది నాగరఘు దాఖలు పిటీషన్‌ను న్యాయమూర్తి ఇందిరా ప్రియదర్శిని తిరస్కరించారు. రెండు రోజుల క్రితం ఆయన ఈ పిటీషన్‌ను దాఖలు చేశారు. ఇంతకు ముందు ఈ కేసును ఇదే కోర్టు విచారించినందున పునర్విచారణకు అనుమతి ఇవ్వాలని పేర్కొన్న పిటీషన్‌ను తిరస్కరిస్తూ న్యాయమూర్తి శనివారం తీర్పు ఇచ్చారు.

21న బాధ్యతలు స్వీకరించనున్న షన్మోహన్?

ఆంధ్రజ్యోతి, విజయవాడ : ఇటీవల సీఆర్డీయే అడిషనల్ కమిషనర్‌గా నియమితులైన షన్మోహన్ 21న(సోమవారం) బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది. ఐఏఎస్ అధికారి అయిన ఈయన ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పనిచేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు. చార్జి తీసుకున్న అనంతరం షన్మోహన్‌కు అమరావతిలోని గవర్నమెంట్ కాంప్లెక్స్ నిర్మాణ బాధ్యతలను అప్పగించనున్నట్లు తెలిసింది.

నూతన పరిశ్రమల పాలసీలతో మేలు

- ఏపీ స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ చైర్మన్ దండా ప్రసాద్
- హాయ్‌ల్యాండ్‌లో జౌళి, నూలు యంత్ర పరికరాల ప్రదర్శన

మంగళగిరి రూరల్: పరిశ్రమలకోసం ప్రభుత్వం చేస్తున్న నూతన పాలసీలు బాగున్నాయని ఏపీ స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ చైర్మన్ దండా ప్రసాద్ చెప్పారు. మండలంలోని చినకాకాని హాయ్‌ల్యాండ్‌లో శనివారం జాతీయ జౌళి, నూలువస్త్రాల తయారీ యంత్ర పరికరాల ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్, ఐటీఏఎంఎంఏ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దండా ప్రసాద్ చంద్రబాబు నాయుడు చక్కటి ఇండస్ట్రీ పాలసీలను ప్రవేశపెడుతుందని చెప్పారు. పరిశ్రమల యజమానులు వేరే ప్రాంతాలకు వెళ్ళకుండా ఇక్కడే పెట్టుబడి పెట్టే విధంగా చర్యలు చేపడుతున్నారని చెప్పారు. జీఎస్టీ వచ్చిన తరువాత యారన్‌కు డిమాండ్ తగ్గిందని, అన్ని టెక్స్‌టైల్ మిల్స్ నష్టాలలోనే ఉన్నాయన్నారు. పెండింగ్‌లో ఉన్న సబ్సిడీలను మంజూరు చేస్తే ఇబ్బందులను అధిగమించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రదర్శనలో 49 కంపెనీలు పాల్గొన్నాయి. ఇండియన్ టెక్స్‌టైల్ యాక్ససరీస్ అండ్ మిషనరీ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ (టెక్నికల్) ఎన్‌డి మాత్రే మాట్లాడుతూ సప్లయర్స్‌ను, బయర్స్‌ను ఒక చోట చేర్చి, యంత్ర పరికరాలపై అవగాహన కల్పించేందుకు ఈ ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఏపీ స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్ కాంతారావు, పలువురు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న దండా ప్రసాద్

ఛాయాచిత్రాల్లో ప్రజా సమస్యలు ప్రతిబింబించాలి



ఏఎన్‌యూ : ఛాయాచిత్రాలు మానవతా విలువలను పెంచాలని, ప్రజా సమస్యలను ప్రతిబింబించాలని ఏఎన్‌యూ రెక్టార్ సాంబశివరావు సూచించారు. జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో శనివారం జరిగిన అంతర్జాతీయ ఫొటోగ్రఫీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ పితామహుడైన సర్ లూయిడేగర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మీడియా రంగంలో ఫొటోగ్రఫీ ప్రధాన పాత్ర సంతరించుకుందన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో ఫొటోగ్రఫీ విభాగంలో అవార్డు వచ్చిన యూనివర్సిటీ ఫొటోగ్రాఫర్ సునీల్‌ను ఆయన అభినందించారు. జర్నలిజం డిపార్ట్‌మెంట్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి.అనిత మాట్లాడుతూ మీడియాలో కూడా నవీన మహిళలు తమ సత్తా చాటుతున్నారని తెలిపారు. మారుతున్న అవసరాలకు అనుగుణంగా సరికొత్త ఆలోచనలతో ఫొటోగ్రఫీ మరింతగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రముఖ జాతీయ ఫొటోగ్రాఫర్ టి.వీరభద్రరావు ఫొటోగ్రఫీలో వస్తున్న నూతన విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

కేఎల్‌యూలో మెగా రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

తాడేపల్లి: తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన లభించింది. యూనివర్సిటీ న్యూ సెమినార్ హాలులో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వీసీ డాక్టర్ ఎల్ఎస్ఎస్ రెడ్డి, రిజిస్ట్రార్ టీ.ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. సుమారు వెయ్యి మందికి పైగా విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొన్నట్టు స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ డాక్టర్ హబీబుల్లా ఖాన్ వెల్లడించారు. విద్యార్థుల నుంచి సేకరించిన రక్తాన్ని రెడ్‌క్రాస్, ఎన్టీఆర్ ట్రస్టు, లయన్స్ క్లబ్ ప్రతినిధులకు అందజేస్తున్నట్టు చెప్పారు. విద్యార్థులకు రక్తదానం అంశం పట్ల అవగాహన, ఉపయోగాలు తెలియజేయడంతోపాటు నిరుపేదలకు విలువైన రక్తాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు హబీబుల్లా ఖాన్ చెప్పారు. విద్యార్థి సంక్షేమ విభాగం అసోసియేట్ డీన్ రవీంద్రనాథ్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటరు శ్రీపతిరాయ్ తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



ఆయుర్వేద వైద్యం

➺ **షుగరు, గాంగ్రీను, న్యూరోపతి,** వెన్నుపూస జబ్బులు, కిడ్నీ జబ్బులు, గుండె జబ్బులు, డస్ట్ ఎలర్జీ, చర్మ వ్యాధులు, మోకాళ్ళ నొప్పులు ఆపరేషన్ లేకుండా జర్మనీ టెక్నాలజి అతి పురాతన నాడి స్కానింగ్, హోమియో ఆయుర్వేదం ఆక్యుపంక్చర్‌తో చికిత్స : డా॥ రామచంద్ర, 9394116987
AJG-387025

➺ **అంగస్థంబన లేకపోవడం,** సెక్సులో ఎక్కువ సేపు చేయలేక పోవడం, అంగం లావుగా, ధృడంగా, బలంగా ఉండుటకు అద్భుతమైన వనమూలికా ఔషధం. వయస్సు పైబడిన వారు కూడా వాడవచ్చును. సెల్: 84650 56299
AJB-398702

జ్యోతిష్యం

➺ **శ్రీ లక్ష్మీప్రభ జ్యోతిష్యాలయం వాస్తు,** జాతకం, జ్యోతిష్యం, విద్యా, వివాహం, విదేశీ ఉద్యోగం, ఆర్థిక, మానసిక, వ్యాపారం, కోర్టు, ఇంటి సమస్యలకు రెమిడిస్ గొర్లె సృతనారాయణ సిద్ధాంతి, గుంటూరు. 9492533437.
AJG-400333

➺ **అగస్తియ నాడీ జ్యోతిష్యాలయం** తమిళనాడు, వైదీశ్వరం, కొయి బ్రాంచి, మీ చేతి బ్రొటనవేలు ద్వారా మీ జీవిత చరిత్రను తాళ్ళపత్ర గంధ్రాల ద్వారా చెప్పబడును. గుంటూరు. ఫోన్ : 8978215913
AJG-387795

➺ **RK వాస్తు విద్వాన్,** వాస్తులో మంచి అనుభవం మీ గృహ, స్థల, వ్యాపార, ఆఫీసులు, ఫ్యాక్టరీ, వాణిజ్య సంస్థలు వాస్తు లోపం వల్లన కలిగే కష్ట నష్టాలు వాటి పరిష్కారం కొరకు సంప్ర : 89905 74488
AJB-392243

యాత్రా స్పెషల్

కావేరి పుష్కర యాత్ర

➺ **కాణిపాకం, అరుణాచలం,** శ్రీరంగం, మధురై, తిరుచందూరు, రామేశ్వరం, తంజావూరు, కంచి మొ॥ 15 యాత్రలు. సంప్ర॥ కె. శ్రీనివాసరావు, నరసరావుపేట. ఫోన్ : 9885597182
AJG-387559

అమ్మకము

➺ **గుంటూరు అరండల్‌పేట** 9/2, విశ్వతేజ అపార్ట్‌మెంట్ నందు 14 1/2 x 15 1/2 కొలతలు గల కమర్షియల్ పర్పస్‌కు అనువైన షాపు అమ్మబడును. ఫోన్ : 7780648456, 7416151617
AJG-400718

➺ **గుంటూరు నాజ్‌సెంటర్,** సెంట్రల్ ప్లాజా నందు, షాపు నెంబరు 12x20 కొలతలు గల షాపు మరియు ఫర్నిచర్ అమ్మబడును. ఫోన్ : 9394088181
AJG-400711

➺ **గుంటూరు LIC కాలనీ** రెండవ లైను వెనుక 292 గజాలు ఇల్లు మరియు ఖాళీస్థలం అమ్మకానికి కలదు. సంప్ర॥ 9032661199, 9640583421
AJG-400327

SHOPS FOR SALE

➺ **నరసరావుపేటలోని మార్కెట్** దగ్గరలో శ్రీ కృష్ణ చిత్రాలయ థియేటర్ ప్రక్కన గల షాపింగ్ మాల్ నందు జ్యూయలర్స్, రెడిమెడ్, షూమార్ట్, సూపర్ బజార్, బేకరీలు మరియు ఇతర బిజినెస్ ఆఫీసులకు అనుకూలమైన షాపులు అమ్మకమునకు కలవు. మీ పెట్టుబడికి నిరంతర ఆదాయం. సంప్రదించండి. 9030363553
AJG-387558

కొనబడును

పాత కలప కొనబడును

➺ **పాత బిల్డింగ్‌లు,** పెంకుటిల్లు, రేకుల షెడ్లులు నేలమట్టం చేయబడును. పాత దర్వాజాలు, కిటికీలు, ఇనుపగేట్లు కొనబడును. సంప్ర॥ 9885016500, 9949977531
AJG-387993

రియల్ ఎస్టేట్

➺ **విజయవాడ :** అమరావతి AP CRDA అప్రూవ్డ్ 114 ఎ॥ల మెగా వెంచర్ రాజధాని హద్దుగా మంగళగిరి దగ్గరలో (114 ఎ॥ల లే అవుట్ మధ్యగా Kaza toll గేట్ నుండి సెక్రటేరియెట్‌కు 164 అ॥ల వెడల్పు గల సీడ్ క్యాపిటల్ రోడ్ కలదు). 183&1000 చ॥గ॥లలో ప్లాట్స్ & విల్లాస్ 50% LIC Loan సౌకర్యంతో అమ్మకం. ఫోన్ : 9491475797
AJG-400720

➺ **అమరావతి రాజధానిలో** ప్లాట్లు. CRDA అనుమతి కలదు. VIT, SRM యూనివర్శిటీలకు అతి సమీపంలో మంగళగిరి, కాజా టోల్‌గేట్ల నుంచి సచివాలయం వరకు 164 అడుగుల రోడ్డు. లోను సౌకర్యం కలదు. ఫోన్ : 9908227609
AJG-400702

➺ **గుంటూరు సిటి, గోరంట్లలోని,** అంజలి, కల్పతరువు, భవానీ, మధురనగర్, లాం, చలపతి, GPR పెదకాకాని, కొత్తబైపాస్, ప్లాట్లు అ/కొ, సంప్ర॥ 9492770739, 9014826262. (జనచైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత).
AJG-400315

➺ **DTCP** Approved New Layout Open Redhills@Arani Town on NH-5, RMK TJS Colleges Just 4Km Per Sq.630/- Contact: 9791108809
AJI-118230

PLOT FOR SALE

➺ **గుంటూరు హౌసింగ్** బోర్డు మెయిన్‌రోడ్డు నుంచి 2వ లైను తూర్పు, దక్షిణం కార్నర్ 199 గజాల ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర॥ 9985933438, 8074654055
AJG-400709

➺ **Amaravathi Outer** Ring Road near CRDA Approval Venture Open Plots Ready for sale @ 12.00 Lakhs. Registration Free. Contact : 9121526537, 9505116073
KC-972

➺ **గుంటూరు-చిలకలూరిపేట,** కాటూరి మెడికల్ కాలేజీ ఎదురు, గుంటూరు ఇంజనీరింగ్ కాలేజి దగ్గర 2009లో పంచాయితీ అప్రూవల్ పొందిన 133చ॥గ॥ ప్లాట్లు 2 లక్షలకే & 200చ॥గ॥ ప్లాట్లు 3 లక్షలకే. సంప్ర॥ 9492553405
NAM-329

ఓంకారేశ్వర్ హౌసింగ్

➺ **ఓంకారేశ్వర్ హౌసింగ్** రాజధాని అమరావతి గుంటూరు సమీపంలో గృహ నిర్మాణానికి అనువుగా అందరికి అందుబాటు ధరల్లో ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర॥ 8367033399
RK-935

బిల్డింగ్ అమ్మకము

➺ **గుంటూరు నగరంపాలెం** మెయిన్ రోడ్డులో అపోలో మెడికల్ షాపు 107చ॥గ॥ రెండు అంతస్థుల బిల్డింగ్ అమ్మకం కలదు. సంప్ర॥ 9490115167, 7993693001
AJG-387016

ఇల్లు అమ్మకము

➺ **గుంటూరు, పండరీపురం** 6వ లైనులో పడమర ఫేస్ 171 చ॥గ॥ ఇండివిడ్యువల్ 2BHK ఇల్లు అమ్మకానికి కలదు సంప్ర॥ ఫోన్ : 9866115987
AJG-400668

FLATS FOR SALE

➺ **RAINTREE PARK** APARTMENTS 2&3 BHK FLATS OPP. NAGARJUNA UNIVERSITY, GUNTUR-VIJAYAWADA HIGHWAY FACING. SFT 2,900/-. K.SRINU - 8499821568
AJG-400715

➺ **3 బెడ్‌రూం ఫ్లాట్** 1415 చ॥అ॥; 2 బెడ్‌రూం ఫ్లాట్ 1058 చ॥అ॥ గుంటూరు హౌసింగ్ బోర్డ్ దగ్గరలో అమ్మకమునకు కలవు. సంప్ర॥ ఫోన్ : 9246730383
AJG-380883

➺ **గుంటూరు బృందావన్‌గార్డెన్స్** NTR స్టేడియం ప్రక్కన 1వ ఫ్లోర్‌లోని 3 బెడ్‌రూమం ఫ్లాట్, వుడ్‌వర్క్, ఫుల్‌ఫినిష్డ్ (కార్ పార్కింగ్, జనరేటర్ సౌకర్యం) ఫ్లాట్ అమ్మకం. ఫోన్ : 9848024207, 9966242149
AJG-400415

➺ **2BHK flats ready** for sale & Occupation at Sai Nagar, Dwarakangar, Pedapalakaloor, Pedakakani by Satya Constructions. Contact : 9393363145, 9393363149
KC-862

➺ **లక్ష్మీపురం 3వ లైను,** అశోక్‌నగర్ 4/1వ లైనులలో గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్న అపార్ట్‌మెంట్స్‌లో ఒక ఫ్లోర్‌కి ఒక ఫ్లాట్ అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9440825066
KC-906

స్థలం అమ్మకము

➺ **తెనాలి పినపాడు** డొంకరోడ్డు ఆనుకొని (40అ॥ రోడ్) పడమట ఫేస్ కలిగిన 63 సెంట్ల పొలం, VSR & NVR కాలేజీ కొత్తవంతెన వద్ద 100గ॥ ప్లాట్ అమ్మకం. (మెరక చుట్టూ కాంపౌండ్ వాల్ కలదు) సెల్ : 8143787876
AJG-400402

అద్దెకు

➺ **గుంటూరు బ్రాడీపేట** 4వ లైను రఘుమెన్షన్‌లో 1వ ఫ్లోర్-350 అడుగులు, 2వ ఫ్లోర్ 350 అడుగులు గల ఆఫీసులు అద్దెకు కలదు. సంప్ర॥ 9440577349
AJG-400334

➺ **గుంటూరు సిటి నందు** చుట్టుగుంట సెంటర్ మోడరన్ టవర్స్ 1700 sft Flat No.D4 అద్దెకు కలదు. సంప్రదించండి. ఫోన్ : 9246482697
AJG-387028

➺ **గుంటూరు నవభారత్‌నగర్** 1/2వ లైనులో నరసింహ ఎన్‌క్లేవ్ నందు 2BHK(B-1) ప్లాటు, జనరేటర్, AC(2) లు మరియు కార్ పార్కింగ్ సౌకర్యాలతో, గ్రౌండ్ ఫ్లోర్‌లో అద్దెకు కలదు. ఫోన్ : 9848478154
AJG-400679

➺ **గుంటూరు బృందావన్ గార్డెన్స్** 2వ లైనులో లెమన్ హాట్ వెనుక బిల్డింగ్ 1,2 ఫ్లోర్స్ మరియు NH 5 ప్రక్కన తుమ్మలపాలెంలో 15000చ॥అ॥ గల 3 అంతస్థుల బిల్డింగు, ఫ్యామిలీలకు, ఆఫీసులకు, కాలేజీలకు అద్దెకు ఇవ్వబడును. ఫోన్ : 9866486780
AJG-400674

➺ **గుంటూరు, ఇన్నర్** రింగ్‌రోడ్డు, విఘ్నేశ్వర నగర్ 1వ లైనులో మెయిన్‌రోడ్ నుండి 2వ అపార్ట్‌మెంట్ సాయి నివాస్ అపార్ట్‌మెంట్ నందు ఫ్లాట్ నెం.402, 2BHK ఫ్లాటు అద్దెకు కలదు. సంప్ర॥ 9441065441
AJG-400678

➺ **గుంటూరు సిటీ నందు** చేబ్రోలు హనుమయ్య కంపెనీ వెనుక విజ్ఞాన్ స్కూల్ దగ్గర 2BHK అన్ని సౌకర్యాలు కల్గిన ఇండిపెండెంట్ House అద్దెకు కలదు. సంప్ర॥ 9704068863, 0863-2333666
AJG-400665

➺ **విజయవాడ బీసెంట్ రోడ్డులో** బందరురోడ్డు నుండి 5వ బిల్డింగు, గుమ్మడి కమర్షియల్ కాంప్లెక్స్ మూడవ అంతస్థులో 3 గదులు (560 చ.అ.) అద్దెకు కలదు. ఫోన్: 73304 86871
AJB-87

కమర్షియల్

➺ **గుంటూరులో అత్యంత** రద్దీ అయిన అమరావతిరోడ్డు నందు కమర్షియల్ కాంప్లెక్స్, రామబిల్డింగ్ పక్క సందులో 40x60 కొలతలతో బ్యాంకులు, రియల్‌ఎస్టేట్ ఆఫీసులకు, సాఫ్ట్‌వేర్, ఫైనాన్స్, రెస్టారెంట్లకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 9848357471, 9948918952
AJG-400701

➺ **గుంటూరు NTR స్టేడియం** ఎదురు, బిగ్‌బజార్ రోడ్డులోని కాంప్లెక్స్ మరియు 4 షాపులు (షట్టర్స్‌తో) హాస్టల్స్‌కు, ఆఫీసులకు, స్కూల్స్‌కు మరియు ఇతర కమర్షియల్ పర్పస్‌లకు అనువైనది అద్దెకు కలదు. సంప్ర॥ 9553566665, 9440263846
AJG-400675

➺ **నగరంపాలెం మెయిన్‌రోడ్** Upstairs రామాకాంప్లెక్స్ బిల్డింగు నందు ఆఫీసులు మరియు వ్యాపారసంస్థలకు యివ్వబడును. గ్రౌండ్ ఫ్లోర్ 1000 sft మరియు 1st floor 1000sft కలదు. సంప్ర॥ 9948194285, 9440214688
AJG-400714

➺ **గుంటూరు అమరావతి** మెయిన్‌రోడ్డు జంపని టవర్స్ ప్రక్కన 2 షాపులు (100sft) నందు మరియు 250sft గలవి ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 9885937778
RK-947

➺ **గుంటూరు పలకలూరు రోడ్ లో గల** కరెంట్ ఆఫీస్ దగ్గర, గీతమ్స్ స్కూల్ ఎదురుగా అన్ని వసతులతో కూడిన షాపు అద్దెకు ఇవ్వబడును సెల్॥ 9010250251, 8686094261
AJG-387024

➺ **గుంటూరు సిటి నందు** విద్యానగర్ 3/10 M.G. Value Home 3Bed Room No. 401 Flat అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 8897952113, 9490724063
AJG-387018

➺ **గుంటూరు అమరావతిరోడ్డు** భారత్‌పేట 1వ లైను మానసక్లినిక్ ప్రక్క బిల్డింగ్ నందు 1వ ఫ్లోర్ మరియు 2వ ఫ్లోర్ (each 1000sft) కమర్షియల్ పర్పస్‌లకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 8790247403, 9701220603
AJG-400670

ప్యాకర్స్ & మూవర్స్

➺ **Sri Surya Packers & Movers :** Office-Items, House-Hold articles Packing, Loading, front portation all over India water proof packing specialist. Arundelpet 10/3. Ph : 9951392013, 9951391812
AJG-387026

➺ **MOON-LIGHT PACKERS** & MOVERS : మీ యొక్క ఇంటి సామాన్లు మరియు ఆఫీస్ సామాన్లు జాగ్రత్తగా చేరవేయుటలో నమ్మకమైన సంస్థ Water Proof : Packing in specialist. Address : Old Guntur, Balaji Nagar, Ph : 7036348411, 7036358211
AJG-387027

➺ **శ్రీ శ్రీనివాస ప్యాకర్స్ & మూవర్స్** డోర్ టు డోర్ సర్వీసెస్ ఆల్‌ఓవర్ ఇండియా. మీ ఇంటి సామాన్లు లోడింగ్, అన్‌లోడింగ్, ప్యాకింగ్ చేయబడును. పొట్టి శ్రీరాములు నగర్ 4వలైన్. ఫోన్ : 9393308290, 9396444370.
AJG-400480

చెదలు నివారణ

➺ **చెదపురుగుల నివారణ** 10సం॥ల గ్యారెంటీ. సంప్రదించండి. యూనివర్శల్ పెస్ట్ కంట్రోల్, జిటి రోడ్, గుంటూరు. ఫోన్ : 9030509880, 9705981969, 7702127789
SAAA-229

➺ **చెదపురుగుల నివారణ !** 12 సం॥లు గ్యారంటీ. సంప్ర॥ సదరన్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. అనుభజ్ఞులచే ఆఫీసులకు, బిల్డింగులకు, అపార్ట్‌మెంట్స్‌కు సర్వీసు. ఫోన్ : 9848131213, 9182967422
AJG-387961

బోర్‌వెల్స్

➺ **విజయ బోర్‌వెల్స్ : 4 1/2,** 6 1/2, బోర్లు సరసమైన ధరలకు వేయబడును. కొరిటిపాడు ఆంధ్రాబ్యాంకు పక్క సందు, గుంటూరు. ఫోన్ : 98662 22717, 96422 93293.
AJG-400481



బిజినెస్ ఆఫర్

➺ **గణేష్ నాగ కుటీర పరిశ్రమ:** 23వేల పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్‌లు కలవు. ముడి సరుకు మేమే ఇస్తాము తయారు అయినవి మేము కొంటాం. గుంటూరు. అగ్రిమెంట్ కలదు. 9505688898
AJG-400316

లీకేజీ సమస్యలా?

➺ **బాత్‌రూమ్ లీకేజి గోడలపై చెమ్మ,** శ్లాబ్ లీక్, శ్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజిపైనైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్ర॥ 9642458892
AJG-387753

సర్వీసెస్

బిల్డింగ్ డిమాలిషన్

➺ **పాత బిల్డింగ్స్, పాత పెంకుటిళ్ళు,** రేకుల షెడ్లు, గోడౌన్స్ డిమాలిష్ చేయబడును. పాత దరవాజులు, కిటికీలు, పాత ఐరాన్ రేకులు, సిమెంట్ రేకులు, పాత కలప కొనబడును. సెల్లర్స్ తీయబడును. SK. వలి. 98494 81424, 8074677449
SAAA-201

ఎగ్‌డోనర్ కావలెను

➺ **28 సం.లలోపు స్త్రీలు** IVF ఎగ్‌డోనర్ గా కావలెను. పిల్లలు కలిగిన కమ్మ దంపతులు మాత్రమే. 80వేలు వరకు ఇవ్వబడును. సంప్రదించండి. సెల్ : 70937 93174
AJB-398564

మ్యారేజ్ సర్వీసెస్

➺ **ANR మ్యారేజ్ లైన్స్,** బృందావన్ గార్డెన్స్ 2వ లైను, గుంటూరు. కమ్మవారి దేశ/ విదేశ/ ప్రథమ/ ద్వితీయ/ లేటు వివాహ సంబంధములకై సంప్ర॥ 8886876235
AJG-400429

➺ **కళ్యాణ వైభోగమే.. అమరావతి** మ్యారేజి బ్యూరో అనుభవజ్ఞులచే నడుపబడుచున్నది. కమ్మ, కాపు, రెడ్డి కులములకు దేశ, విదేశీ సంబంధములు కలవు. గుజ్జనగుండ్ల సెంటర్, గుంటూరు. సంప్ర॥ 8185999190
AJG-400498

➺ **ఫోన్ కొట్టు-సంబంధం** పెట్టు-పెళ్ళి పెట్టు. 24 గం॥లలో పెళ్ళి చూపులు ఏర్పాటు చేయబడును. లక్కీ మ్యారేజ్ కన్సల్టెంట్స్, ఫోన్ : 9542154249, 7013437922, 9347331649
AJG-380878

➺ **శ్రీ విరాట్ మ్యారేజి** లింక్స్ : విశ్వబ్రాహ్మణ మరియు అన్ని కులముల వారికి మ్యారేజి మీడియేటర్స్ అసోసియేషన్ ద్వారా అర్జంటుగా పెండ్లి సంబంధములు చూడబడును. సెల్ : 9440260178, 9515165868, గుంటూరు. జి.నాగార్జునరావు.
AJG-400482

➺ **క్రైస్తవ అబ్బాయిలకు,** అమ్మాయిలకు మరియు కన్వర్టు వారికి పెండ్లి సంబంధములు కుదుర్చుట మా ప్రత్యేకత. సంప్ర॥ ఆర్.విజయకుమార్, సెల్ : 9908976245, 9441126982
AJT-393309

ఎడ్యుకేషన్

➺ **టైలరింగ్ నేర్పబడును :** 1 నెలలో బ్లౌజులు, డ్రస్‌లు మీరే కుట్టుకోవచ్చు. తేలికగా అర్థం అయ్యేలా నేర్పబడును. ఫీజు : 1000/-. సంప్ర॥ SVN Colony, 4వ లైన్, గుంటూరు. ఫోన్ : 9347846328
AJG-387978

సెల్‌ఫోన్ శిక్షణ

➺ **సొంతంగా షాపు పెట్టుకునే విధంగా** సెల్‌ఫోన్ రిపేరు 2, 3 నెలల్లో తెలుగులో నేర్పబడును. సచిన్ సెల్ టెక్నాలజీ, 3/1, బ్రాడీపేట, గుంటూరు. 9849807659.
AJG-400409

డ్రైవింగ్ స్కూల్

➺ **కీర్తి డ్రైవింగ్ స్కూల్, అనుభవజ్ఞులైన** ఇన్‌స్ట్రక్టర్స్‌చే పర్ఫెక్ట్ డ్రైవింగ్, అతి తక్కువ సమయంలో Wagonarతో నేర్పించబడును. సూర్యదేవర కళ్యాణ మండపం ఎదురు, రింగురోడ్డు, గుంటూరు. Cell : 97041 18108
AJG-400269

ఉద్యోగావకాశాలు

➺ **గుంటూరు, జెకెసి** రోడ్డులోని భవాని సిల్క్స్ నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్ / గర్ల్స్, అనుభవం గలవారు కావలెను. సంప్ర॥ ఫోన్ : 9866126562
AJG-400677

➺ **బ్రాడీపేటలోని లాండ్రీ** షాపులో పనిచేయుటకు 35 సం॥లలోపు మహిళలు మరియు డెలివరీ బాయ్స్ కావలెను. భార్య, భర్తలకు ప్రాధాన్యత ఇవ్వబడును. జీతం : 6,000-8000. ఫోన్ : 8074426546
AJG-400717


➺ **Wanted Lady** Teachers to teach 2nd class and English Teacher for 6th-10th class. Cont : Sri Sai Chaitanya School, NGO Colony, Guntur. Ph : 9848896048
AJG-400680

➺ **గుంటూరు పట్టణంలో** ప్రముఖ స్వీట్‌షాపు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్‌మెన్ (మగవారు) కావలెను. సంప్ర॥ 0863-6647826, 9441121025
AJG-400713

➺ **Wanted Lady** Physiothiropists and Lady receptionist's. contact : 9959734009. Venkata Sai Poly Clinic, Amaravathi Road.
AJG-400712

➺ **బజాజ్ ఫైనాన్స్ నందు** చిలకలూరిపేట బ్రాంచ్‌లో కలక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేయుటకు కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సెల్ : 9848785188, 8247791717
AJG-400608

మిగతా 19వ పేజీలో...


బుగ్గవాగు రిజర్వాయర్

పసిడి కలల సాగరం

పిడుగురాళ్ల: గుంటూరు, ప్రకాశం జిల్లాల ప్రయోజనకారి బుగ్గవాగు రిజర్వాయర్. ఈ జలాశయం పల్నాడులోని రెండో ఆధునిక దేవాలయం. 1967లో అప్పటి ఉప ప్రధాని మొరార్జీదేశాయ్ చేతుల మీదుగా ప్రారంభించబడి 3032 ఎకరాలకు ఆయువుపోస్తుంది. అత్యంత నీటిఎద్దడిలోనూ రిజర్వాయర్ పరిధిలోని భూములకు గొంతు తడుపుతుంది. దీని కింద ఎక్కువగా మెట్ట పంటలే సాగవుతున్నప్పటికీ అవన్నీ వాణిజ్య పంటలే కావటం విశేషం!. రెండు జిల్లాల్లోని సుమారు 27మండలాలకు ఈ రిజర్వాయర్ నుంచే నీరు సరఫరా అవుతుంది. నాగార్జున సాగర్ కుడికాల్వ నుంచి నీటిని ఇక్కడికి తరలించి నిల్వచేస్తారు. అవసరమైనప్పుడు విడుదల చేసి రెండు జిల్లాల్లోని మండలాలకు తాగు, సాగు నీటిగా వినియోగిస్తారు. ఇంతటి ఉపకారిగా ఉన్న ఈ రిజర్వాయర్ విస్తరణకోసం రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పల్నాడుపై ఉన్న మమకారం, చరిత్రలో నిలిచిపోవాలన్న ఆశయంతో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు బుగ్గవాగు రిజర్వాయర్‌ను 3.7 టీఎంసీల నుంచి 5 టీఎంసీలకు విస్తరించే మహాక్రతువుకు నడుం కట్టారు.

- ● బుగ్గవాగు రెండు జిల్లాలకు వరం
- ● 3.7టీఎంసీల నుంచి 5 టీఎంసీలకు సామర్థ్యం పెంపు
- ● రూ.424 కోట్ల మంజూరుకు ప్రభుత్వం అంగీకారం
- ● రైతులకు ఏటా రూ.50 కోట్ల మేర ప్రయోజనం
- ● ఎమ్మెల్యే యరపతినేని చొరవతో విస్తరణకు శ్రీకారం

భారీ వ్యయం... ఊహించని సహకారం

బుగ్గవాగు రిజర్వాయర్ నిర్మాణమే ఒక చరిత్ర. 2576 మీటర్ల డ్యాం, 9 స్పిల్‌వే గేట్లు, 31 మీటర్ల ఎత్తుతో నిర్మితమైంది. నిర్మించి దశాబ్దాలు గడవటంతో ఎక్కువ పూడికతో నిండిపోయింది. నీటినిల్వ సామర్థ్యం కూడా తగ్గిపోయింది. పల్నాటి రైతాంగం బుగ్గవాగు రిజర్వాయర్ పూ డిక తీయమని పలువురు ముఖ్యమంత్రులను స్వయంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఎప్పటికప్పుడు ఎన్నికలప్పుడు పూడికతీతపై హామీలు వచ్చాయే తప్ప పనిమాత్రం జరగలేదు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత బుగ్గవాగు రిజర్వాయర్ పూడికతీత వ్యవహారం తెరపైకి వచ్చింది. కేవలం పూడికతీత వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదన్న విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నీటినిల్వ సామర్థ్యం పెంచితే మరింత ప్రయోజనం ఉంటుందని భావించారు. ఇంజనీర్లతో అంచనాలు వేయిస్తే నీటి నిల్వ సామర్థ్యాన్ని 5 టీఎంసీలకు పెంచిన పక్షంలో రూ.424 కోట్లపైన ఖర్చవుతుందని తేల్చారు.

సీఎం ఆమోదించిన భారీ ప్రాజెక్టు

ఈ విషయాన్ని ఎమ్మెల్యే యరపతినేని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. బుగ్గవాగు రిజర్వాయర్ విస్తరణ వల్ల ప్రకాశం, గుంటూరు జిల్లాలకు తాగు, సాగునీటి అవసరాలు తీరతాయని వివరించారు. పల్నాడుపై ఉన్న ప్రత్యేక శ్రద్ధతో ముఖ్యమంత్రి రిజర్వాయర్ సందర్శన కోసం జలవనరుల శాఖ మంత్రిని స్వయంగా పంపించారు. ఆ శాఖ ఉన్నతాధికారులు రిజర్వాయర్‌ను సందర్శించి పూర్తిస్థాయి అంచనాలను రూపొందించారు. ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన రూ.424 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తంచేసింది.

రైతులకు భారీ ప్రయోజనం

బుగ్గవాగు రిజర్వాయర్ నీటినిల్వ సామర్థ్యం పెంచటం వల్ల ప్రకాశం, గుంటూరు జిల్లాల్లోని రైతులకు భారీ ప్రయోజనం చేకూరుతుంది. ఇప్పటి వరకు ఈ రిజర్వాయర్ కింద ఉన్న 3032 ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడుతుం ది. ఏటా రూ.50 కోట్లమేర ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నాయి. దాంతోపాటు వేసవిలో నీటిఎద్దడికి చక్కని పరిష్కారం దొరుకుతుంది. ప్రకాశం జిల్లాలో నడిఎండల్లో నీళ్ల కోసం రైళ్లలో పరుగులుతీసే ప్రజలకు ఈ ప్రాజెక్టు ఎంతగానో ఉపయుక్తమైనది.

ముఖ్యమంత్రి పుణ్యమే..


- యరపతినేని శ్రీనివాసరావు, గురజాల ఎమ్మెల్యే



బుగ్గవాగు రిజర్వాయర్ విస్తరణ చేపట్టటం నిజంగా చరితార్థకం. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇది జరుగుతుండటం నా అదృష్టం. రూ. 424 కోట్ల వరకు ఒకేసారి కేటాయించటం ఆషామాషీ కాదు. సీఎం చంద్రబాబు నాయుడు పుణ్యమే ఇది. పల్నాడు ప్రజలపై ఆయనకున్న ప్రత్యేక అభి మానానికి ఇది నిదర్శనం. విస్తరణ పనులు పూర్తయితే కొన్ని వందల రైతుల కుటుంబాలకు ఎంతో ప్రయోజనం చే కూరుతుంది. చరిత్రలో నిలిచిపోయే కార్యం జరుగుతున్నప్పుడు ప్రజల మనిషిగా నాకన్నా ఎక్కువ ఎవరు సంతోషిస్తారు.


మొరార్జీదేశాయ్ ప్రారంభించినప్పటి స్థూపం

అమ్మో.. దోమ!



వర్షాకాలం దోమల సీజన్.. ప్రమాదకరమైన వ్యాధులు ప్రబలే అవకాశం... చిన్న దోమేకదా అని వాటితో వచ్చే జ్వరాలను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ముప్పు ఏర్పడే అవకాశముంది. దోమలతో ప్రధానంగా మలేరియా, బోదకాలు, డెంగ్యూ, చికున్ గున్యా, మెదడు వాపు ప్రబలుతాయి. మురుగు నీటి గుంతలు, కంపచెట్లు, పిచ్చి మొక్కలు, నీరు నిల్వవుండే ప్రాంతాలు దోమల పెరుగుదలకు అనుకూలమైనవి. మానవాళిమనుగడకు అవరోధంగా మారిన దోమల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నేడు ప్రపంచ దోమల నివారణ దినం సందర్భంగా ప్రత్యేక కథనం..

-గుంటూరు/ బాపట్ల

దోమల నివారణకు ప్రపంచ వ్యాప్తంగా ఏటా 150కోట్ల డాలర్లు ఖర్చుపెడుతున్న ఫలితం ఉండటంలేదు. భారతదేశంలో ఏటా 4 కోట్లమంది దోమల బారిన పడుతున్నారు. మలేరియా ఆడ ఎనాఫిలిస్ దోమల వల్ల మానవులకు వ్యాపిస్తుందని బ్రిటీష్ వైద్యులు సర్ రోనాల్డ్ రాస్ 1897 ఆగస్టు20న కనిపెట్టారు. అందువల్ల ఏటా ఆగస్టు 20వ తేదిని ప్రపంచ దోమల నివారణ దినంగా పాటిస్తున్నారు.

మనల్ని ఎక్కువగా భాధించే దోమలు ఇవే

అనాఫిలిస్ దోమ : మంచినీటి నిల్వలలో పెరిగి మలేరియా వ్యాధిని వ్యాప్తి చేస్తుంది.

క్యూలెక్స్ : మురుగు నీటి నిల్వలలో పెరిగి మెదడు వాపు, బోద కాలు వ్యాధులను వ్యాప్తి చేస్తుంది.

ఏడీస్ : ఇంటి పరిసరాలలోని చిన్న చిన్న నీటి నిల్వలలో పెరిగి చికున్ గున్యా, డెంగీ వ్యాధులను వ్యాప్తి చేస్తుంది.

మాన్సోనియా : మెక్కలున్న నీటి నిల్వలలో పెరిగి బోద వ్యాధిని వ్యాప్తి చేస్తుంది.

అర్మిజరిన్ : సెప్టిక్ ట్యాంక్‌లు, పారిశ్రామిక వ్యర్థాలలో పెరుగుతాయి. ఈ దోమలతో ఎలాంటి వ్యాధులు వ్యాప్తి చెందనప్పటికీ, ఇవి పీల్చే రక్తం ఎక్కువ మోతాదులో ఉండడంతో శరీరం బలహీనంగా మారుతుంది.



ఇలా నివారించండి..

- ● పనికి రాని గుంతలు, లోతట్టు ప్రదేశాలు, వినియోగంలేని బావులను పూడ్చి నీరు నిల్వవుండకుండా చూడాలి.
- ● మురుగు నీటి కాలువలలో చెత్త, చెదారం వేయకుండా, చేరకుండా చూడాలి.
- ● మురుగు నీరు కాలువలలో సజావుగా పారేట్టు అవసరమైన చర్యలు తీసుకోవాలి.
- ● కంప చెట్లు, పిచ్చి మెక్కలు, పెంటకుప్పలు, చెత్తా చెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగిస్తూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి.
- ● చెరువులు, బావులు, కాలువలు, ఇతర నీటి మడుగులలో పెరిగే గుర్రపు డెక్క, తూటు కాడలతో పాటు ఇతర మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలి.
- ● అన్ని రకాల నీటి నిల్వలలో వారానికి ఒకసారి దోమ పిల్లల నియంత్రణ మందులు చల్లాలి.
- ● ఫాగింగ్ యంత్రంతో వారానికి ఒక మారు సాయంత్రం పొగను వదలాలి.
- ● దోమతెరలు, దోమలను పారదోలే పరికరాలు ఉపయోగించడం మంచిది.



దోమల వల్ల వచ్చే వ్యాధులివి..

మలేరియా

చలి, వణుకుతో కూడిన విపరీతమై జ్వరం వస్తుంది. ప్రారంభంలో సరైన చికిత్స లేకపోతే ఈ వ్యాధి నెలల తరబడి బాధిస్తుంది. అనాఫిలిస్ దోమలతో వ్యాప్తి చెందే ఈ వ్యాధి వర్షాకాలంలో ఎక్కువగా ప్రబలుతుంది. గర్భిణులు, చిన్న పిల్లలకు ఈ వ్యాధి సోకితే తీవ్రత ఎక్కువగా ఉంటుంది.

నివారణ : చలితో జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్షలు చేయించుకొని వ్యాధిని నిర్ధారించుకోవాలి. మలేరియా రకాన్ని బట్టి పూర్తి స్థాయిలో చికిత్స పొందాలి. మందుల వాడకంలో నిర్లక్ష్యం చేస్తే ఆరోగ్యపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది.

మెదడువాపు

హఠాత్తుగా విపరీతమైన జ్వరం వస్తుంది. విస్తారమైన నీటి నిల్వలలో పెరిగే క్యూలెక్స్ దోమతో ఈ వైరస్ ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తుంది. ఈ వ్యాధిని ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా తీవ్రపరిణామాలకు దారితీస్తుంది. ప్రధానంగా ఈ వ్యాధి చిన్న పిల్లలకు తొందరగా సోకి మరణాలవరకు తీసుకెళ్తుంది. లేదంటే శాశ్వత అంగవైకల్యం కూడా ఏర్పడవచ్చు. ఈ వ్యాధిని చికిత్స ద్వారా నియంత్రించడం కష్టం కాబట్టి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం.

ఇలా చేయండి : పంట పొలాలు, ఖాళీ స్థలాలు, పెద్ద పెద్ద మైదానాలలో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా జాగ్రతలు తీసుకోవాలి. వ్యాధినివారణకు ఇచ్చే టీకాలు వేయించుకోవాలి. పందులను నివాస ప్రాంతాలకు దూరంగా ఉంచాలి. వ్యాధిగ్రస్థులను గుర్తించి సత్వరమే వైద్యసేవలు అందించాలి. చిన్న పిల్లల పట్ల ఎక్కువ జాగ్రత తీసుకోవాలి.

డెంగీ

అకస్మాత్తుగా ఎముకలు, కండరాలు, కీళ్ల నొప్పులతో కూడిన జ్వరం వస్తుంది. తగ్గినట్టుగా అనిపించి వారం, పది రోజులలో మళ్లీ తిరగబడుతుంది. ఏడీస్ దోమతో ఒకరి నుంచి మరొకరికి సోకుతుంది. కళ్ల నొప్పి, శరీరంపై చిన్నపాటి దుద్దుర్లు వస్తాయి. డెంగ్యూ, చికున్ గున్యా వ్యాధుల లక్షణాలు దాదాపుగా ఒకే విధంగా ఉంటాయి. చిన్నచిన్న కీళ్ల వద్ద నొప్పులు విపరీతంగా వస్తాయి. నెలల తరబడి ఈ నొప్పులు బాధిస్తాయి.

ఇలా చేయండి : దోమల పెరుగుదలను అరికట్టేందుకు నీటి నిల్వలను తొలగించాలి. వ్యాధి పట్ల సరైన అవగాహన పెంచుకొని తగిన చికిత్స పొందాలి.

బోదకాలు

తరచూ జ్వరం వస్తుంది. చంకలు, గజ్జలలో బిళ్లలు కట్టడం, అవయాలకు వాపు లాంటివి వస్తాయి. ప్రధానంగా కాళ్లు, చేతులు, స్థనాలు, వరిబీజం, బుడ్డ, జననేంద్రియాలు చెడిపోవడం ఈ వ్యాధి లక్షణాలు. క్యూలెక్స్, మాన్సోనియా దోమలతో వచ్చే ఈ వ్యాధి ఎవరికైనా సోకుతుంది. వ్యాధికారక క్రిమి శరీరంలోకి ప్రవేశించిన కొన్ని సంవత్సరాలకు లక్షణాలు కనిపిస్తాయి.

నియంత్రణ : వ్యాధి నిర్ధారణలో ఉన్న ఇబ్బందులు, సరైన చికిత్స అందు బాటులో లేకపోవడంతో నివారణే మార్గం. వ్యాధిగ్రస్థులు సంవత్సరానికి ఒక మోతాదు డీఈసీ, అల్బెండజోల్ మాత్రలు మింగాలి. ఇదే చికిత్స, ఉపశమనం.

రమేష్ హాస్పటల్స్‌కు జాతీయ స్థాయి
ఫిక్కీ అవార్డు

గుంటూరు: ప్రజా రోగ్య విషయంలో వినూత్నపద్ధతులు, నాణ్యమైన సేవలందించిన రమేష్ హాస్పటల్స్‌కు జాతీయస్థాయి ఫిక్కీ అవార్డు దక్కింది. రమేష్ హాస్పటల్స్ ఇన్‌పేషంట్ రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించటమే కాక డిశ్చార్జ్ అయిన తరువాత కూడా సేవలందించేందుకు ప్రత్యేకమైన వ్యవస్థను ఏర్పాటు చేసింది. 42 రోజుల వరకు దశల వారీగా స్వయంగా, టెలీమెడిసిన్ ద్వారా ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని నిరంతరం వారికి వైద్య నిపుణుల సలహాలిస్తూ ఆరోగ్య సందేహాలను నివృత్తి చేస్తున్నారు. ఈ మేరకు ఫిక్కీ సంస్థ (ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ) ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించిన జాతీయస్థాయి హెల్త్‌కేర్ సదస్సులో వినూత్న సేవలందిస్తున్న రమేష్ హాస్పటల్స్‌కు అవార్డును ప్రదానం చేసింది. రమేష్ హాస్పటల్స్ చీఫ్ కార్డియాలజిస్టు డాక్టర్ పోతినేని రమేష్‌బాబు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఇన్‌పేషంట్లకు నాణ్యమైన సేవలందించటం ఒక భాగం అయితే డిశ్చార్జి అనంతరం వారికి వచ్చే సందేహాలను నివృత్తి చేయటం, మందులను సరిగావాడేలా చేయటం ద్వారా రీఅడ్మిట్ అయ్యే పేషంట్ల శాతాన్ని తగ్గించటం, మానసిక ఆందోళనల నుంచి సాంత్వన చేకూర్చటం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఇటువంటి సేవలు ఎక్కడా లభించటం లేదని, వినూత్న పద్దతిలో గత నవంబరు నెల నుంచి ఇక్కడ అవలంభిస్తున్నామని ఫిక్కీ సంస్థ, కార్పొరేట్ వైద్య సంస్థలు హెల్త్‌కేర్‌లో ఇన్నోవేటివ్ పద్ధతిలో ఈ ప్రాజక్టును ప్రారంభించటంపై అభినందిస్తూ ఈ పథకం చాలా హాస్పటల్స్‌కు మార్గదర్శకం, అనుసరణీయం కాగలదని పేర్కొన్నట్లు డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. ఈ అవార్డు కోసం దేశంలోని 143 హాస్పటల్స్ పోటీ పడగా అవార్డు రమేష్ హాస్పటల్స్‌కు దక్కటం నవ్యాంధ్రప్రదేశ్ గర్వకారణమన్నారు.


ఫిక్కీ అవార్డు అందుకుంటున్న డాక్టర్ రమేష్‌బాబు

ఇంజెక్షన్ వికటించి
బాలిక మృతి..?

వినుకొండ : ఇంజెక్షన్ వికటించి బాలిక మృతిచెందిన సంఘటన శనివారం పట్టణంలో చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని మార్కాపురం రోడ్డులో ఉంటున్న కేశవ తన కూతురైన శ్రావణిని నరసరావుపేట మండలం పమిడిపాడు గ్రామానికి చెందిన చిందుకూరి శ్రీనివాసరావుకు ఇచ్చి వివాహం జరిపించారు. వీరికి ఇరువురు సంతానం. వీరిలో పెద్ద కుమార్తె అయిన ధనలక్ష్మి వినుకొండలోని తన తాతయ్య దగ్గర ఉంటుంది. శనివారం మార్కాపురం రోడ్డులోని తన ఇంటి వద్ద ధనలక్ష్మి ఆడుకుంటుండగా ఇంటి వెనుక ఉన్న కుక్క కరిచిందని పాప తన తాతయ్యకు తెలిపింది. దీంతో హుటాహుటిన పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకురావడంతో డాక్టర్లు యాంటిరేబిస్ ఇంజెక్షన్ ఇచ్చారని, అనంతరం పాప ధనలక్ష్మిని ఇంటికి తీసుకెళ్లామని తెలిపారు. గంట తరువాత పాప ఎటువంటి చలనం లేకుండా పడి ఉండటంతో హుటాహుటిన మరలా ఆసుపత్రికి తీసుకురాగా అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారన్నారు. పాపకు ఇంజెక్షన్ ఇవ్వడం మూలంగానే చనిపోయిందని ఆసుపత్రి వద్ద వారు బోరున విలపిస్తున్నారు. దీనిపై డాక్టర్‌ను సంప్రదించగా కుక్క కరిచిందని తన వద్దకు వచ్చారని, దీంతో యాంటీరేబిస్ వ్యాక్సిన్‌ను 3డోస్‌లు ఇచ్చానని తెలిపారు. కుక్క కరిచినా, కరవకపోయినా ఆ ఇంజెక్షన్ ద్వా రా ఎటువంటి ప్రమాదం జరగదన్నారు. బంధువులు మాత్రం తమ పాపకు ఇంజెక్షన్ ఇవ్వడం ద్వారానే మృతి చెందిందని అంటున్నారు.


మృతిచెందిన ధనలక్ష్మి

అనుమతి లేకుండా వినాయక విగ్రహాలు
ఏర్పాటు చేస్తే చర్యలు

● రూరల్ ఎస్పీ అప్పలనాయుడు

గుంటూరు : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పోలీసుల అనుమతి లేకుండా వినాయక విగ్రహాలు, చవితి పందిళ్లు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్పీ సిహెచ్ వెంకట అప్పలనాయుడు హెచ్చరించారు. ఈ నెల 25న జరగనున్న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ధ్వని కాలుష్యం నివారించడానికి సౌండ్ బాక్స్‌లను పోలీసుల నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే వినియోగించాలన్నారు. నిర్వాహకులు సాంస్కృతిక కార్యక్రమాల పేరుతో మండపాల వద్ద అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. విగ్రహాల వద్ద కాని, ఊరేగింపు వద్ద కాని మద్యం సేవించి భక్తులకు, ప్రజలకు అసౌకర్యం కలిగించరాదన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా నిర్వాహకులు పోలీస్ నిబంధనలు పాటించాలని ఎస్పీ అప్పలనాయుడు స్పష్టం చేశారు. నిమజ్జన తేదీ, సమయం, వెళ్లే మార్గం తదితర వివరాలను ముందుగా పోలీస్ అధికారులకు తెలియజేసి వారి నుంచి అనుమతి పొందాలన్నారు.



ప్రభుత్వాస్పత్రి సిబ్బంది
తీరు మారదా?

● సీటీ స్కాన్ పరీక్షకు రూ.వెయ్యి డిమాండ్ ● విద్యార్థినులను డిమాండ్ చేసిన ఉద్యోగి

గుంటూరు (మెడికల్): ప్రభుత్వాస్పత్రిలో మెరుగైన చికిత్సలు అందించి చక్కటి పని తీరుతో వైద్యులు, రోగుల ప్రశంసలు అందుకుంటే...లంచాలకు అలవాటు పడ్డ కొందరు దిగువ స్థాయి సిబ్బంది తలవంపులు తెస్తున్నారు. రేపూడి శివార్లలో శనివారం శ్రీచైతన్య జూనియర్ కాలేజీ బస్సును ఆయిల్ ట్యాంకర్ ఢీకొట్టిన ఘటనలో ఆరుగురు విద్యార్థినులతో పాటు మరో మహిళ గాయపడ్డారు. వీరు ఏడుగురిని చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యనిపుణులు విద్యార్థినులకు సీటీ స్కాన్ పరీక్ష సిఫార్సు చేశారు. సీటీ స్కాన్ పరీక్ష చేయించేందుకు సీటీ టెక్నీషియన్ ఒక్కొక్కరూ రూ.వెయ్యి లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో బాధితులు హతాశులయ్యారు. ప్రభుత్వాస్పత్రిలో మెరుగైన వైద్యం అందటం మాట అటుంచి ప్రతి సేవకు లంచం చెల్లించాలనే సత్యం తెలిసి వచ్చింది. సీటీ స్కాన్ పరీక్ష వద్దు...ఏమీ వద్దు మమ్మల్ని డిశ్చార్జ్ చేయండి, ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లిపోతాం' అంటూ బాధితులు వైద్యులను కోరారు. గాయపడిన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి వాకాబు చేసేందుకు సూపరింటెండెంట్ డాక్టర్ రాజునాయుడు క్యాజువాల్టీ డాక్టర్లను సంప్రదించగా, బాధితులంతా డిశ్చార్జీ కోరుతున్నట్లు వారు వివరించారు. దీంతో ఆశ్చర్యపోయిన ఆయన స్వయంగా క్యాజువాల్టీకి వచ్చి వారితో మాట్లాడారు. గాయాలతో ఉన్నారు, చికిత్సలు తీసుకోకుండా ఎందుకు వెడుతు న్నారని ఆయన ప్రశ్నించగా, సీటీ స్కాన్ టెక్నీషియన్ తమను రూ.వెయ్యి లంచం అడిగినట్లు వారు వివ రించారు. దీంతో డాక్టర్ రాజునాయుడు వైద్య సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు ఇస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన చెప్పడంతో విద్యార్థినులు రాతపూర్వకంగా ఫిర్యాదు ఇచ్చారు. అయితే బయట వైద్యం చేయించుకుంటామని వారు వెళ్లిపోయారు. కాగా శనివారం రాత్రి వరకు ఈ విషయంపై సూపరింటెండెంట్ విచారణ జరుపుతున్నారు. లంచం అడిగిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ రాజునాయుడు ఆంధ్రజ్యోతికి తెలిపారు.


ప్రభుత్వాస్పత్రిలో బాధిత విద్యార్థిని



సూక్తి

మనిషి ఔన్నత్యానికి కొలబద్ద మేధస్సు కాదు హృదయం

- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంన ▸ ....
2. రకొత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్లు పడుతుంది.





ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షలించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్.

ఐక్యూ 162.. భాషలు 5

బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతనమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.



తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.

'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిళ్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్

ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

నవ్వుల్ నవ్వుల్



ఇద్దరు మేధావుల మాటలు..

మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.

మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?

మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!

మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే బెల్టు పెట్టుకున్నా చూడు.

మిస్టర్ మేధావి లింగం : !!!!!!!!

చెప్పగలరా?

ఉరిలో ఉన్నా
కానీ గురిలో లేను

మేడలో ఉన్నా
కానీ మేనులో లేను

రాతలో ఉన్నా
కానీ రాయిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?



జవాబులు

చెప్పగలరా? : ఉడత

జంతర్‌మంతర్ : 1. వినయం 2. కొరత
3. శిబిరం 4. వాకిలి

జంబ్లింగ్ వర్డ్స్ : 1.COLD 2.SOFT
3.RIDE 4.LIKE


జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....



దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction [1-5] : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
   (1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81
2. $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
   (1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
   (5) None of these
3. $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]=?$
   (1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50
4. $-676.76+1237+897.34-?=1294.25$
   (1) 168.2 (2) 164.2 (3) 164.2 (4) 164.8
   (5) None of these
5. $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6+36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}=?$
   (1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction [6-10]: Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student → Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Banking (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Prit	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Prit in all the six subjects together?
   (1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these
7. What is the average marks scored in Reasoning by all the students?
   (1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these
8. Marks scored by Kumkum in Computer is approximately what percentage of marks scored by Alka in English?
   (1) 42% (2) 41% (3) 40% (4) 39%
   (5) None of these
9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Prit in Reasoning and Alka in Math?
   (1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these
10. What is the aggregate approx percentage of Poonam considering all the six subjects?
   (1) 47% (2) 54% (3) 57% (4) 50%
   (5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
   (1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33
12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
   (1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5
13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
   (1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25
14. 19 35 89 217 ? 899
   (1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467
15. 19 29 47 77 125 ?
   (1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 226
16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
   (1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these
17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
   (1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
   (4) 66 cm/s (5) 44 cm/s
18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
   (1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
   (5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :


1. (3) $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
   $\Rightarrow \frac{66\times\sqrt{?}}{78}=11$
   $\Rightarrow \sqrt{?}=\frac{78\times11}{66}=13$
   $\therefore ?=169$
2. (1) $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
   $=\frac{9}{2}+\left(1\times\frac{9}{26}\right)-\frac{40}{13}$
   $=\frac{9}{2}+\frac{9}{26}-\frac{40}{13}$
   $=\frac{117+9-80}{26}$
   $=\frac{46}{26}=\frac{23}{13}$
3. (2) $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]$
   $=(21\times207\times7)\div(196\times23)$
   $=\frac{21\times207\times7}{196\times23}=6.75$
4. (5) $-676.76+1237+897.34-?=1294.25$
   $\Rightarrow 1457.58-?=1294.25$
   $\Rightarrow ?=1457.58-1294.25$
   $=163.33$
5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6+36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$
   $=\frac{(110+64+16)^2}{100}+375+544$
   $=\frac{36100}{100}+919$
   $=919+361=1280$

(6-10) :


6. (3) Required total
   $=150\times\frac{70}{100}+120\times\frac{50}{100}+50\times\frac{56}{100}+50\times\frac{58}{100}+100\times\frac{57}{100}+200\times\frac{54.5}{100}$
   $=105+60+28+29+57+109$
   $=388$
7. (4) Required average
   $=\frac{50}{5\times100}\times(52+56+70+64+48)$
   $=\frac{1}{10}\times290$
   $=29$
8. (2) Required percentage (%)
   $=\left[\frac{50\times\frac{54}{100}}{120\times\frac{55}{100}}\times100\right]\%$
   $=\left(\frac{27}{66}\times100\right)\%$
   $=40.90\%\approx41\%$
9. (3) Required difference
   $=\left(50\times\frac{52}{100}+200\times\frac{57}{100}\right)-\left(50\times\frac{56}{100}+150\times\frac{48}{100}\right)$
   $=(26+114)-(28+72)$
   $=140-100=40$
10. (4) Total marks obtained by Poonam
   $=150\times\frac{56}{100}+120\times\frac{40}{100}+50\times\frac{48}{100}+50\times\frac{46}{100}+100\times\frac{53}{100}+200\times\frac{52.5}{100}$
   $=84+48+24+23+53+105$
   $=337$
   $\therefore$ Required % $=\left(\frac{337}{670}\times100\right)\%$
   $=50.29\%$
   $\approx50\%$

(11-15) :

11. (2) The number series is as follows:
   $3\times2+5=11$
   $11\times3-6=27$
   $27\times4+7=115$
   $115\times5-8=567$
   $567\times6+9=3411$
12. (4) The number series is as follows:
   $326.34375\div1.5\div1.5=219.0625$
   $219.0625\div2.5\div2.5=90.125$
   $90.125\div3.5\div3.5=29.25$
   $29.25\div4.5\div4.5=11$
   $11\div5.5\div5.5=7.8$
13. (4) The number series is as follows:
   $5\times4+3=23$
   $7\times3+3=24$
   $9\times2+3=21$
   $11\times1+3=14$
14. (5) The number series is as follows :
   $19+2\times2^3=35$
   $35+2\times3^3=89$
   $89+2\times4^3=217$
   $217+2\times5^3=467$
   $467+2\times6^3=899$
15. (3) The number series is as follows:



16. (1) Let the no. of filler pipe $=x$
   $\therefore$ No. of empty pipe $=8-x$
   ATQ, $\frac{8-x}{6}-\frac{x}{8}=\frac{1}{6}$
   $\Rightarrow \frac{4(8-x)-3x}{24}=\frac{1}{6}$
   $\Rightarrow 32-4x-3x=4$
   $\Rightarrow 7x=28$
   $\Rightarrow x=4$
17. (4) Let the speed of smaller wheel $=x$ c.m/s
   In 10 sec, it will cover $10x$ cm.
   $\therefore$ Distance covered by the smaller wheel in one revolution
   $=2\times\frac{22}{7}\times3.5=22$ cm
   $\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
   $=\frac{10x}{22}=\frac{5x}{11}$ ....(i)
   Distance covered by bigger wheel in 10 sec $=(1980-10x)$ cm.
   $\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec $=\frac{1980-10x}{44}$ ....(ii)
   ATQ,
   $\frac{5x}{11}=\frac{1980-10x}{44}$
   $\Rightarrow 20x+10x=1980$
   $\Rightarrow 30x=1980$
   $\Rightarrow x=\frac{1980}{30}=66$ cm/sec.
18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ **ఖాళీలు:** 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌డి/ హెచ్‌ఆర్‌ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఆఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ **ఖాళీలు:** 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఓఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఓఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఓఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఓఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 36
విభాగాలవారీ ఖాళీలు: హెచ్‌ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అడ్మిషన్స్

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంట లెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్) **అర్హత:** డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

డబ్ల్యూహెచ్ఒ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్‌లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీఐఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ ఛైర్మన్.

డబ్ల్యూహెచ్ఒ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఒ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచారకర్తగా మిల్కాను నియమించింది.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

ఛత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో ఛత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లుం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వారా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రోయేషియాకు చెందిన రెండో సీడ్ డుర్‌కిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకొన్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్

శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది.



'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హార్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియాల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెన్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ఫ్రెయూమ్స్ వంటి ఆధునిక టైంపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ టైంపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బఠాణీలు వంటివి మంచి బలవర్థకమైన

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్



పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీల శక్తితోపాటు అధికంగా అన్‌శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ ఫాటీ యాసిడ్స్, రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలను తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్‌శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బఠానీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.

రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్: ఇటీవల మనదేశంలో ప్యాక్‌డ్ ఫుడ్ వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రెడీ - టు - ఈట్ స్నాక్స్, నమ్‌కిన్స్ మార్కెట్ రూ.50,000 కోట్లకు పైగా ఉంది. 2014 - 19 కాలంలో సగటున ఏడాదికి 22 శాతం వృద్ధి ఉండవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో మారుతున్న జీవన సరళి; నూతన ఉత్పత్తుల ఆవిష్కరణపై పెరుగుతున్న ఆసక్తి; పెరుగుతున్న రిటైలింగ్ ; ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వంటి కారణాల వల్ల రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్ రోజురోజుకీ వృద్ధి చెందుతోంది.

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్: పలు ఆరోగ్య అనుకూల లక్షణాలు ఉన్న అన్ని రకాల గింజలను కలిపి తినడం ద్వారా శరీరానికి మెరుగైన పలు పోషకాలు లభించడానికి అవకాశం ఉంటుంది. బఠాణీలు, జీడిపప్పు, వేరుశనగ వంటివాటిని నేరుగా తినడానికి వీలుగా ఉండేలా తయారుజేసి నిర్ణీత నిష్పత్తిలో వాటిని కలిపి ప్రత్యేకమైన ఒక ప్యాకెట్ ద్వారా అందివ్వడమే మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్ యూనిట్ పని.

అవసరమైన యంత్ర పరికరాలు: ● ట్రే డ్రయ్యర్ ● రోస్టర్ ● ఫ్రయ్యింగ్ పాన్ ● కోటింగ్ పాన్ ● ప్యాకింగ్ మిషన్ ● తూనిక యంత్రాలు తదితరాలు

ముడి పదార్థాలు: ● జీడిపప్పు ● వేరుశనగ గింజలు ● డ్రై బఠాణీలు ● వంట నూనె ● ఉప్పు ● మసాలా దినుసులు ● ప్లాస్టిక్ ప్యాకింగ్ ఫిల్మ్ ● అట్టపెట్టెలు

తయారీ విధానం: బఠాణీలను ముందుగా 8 గంటలపాటు నీటిలో నానబెట్టి తరవాత నీరు తీసివేసి రోస్టింగ్ చేయాలి. బఠాణీల పై పొర తీసివేయాలి. వేరు శనగ గింజలను కూడా రోస్టింగ్ చేసి పైపొట్టు తీసివేయాలి. నాణ్యమైన జీడిపప్పును కూడా రోస్టింగ్ చేయాలి. ఈ మూడింటిని నిర్ణీత నిష్పత్తిలో కలిపి ఉప్పు చేర్చి రెడీ టు ఈట్ స్నాక్స్‌గా ప్యాక్ చేయాలి. వీటికి కొంత పరిమాణంలో మసాలా దినుసుల పొడి కలిపి మసాలా నట్స్‌గా కూడా తయారుచేయవచ్చు. మార్కెటింగ్ అవసరాల మేరకు 35గ్రా, 100గ్రా, 250గ్రా, 500గ్రా, 1 కిలో పరిమాణాల్లో ప్యాకెట్లను రూపొందించుకోవచ్చు. ఎక్కువగా 35గ్రా, 50గ్రా ప్యాకెట్స్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి.

మార్కెటింగ్: వినియోగదారుల సౌలభ్యం మేరకు అన్ని రకాల రిటైల్ దుకాణాల్లో, సూపర్ మార్కెట్లలో రెడి టు ఈట్ స్నాక్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో, బార్ & రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 250 కేజీలు(ఒక రోజు - ఒక షిఫ్ట్‌కు)

పరిశ్రమ వ్యయం: రూ.25 లక్షలు

అందరి చూపు.. నంద్యాల వైపు

- తరలివెళ్లిన ఇరు పార్టీల ముఖ్యనాయకులు
- పందేల్లో బెట్టింగు రాయుళ్లు
- సర్వత్రా ఉత్కంఠ

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)
నంద్యాల.. నంద్యాల.. ఎవరి నోట విన్నా ఇదే మాట... ఏ నలుగురు చేరినా నంద్యాల ఉప ఎన్నికల గురించే చర్చ. నంద్యాల ఎన్నికల పరిస్థితిఎలా ఉంది? టీడీపీ గెలుస్తుందా? ఎంత మెజారిటీ వస్తుంది? వైసీపీకి ఏమైనా అవకాశం ఉందా? పందెం పెట్టొచ్చా? జిల్లా అంతటా నంద్యాల హాట్ టాపిక్ అయింది. హోటళ్లు, బార్లు, ఆర్టీసీ బస్సులు, ప్రభుత్వ కార్యాలయాలు.. ఎటు చూసినా నంద్యాల ఉప ఎన్నిక ఊసే. ఎన్నిక జరిగే సమయం దగ్గరపడుతున్న కొద్దీ ఈ ఉప ఎన్నికపై ఉత్కంఠ పెరుగుతోంది. టీడీపీ, వైసీపీలకు చెందిన జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యమైన నాయకులందరూ నంద్యాలలోనే తిష్ట వేశారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్, బొండా ఉమా 15 రోజులుగా అక్కడే ఉంటున్నారు. వీరితోపాటు నాయకుల ముఖ్య అనుచరగణాలు కూడా నంద్యాల ప్రచార కార్యక్రమాలలోనూ ఇతర వ్యవహారాలలోనూ తలమునకలై ఉన్నారు. వైసీపీకి చెందిన ఒకరిద్దరు ఎమ్మెల్యేలతో పాటు కొంతమంది ముఖ్య నాయకులు కూడా నంద్యాల వెళ్లారు. ఇరు పార్టీలకు చెందిన ముఖ్య నేతలందరూ ఉప ఎన్నిక సమరంలో తలమునకలై ఉంటే జిల్లాలోని వారి అనుచరులు, రెండు పార్టీల అభిమానులు బెట్టింగులతో బిజీగా ఉన్నారు. లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. ప్రచారానికి వెళ్లిన నాయకులతో బెట్టింగ్ రాయుళ్లు టచ్‌లో ఉంటూ పందేలకు దిగుతున్నారు. ఇతర జిల్లాల నుంచి కూడా ఫోన్‌లపై నంద్యాల ఉపఎన్నిక గురించి ఆరా తీస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మూడేళ్ల అనంతరం జరుగుతున్న తొలి ఉపఎన్నిక కావడంతో దీనిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. 2014 ఎన్నికలలో వైసీపీ గెలుచుకున్న సీటును టీడీపీ వశం చేసుకోగలుగుతుందా? లేదా? అన్నదే ఇప్పుడు అందరిలోనూ వ్యక్తమవుతున్న ప్రశ్న. ప్రతిపక్ష నాయకునిగా జగన్ సమర్థతకు, చంద్రబాబు పరిపాలనా దక్షతకు అగ్నిపరీక్షగా మారిన నంద్యాల ఉప ఎన్నికపై రాజకీయ పరిశీలకులు కూడా ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా శని, ఆదివారాలు నంద్యాలలో ప్రచారం చేయటానికి వెళ్లారు. దీంతో జిల్లాలోని ముఖ్య నాయకులందరూ శనివారం అక్కడికి చేరుకున్నారు. జిల్లా నాయకులకు అక్కడ ప్రచార నిర్వహణా బాధ్యతలు, పోలింగ్ బూత్‌ల నిర్వహణతో పాటు మరికొన్ని కీలకమైన బాధ్యతలను అధిష్ఠానం అప్పగించింది. నంద్యాలలో ముస్లింలు అధికంగా ఉండటంతో అక్కడ ప్రచారం చేయటానికి ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ కూడా తరలివెళ్లారు. రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్‌మీరా సైతం నంద్యాల ప్రచారంలో ఉన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని నాని, మచిలీపట్నం ఎంపీ కొనకళ్ల నారాయణను హైదరాబాద్ కేంద్ర కార్యాలయానికి పంపారు. నంద్యాల నుంచి వచ్చే సమాచారాన్ని క్రోడీకరించుకుంటూ పార్టీ అధిష్ఠానం నుంచి అక్కడికి పంపాల్సిన సమాచారాన్ని సంబంధిత నాయకులకు పంపే బాధ్యతలు వీరికి అప్పగించారు. పోలింగ్ జరిగే వరకు జిల్లాకు చెందిన రెండు ముఖ్య పార్టీల నాయకులు నంద్యాలలోనే ఉండనున్నారు.

అర్చక వేతనాలపై తప్పుడు ప్రచారం సరికాదు

- మానుకోకుంటే బుద్ధి చెబుతాం
- ఏపీ అర్చక సమాఖ్య


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి, శ్రీధర్ తదితరులు

గుంటూరు: ప్రభుత్వం అర్చకుల వేతనం తగ్గిస్తున్నట్లు ప్రతిపక్ష వైసీపీ వర్గీయులు రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న దుష్ప్రచారం మానుకోకుంటే తగిన విధంగా బుద్ధి చెబుతామని బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్, ఏపీ అర్చక సమాఖ్య హెచ్చరించాయి. గుంటూరులో శనివారం విలేకరుల సమావేశంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ జిల్లా కో ఆర్డినేటర్ సిరిపురపు శ్రీధర్, ఏపీ అర్చక సమాఖ్య కార్యదర్శి జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు అర్చకుల వేతనాలు తగ్గిస్తున్నట్లు ప్రతిపక్ష సభ్యులు పనికట్టుకుని అపోహలు సృష్టిస్తూ అర్చకుల్లో చీలికలు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో బ్రాహ్మణ ఓట్ల కోసం ఇటువంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చంద్రబాబు ప్రభుత్వం వచ్చేవరకు బ్రాహ్మణ సంక్షేమం కోసం ఏ ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 50 వేల మందికి లబ్ధి చేకూర్చారన్నారు. గత ప్రభుత్వ హయాంలో అర్చకులకు రూ.200 నుంచి రూ.500 కనీస వేతనం ఇచ్చేవారన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి మాణిక్యాలరావు, అర్చకుల సంక్షేమం కోసం అర్చక వెల్ఫేర్ బోర్డును స్థాపించి తద్వారా రూ.10 వేలు కనీస వేతనం నిర్ణయిస్తూ జీవో విడుదల చేసి 1,458 మంది అర్చకులకు లబ్ధి చేకూర్చారన్నారు. ధూప, దీప నైవేద్యాల ద్వారా రాష్ట్రంలో ఉన్న ప్రతి దేవాలయానికి పడితరం కింద అర్చకులకు రూ.5వేలు చెల్లిస్తున్నట్లు చెప్పారు. అంతేకాక అర్చకులకు వంశపార్య హక్కులకు చట్టబద్ధత కల్పిస్తూ జీవో ఇచ్చారన్నారు. త్వరలో రూ.250 కోట్లతో ప్రభుత్వం అర్చక వెల్ఫేర్ నిధిని ఏర్పాటు చేయబోతోందన్నారు. అర్చకులకు త్వరలో హెల్త్ కార్డులు ఇచ్చే విషయంలో ప్రభుత్వం ఉందన్నారు. వేతనం నేరుగా అర్చకుల బ్యాంక్ అకౌంట్‌లో జమ చేసే విధంగా చర్యలు తీసుకోబోతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల్లో దేవాలయలకు సంబంధించిన ఈనాం భూముల ద్వారా కాని, శాశ్వత ప్రాతిపదిక న కాని 30వేల అర్చక కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. ఆదాయం లేని ఆలయాల్లో పనిచేసే అర్చకులకు ప్రభుత్వం ద్వారా రూ.10వేలు ఇస్తున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో అర్చక, బ్రాహ్మణ సంఘ నాయకులు వేదాంతం లక్ష్మణ్, బృందావన్ రాధాకృష్ణమూర్తి, అందుగులపాటి సుబ్బారావు, వేదాంతం శ్రీనివాసాచార్యులు, గుండ శర్మ, కుప్పా కుమారస్వామి, వడ్లమూడి రాజా, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత



ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధాని ప్రాంతంలోని విజయవాడ శివార్లలోని పెనమలూరు మండలం యనమలకుదురులో అనుమతి లేకుండా జరిపిన 3 నిర్మాణాలను సీఆర్డీయే అధికారులు శనివారం కూల్చివేయించారు. వీటిల్లో ఒక భవనంలోని 3వ అంతస్తు శ్లాబు, ఇంకొక భవనంలో 4వ అంతస్తులో నిర్మించిన పెంట్‌హౌస్, మరొక భవనంలోని 3వ ఫ్లోర్ శ్లాబు, 4వ అంతస్తుకు వేస్తున్న శ్లాబు ఉన్నట్లు సీఆర్డీయే డెవలప్‌మెంట్ ప్రమోషన్‌విభాగం డైరెక్టర్ వి.రాముడు తెలిపారు. అనుమతులను ఉల్లంఘించి జరిపిన నిర్మాణాల్లో ఒకటి మరీదు శివరామకృష్ణ (ఆర్.ఎస్. నెంబర్ 47-2) అనే వ్యక్తికి చెందినదని పేర్కొన్నారు. రాజధాని నగరం, ప్రాంతం అంతటా సీఆర్డీయే నియమ నిబంధనలను అనుసరించి మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని ప్రజలను కోరారు. లేని పక్షంలో నష్టపోతారని హెచ్చరించారు. అనుమతుల్లేని నిర్మాణాల కూల్చివేత కార్యక్రమంలో సీఆర్డీయే జోనల్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.ప్రసాదరావు, సర్వేయర్లు ఎస్.వెంకటేశ్వర్లు, రుషేఖరరావు, టీపీఎస్ బి.మురళీగౌడ్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు ఎం.శ్రీలేఖ, హరిణి, వి.కరుణకుమారి పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దాలి

- విజయవాడ సెంట్రల్ సీనియర్ డివిజనల్ ఇంజనీర్ ఎస్.అప్పలరాజు

తెనాలి క్రైం: అత్యంత పరిశుభ్రమైన ప్రాంతంగా తెనాలి రైల్వేస్టేషన్ పరిసరాలు ఉండాలని విజయవాడ సెంట్రల్ సీనియర్ డివిజనల్ ఇంజనీర్ ఎస్.అప్పలరాజు పేర్కొన్నారు. స్థానిక రైల్వే స్టేషన్‌లో జరిగిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో శనివారం అన్ని ప్లాట్‌ఫాంలను ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది శుభ్రపరిచారు. ఈ సందర్భంగా డివిజనల్ ఇంజనీర్ మాట్లాడుతూ ప్రపంచం దృష్టిని ఆకర్షించేంత సుందరంగా రైల్వే స్టేషన్ పరిసరాలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. తాగునీరు, పచ్చదనం, మురుగు సక్రమ నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు. ప్రయాణికులు వృద్ధులను ఎక్కడబడితే అక్కడ వేయకుండా అవగాహన కల్పించాలన్నారు. ప్లాట్‌ఫాం లపై అధిక సంఖ్యలో చెత్తడబ్బాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ప్రధాని మోదీ స్వచ్ఛత స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపుని చ్చారు. కార్యక్ర మంలో బాపట్ల ఏడీఏం ప్రకాష్, స్టేషన్ మేనేజర్ షేక్ అబ్దుల్ హక్, ఎం.సత్యరాజు, నరేష్‌మీనా పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



ప్లాట్‌ఫాం శుభ్రపరుస్తున్న ఎస్‌డీఈ అప్పలరాజు

అంబేద్కర్ టెలీ సీరియల్ షూటింగ్ పూర్తి

- దర్శకుడు దిలీప్‌రాజా


మాట్లాడుతున్న దిలీప్‌రాజా

తెనాలి కల్చరల్: ఆంధ్రప్రదేశ్ సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొం దిస్తున్న అంబేద్కర్ 100 ఎపిసోడ్ల టెలీ సీరియల్ షూటింగ్ పూర్తయినట్లు సీరియల్ దర్శకుడు, కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడు దిలీప్‌రాజా తెలిపారు. పెదరావూరులోని ఫిల్మ్ స్టూడియోలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతరత్న బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రభుత్వం సీరియల్ నిర్మాణాన్ని సంకల్పించడం హర్షణీయమన్నారు. తనకు అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబునాయుడు, సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన పాత్రల్లో ప్రజాప్రతినిధులు నటించడం అభినందనీయమన్నారు. టీవీ, సినీ, రంగ స్థలానికి చెందిన 500 మంది కళాకారులు అంబేద్కర్ సీరియల్‌లో నటించారని, 100 మంది సాంకేతిక నిపుణులు పని చేసినట్లు చెప్పారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. దూరదర్శన్‌లో ప్రతిరోజూ రాత్రి 7.30 గంటలకు సీరియల్ ప్రసారమవుతుందని, రాబోయే 10 ఎపిసోడ్లు కీలకమైనవన్నారు. కోటి 20 లక్షల మంది సీరియల్‌ను వీక్షించినట్లు దూరదర్శన్ ప్రవీకరించిం దన్నారు. సమావేశంలో అనేష్‌కుమార్ రాజు, సామ్రాట్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేట అంటే చాలా ఇష్టం


రోశయ్యకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలుకుతున్న ఆర్డీవో మురళి

మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య

నరసరావుపేట : నరసరావు పేట అంటే తనకు చాలా ఇష్ట మని మాజీ ముఖ్యమంత్రి, తమి ళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య అన్నారు. నరసరావు పేటలో ఆదివారం జరగనున్న వాసవి సేవా సమితుల సమాఖ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజర య్యేందుకు శనివారం రాత్రి ఇక్క డకు వచ్చారు. శివా అతిథి గృహంలో ఆయన బస చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ పేటలో మిత్రులు, అభిమానులు ఉన్నారని పేర్కొ న్నారు. ఏడాది క్రితం నరసరావుపేటలో ఆర్యవైశ్య అన్నదాన సత్రం శంకుస్థాపనకు విచ్చేసినట్టు ఆయన గుర్తు చేశారు. మరలా ఏడాది తరువాత ఇక్కడ జరిగే కార్యక్రమం లో పాల్గొనేందుకు ఇక్కడకు రావటం ఆనం దంగా ఉందన్నారు. ప్రస్తుతానికి తాను హైదరాబాద్‌లోనే నివాసం ఉంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మానవ హ క్కుల కమిషన్ మాజీ సభ్యుడు కాకుమాను పెద పేరిరెడ్డి పాల్గొన్నారు.


తనిఖీలు నిర్వహిస్తున్న ఫుడ్ కంట్రోలర్ అధికారులు, యార్డు చైర్మన్ మన్నవ

కల్తీకారం తయారీదారులకు

కఠిన శిక్షలు తప్పవు

ఆంధ్రజ్యోతి, గుంటూరు : కల్తీకారం తయారీదారులకు కఠిన శిక్షలు తప్పవని గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు హెచ్చరించారు. శనివారం ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులతో కలిసి ఆయన కారం మిల్లుల్లో తనిఖీలు చేపట్టారు. ఈ ఫుడ్ సేఫ్టీ అధికారులు 20టీములుగా విడిపోయి తనిఖీలు నిర్వహించి తాలు కాయలతో కారం తయారు చేస్తున్నట్లు గుర్తించారు. అంతేకాకుండా తొడాలతో కాయలను యంత్రంలో వేసి కారం చేసి మార్కెట్లో అమ్ముతున్నట్లుగా తేలింది. ఈ సందర్భంగా మన్నవ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకునే వారిని వదలబోమన్నారు. రసాయనాలు కలిపి ఏమాత్రం వినియోగానికి అర్హత లేని కారాన్ని అమ్ముతున్న వారిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. కల్తీ కారం తయారీదారుల లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. కల్తీకారం మార్కెటింగ్ చేస్తున్న వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టడంతో పాటు మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ దాడుల్లో ఏపీ ఫుడ్ అండ్ సేఫ్టీ జాయింట్ ఫుడ్ కంట్రోలర్ కె.యస్. స్వరూప్, కృష్ణా జిల్లా ఫుడ్ కంట్రోలర్ పూర్ణచంద్రరావు, గుంటూరు జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ గౌస్ మోహదినుద్దీన్, విశాఖ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ యం. శ్రీనివాసరావు, యార్డు కార్యదర్శి ఎం. దివాకర్లు పాల్గొన్నారు.

కారం, పసుపు మిల్లులను తనిఖీ చేయాలి : డీఎస్‌వో చిట్టిబాబు ఆదేశాలు

జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో కారం, పసుపు మిల్లులను తనిఖీ చేయాలని పౌరసరఫరాల శాఖ ఉపతహసీల్దార్లను జిల్లా సరఫరాల అధికారి ఈ చిట్టిబాబు ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో ఆయన సీఎస్‌డీటీలతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో కల్తీ కారం, పసుపు తయారు అవుతుంటే పౌరస రఫరాల శాఖ ఏమి చేస్తున్నట్లని జాయింట్ కలెక్టర్ ప్రశ్నిస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో సీఎస్‌డీటీలు జిల్లా వ్యాప్తంగా అన్ని మిల్లులపై తనిఖీలు చేసి శ్యాంపిల్స్ సేకరించి రీజనల్ టెస్టింగ్ లేబొరేటరీకి పంపించాలని ఆదేశించారు. తెనాలి, పిడుగు రాళ్ల, దుగ్గిరాలలోనూ తనిఖీలు నిర్వహించాలని స్పష్టం చేశారు అలానే రిటైల్ మార్కెట్లపైనా దృష్టి పెట్టాలన్నారు. డీఎస్‌వో ఆదేశాల మేరకు ఏఎస్‌వో విలియమ్స్ నేతృత్వంలో సీఎస్‌డీటీలు ఫణికుమార్, సాంబ శివరావు, శనివారం సాయంత్రం శ్రీనివాస రావుపేట 9వ లైనులో కారం ప్యాకెట్ల సప్లయర్ గిడ్డంగిని తనిఖీ చేసి శ్యాంపిల్ సేకరించారు.

డాక్టర్ మాదల రమేష్‌కు ప్రముఖుల నివాళి

గుంటూరు: ప్రముఖ వైద్యులు, ఎమ్‌జీ రియల్టర్స్ అధినేత డాక్టర్ దివంగత మాదల రమేష్‌కు పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. రింగ్‌రోడ్డులోని శుభం కన్వెన్షన్ హాల్లో శనివారం డాక్టర్ మాదల రమేష్ సంతాపసభ జరిగింది. ఈ సందర్భంగా మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనా రాయణ, బీజేపీ సంఘటన కార్యదర్శి రవీంద్రరాజు, నాగార్జున ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య, మాజీ ఎంపీ డాక్టర్ యలమంచలి శివాజి, మార్కెట్ యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు పలువురు ప్రముఖులు దివంగత డాక్టర్ మాదల రమేష్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ ఉత్తమ విలువలు కలిగిన డాక్టర్ రమేష్ అకాల మృతి దురదృష్టకరమన్నారు. మాజీ ఎంపీ డాక్టర్ శివాజి మాట్లాడుతూ రమేష్ కుటుంబసభ్యులతో తనకు స్నేహ సంబంధాలున్నాయని గుర్తుచేశారు. సామాజిక అవగాహన కలిగి, సేవా దృక్పథంతో ఎంతో మందితో స్నేహ సంపదను పెంచుకొన్నారని కొనియాడారు. మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ డాక్టర్ మాదల రమేష్ లేనిలోటు సామాజికంగా అందరికీ తీరనిలోటన్నారు. ఈ సందర్భంగా అప్రెడ కార్యదర్శి గద్దె తిరుపతిరావు, ప్రముఖ పారిశ్రామిక వేత్త చుక్కపల్లి రమేష్, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ జి. బాబురావు, నాగరాజు, జనచైతన్య హౌసింగ్ గ్రూపు సంస్థల అధినేత డాక్టర్ మాదల సుధాకర్, ఇతర టీడీపీ, బీజేపీ నాయకులు హాజరై డాక్టర్ రమేష్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు.


డాక్టర్ మాదల రమేష్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చుక్కపల్లి రమేష్

వీవీఐటీలో ముగిసిన పైథాన్ ప్రోగ్రామింగ్ వర్క్‌షాప్

పెదకాకాని : వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో గత రెండు రోజులుగా జరుగుతున్న పైథాన్ ప్రోగ్రామింగ్ వర్క్ షాప్ శనివారంతో ముగిసిందని కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. కళాశాల సీఎస్‌ఈ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వర్క్‌షాప్‌లో ఫైనల్ ఇయర్ బీటెక్ విద్యార్థులతో పాటు ఎంసీఏ విద్యార్థులు పాల్గొన్నారు. రెండు రోజుల వర్క్ షాప్‌కు రిసోర్స్ పర్సన్‌గా ఐనెట్ సాల్వ్, హైదరాబాద్, సీనియర్ టెక్నికల్ ట్రైనర్, డాక్టర్ ఆర్ నాగేశ్వరరావు విచ్చేశారు. ఆయన రచించిన పుస్తకం కోర్ జావా జెఎన్‌టియు కాకినాడలో బీటెక్ విద్యార్థులకు రిఫరెన్స్ పుస్తకం, కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌పై ఎన్నో పుస్తకాలు కూడా రచించిన డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు పైథాన్‌పై పూర్తి పట్టు వచ్చే వరకు అభ్యాసం చేయాలన్నారు. వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అత్యాధునిక అంశాలపై వర్క్‌షాప్‌లను తరచూ నిర్వహిస్తామన్నారు. వీవీఐటీ సంయుక్త కార్యదర్శి శ్రీకృష్ణ మాట్లాడుతూ సాంకేతిక విద్య అభ్యాసం విద్యార్థులకు నిరంతరం నూతన సాంకేతిక పరిజ్ఞానాలను అధ్యయనం చేస్తూ ఉండాలని సూచించారు. డాక్టర్ ఆర్ నాగేశ్వరరావును కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న డాక్టర్ నాగేశ్వరరావు

వాతావరణం అనుకూలించక

సీఏ విద్యార్థిని మృతదేహానికి పోస్ట్‌మార్టం వాయిదా

గుంటూరు: అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సీఏ విద్యార్థిని పుచ్చకాయల నవీన (21) మృత దేహానికి శనివారం జరగాల్సిన పోస్ట్‌మార్టం వాయిదా పడింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా మృతదేహాన్ని వెలికి తీయడం ఇబ్బందిగా ఉండడంతో వాయిదా వేశారు. వాతావరణం అనుకూలిస్తే సోమవారం మృత దేహాన్ని వెలికి తీసి పోస్ట్‌మార్టం నిర్వహించాలని పోలీస్ అధికారులు నిర్ణయించారు. తుళ్లూరు మండల పరిధిలోని వడ్డమానుకు చెందిన పుచ్చకాయల శ్రీనివాసరావు కుమార్తె నవీన గుంటూరులోని బ్రాడీపేటలో హాస్టల్లో ఉంటూ సీఏ చదువుతోంది. నడుము నొప్పిగా ఉందనడంతో అమరావతి రోడ్డులోని ప్రశాంతి ఆసుపత్రిలో చేర్పించామని, కాంపౌండర్ ఇంజక్షన్ చేయడంతో సీరియస్ అయింది. దీనితో నగరంలోని రెండు ఆసుపత్రులకు తీసుకెళ్లినా లాభం లేకుండా పోయిందని, వైద్యుల నిర్లక్ష్యం వల్లే తన కుమార్తె గత నెల 27న మృతి చెందిందని తండ్రి శ్రీనివాసరావు అరండల్‌పేట స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా నవీన మృత దేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించాలని నిర్ణయించారు.


నవీన (పాత చిత్రం)

యానిమేషన్ శిక్షణతో ఉజ్వల భవిష్యత్

గుంటూరు(విద్య): యానిమేషన్‌లో శిక్షణ పొందితే ఇంజనీరింగ్ విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని డిజిక్వెస్ట్ (డిక్యూ) ఎంటర్‌టైన్‌మెంట్ కంపెనీ జనరల్ మేనేజర్ బి. నాగప్రసాద్ అన్నారు. చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాలలోని ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు శనివారం నిర్వహించిన యానిమేషన్ రంగంపై అవగాహన సదస్సులో ఆయన ప్రసంగిస్తూ యానిమేషన్ కోర్సు ఇంజనీరింగ్ రంగంలోని అన్ని బ్రాంచీలకు ఉపయోగపడుతుందన్నారు. సదస్సులో ప్రిన్సిపాల్ కొత్తపల్లి హరిబాబు, కళాశాల కార్యదర్శి రావెళ్ల వెంకటకృష్ణయ్య, డైరెక్టర్లు నిమ్మగడ్డ వెంకటరావు, గొట్టిపాటి బాల మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న నాగప్రసాద్

సీఏ విద్యార్థులకు మోటివేషన్ తరగతులు

పట్టుదల, కృషి, ఆసక్తి ఉన్నవారు ఏ రంగంలోనైనా రాణిస్తారని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీనాధాచారి తెలిపారు. బ్రాడీపేటలోని ప్రముఖ సీఏ విద్యాసంస్థ మాస్టర్ మైండ్స్ బాలాజీ క్యాంపస్‌లో సీఏ ఐపీసీసీ విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనాధాచారి మాట్లాడుతూ సీఏ కోర్సు పూర్తి చేసిన వారికి ప్రపంచ వ్యాప్తంగా అపారమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయన్నారు. ప్రతి విద్యార్థికి ఏకాగ్రత, క్రమశిక్షణ ఉండాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ మట్టుపల్లి మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న శ్రీనాధాచారి

శ్రీలంకలో సత్తాచాటిన రాధామాధవ విద్యార్థులు

గుంటూరు(సాంస్కృతికం): శ్రీలంకలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వం, శ్రీలంక ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 12, 13 తేదీల్లో నిర్వహించిన అంతర్జాతీయ నృత్య పోటీల్లో గుంటూరుకు చెందిన రాధామాధవ విద్యార్థులు సత్తా చాటారు. పోటీల్లో కృష్ణ తాండవం నృత్యాన్ని ప్రదర్శించి ప్రథమ బహుమతిని అందుకున్నారు. దీంతో పాటు లంబాడీ జానపద నృత్యానికి ప్రోత్సాహక బహుమతి లభించినట్లు సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నాట్యాచార్యులు ఎస్కే ఖలీల్ తెలిపారు. శనివారం అరండల్‌పేటలో జరిగిన అభినందన సభలో పలువురు కళాకారులు, కళా సంస్థలు, విద్యార్థుల తల్లిదండ్రులు,విజేతలకు అభినందనలు తెలిపారు.


శ్రీలంకలో బహుమతి పొందిన రాధామాధవ విద్యార్థినులు

నంద్యాల ఎన్నికపై జోరుగా బెట్టింగ్‌లు

అమరావతి: ఈ నెల 23న జరిగే నంద్యాల ఉప ఎన్నికకు తెలుగుదేశం, వైసీపీ పార్టీల అభ్యర్థుల గెలుపు, లభించే మెజార్టీలపై బెట్టింగ్‌లు ప్రారంభమయ్యాయి. రెండు రోజుల క్రితం వరకు గెలుపుపై పందెం కాసేందుకు సిద్ధపడిన పందెం రాయుళ్లు శనివారం తెలుగుదేశం అభ్యర్థి గెలిస్తే లక్ష రూపాయలు ఇచ్చేలా, వైసీపీ అభ్యర్థి గెలిస్తే లక్షన్నర రూపాయలు ఇచ్చేలా బేరాలు జరుగుతున్నాయి.

ఎన్నిక సమయం దగ్గరపడే కొద్దీ పందెం రాయుళ్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. దీనికి మధ్యవర్తిత్వం వహించే వారు లక్షకు ఐదువేల రూపాయల వరకు గెలుపొందిన వ్యక్తి నుంచి కమిషన్ తీసుకోనున్నారు.


అమ్మకానికి సిద్ధంగా ఉన్న గణనాధుని విగ్రహాలు

చిన్న వర్షానికే చిత్తడి

తాడికొండ: తాడికొండ గ్రామ పంచాయతీ గ్రామంలోని బడేపురం గ్రామ ప్రధాన రహదారి అధ్వానంగా ఉందని వైసీపీ మండల సేవాదళ్ అధ్యక్షుడు, ఎంపీటీసీ ఆళ్ల హనుమంతరావు తెలిపారు. చిన్నపాటి వర్షానికే నడవడానికి వీలులేకుండా రోడ్డు ఉందన్నారు. ఇటీవలే ఈ రోడ్డు ఆర్ అండ్ బీ పరిధిలోకి వచ్చిందన్నారు. ఈ రోడ్డు బడేపురం నుంచి నిడుముక్కల గ్రామం వరకు ప్రజలకు ఉపయోగపడే రోడ్డని గుర్తు చేశారు. గ్రామంలో ప్రధాన రహదారినే అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. అధికారులు స్పందించి ఈ రోడ్డును తారు రోడ్డుగా అభివృద్ధి చేయాలన్నారు.

సభా స్థలాన్ని పరిశీలించిన వైసీపీ నాయకులు

తాడికొండ: వైసీపీ తాడికొండ నియోజకవర్గ బూత్ కమిటీ సమావేశం ఈ నెల 22న జరుగుతుందని ఆ పార్టీ నాయకులు కత్తెర సురేష్ తెలిపారు. తాడికొండ బస్టాండ్ సమీపంలో సమావేశం జరిగే స్థలాన్ని శనివారం పరిశీలించారు. నియోజకవర్గంలోని 197 బూత్ కమిటీల సమావేశం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తియ్యగూర బ్రహ్మారెడ్డి (తాడికొండ), బత్తుల కిషోర్ (తుళ్లూరు), కందుల సిద్దయ్య (మేడికొండూరు), షేక్ హబీబుల్లా (ఫిరంగిపురం), అవుతు శ్రీనివాసరెడ్డి, తుమ్మల రామస్వామిరెడ్డి, మల్లంపాటి రాఘవరెడ్డి, ఉయ్యూరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెలుగు మహిళా సంఘాల సభ్యులకు
సత్వర బ్యాంక్ సేవలు అందేలా చూడాలి
డీఆర్‌డీఏ పీడీ హబీబ్‌బాషా

అమరావతి: వెలుగు మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకుల్లో సేవలు సత్వరం అందేలా ఏపీఎం, సీసీలు, సంఘాల ప్రతినిధులు శ్రద్ధ చూపాలని డీఆర్‌డీఏ పీడీ హబీబ్‌బాషా ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఆంధ్రా బ్యాంక్‌లో తమను రెండు గంటల పాటు కూర్చోబెట్టి సిబ్బంది నగదు డ్రా చేయకుండా విసిగిస్తున్నారని అమరావతికి చెందిన సంఘ సభ్యురాలు ఫిర్యాదు చేయడంతో శనివారం ఆయన అమరావతి వెలుగు కార్యాలయం చేరుకుని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నిరక్షరాస్యులకు కూడా బ్యాంకులలో ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. వెలుగు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనరిక్ మందుల దుకాణం, హోల్ సేల్ నిత్యావసర సరుకుల అమ్మకాల పట్ల ప్రజలలో అవగాహన పెంచాలని ఆదేశించారు.

కార్యక్రమంలో ఏపీఎం రమాదేవి, సీసీలు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్స్ సంక్షేమానికి సహకారం అందిస్తా
ఎమ్మీవో రాజగోపాల్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మీవో రాజగోపాల్

అమరావతి: మండల పరిధిలోని ఫొటోగ్రాఫర్స్ సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మీవో రాజగోపాల్ అన్నారు. శనివారం ఫొటో గ్రాఫర్స్ 178వ అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక పాండురంగ స్వామి ఆలయ ప్రాంగణంలో వేడుకలు జరిగాయి. కార్యక్రమానికి ఎమ్మీవో రాజగోపాల్, ఎస్ఐ నరసింహారావులు ముఖ్యఅతిథిగా పాల్గొని కెమెరాను కనుగొన్న లూయిస్ డాగ్యురీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ ఫొటోలు పోలీసు శాఖకు ఎంతో కీలకమన్నారు. అనంతరం సంఘ సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో మండల ఫొటోగ్రాఫర్స్ సంఘ నాయకులు కె శ్రీనివాసరావు, షేక్ మస్తాన్‌వలీ, కె నాగరాజుకుమార్, పి శౌరి, పాండురంగ ప్రసాద్‌లతో పాటు పెదకూరపాడు, క్రోసూరు మండల ఫొటో గ్రాఫర్స్ సంఘ నాయకులు పాల్గొన్నారు.


సర్పంచ్ ఖాశింబికి వినతిపత్రం అందజేస్తున్న లింగారెడ్డి, దినేష్‌రెడ్డి

నంబూరు చెరువు చుట్టు ట్రాక్ పనులు నిలిపివేయాలి

పెదకాకాని: నంబూరు గ్రామం మధ్యలోని చెరువు చుట్టూ జరుగుతున్న వాకింగ్ ట్రాక్ పనులను నిలిపివేయాలని సమాచార హక్కు చట్టం సాధన సమితి అధ్యక్షుడు దినేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు తియ్యగూర లింగారెడ్డిలు కోరారు. శనివారం పాలక మండలి సమావేశం అనంతరం వీరు సర్పంచ్ ఖాశింబీని కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. పంచాయతీ కార్యాలయాన్ని తరలించవద్దని, బీజేఎం వద్ద ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని కోరారు. అదేవిధంగా నంబూరుకు చెందిన డాటెడ్ ల్యాండ్స్ రెగ్యులరైజ్ చేయాలని తీర్మానం చేయడం సరైన పద్ధతి కాదన్నారు.

21 పాఠశాలలకు స్వచ్ఛ భారత్ కిట్లు

తుళ్లూరు: స్వచ్ఛ భారత్ కార్యక్రమం కింద మండలంలోని 21 పాఠశాలలను గుర్తించారు. పరిశుభ్రంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపి పదివేల విలువ కలిగిన పరికరాలు, బుక్‌ల కిట్‌లను శనివారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. మన రాష్ట్రంలో 9 జిల్లాలోని స్వచ్ఛ భారత్ కింద ఎంపిక చేసిన వెయ్యి పాఠశాలలకు ఈ కిట్లను అందజేస్తున్నట్లు తుళ్లూరు, తాడేపల్లి, అమరావతి స్వచ్ఛ భారత్ కో ఆర్డినేటర్ పి.పుల్లయ్య తెలిపారు. డెటాల్ బనేగా స్వచ్ఛ ఇండియా కలెక్టివ్ గుడ్ ఫౌండేషన్ సౌజన్యంతో, ఏజీఎస్ (అకాడమీ ఆఫ్ గాంధియన్ స్టడీస్) ఆధ్వర్యంలో హైజిన్ ఎడ్యుకేషన్ గుర్తించబడిన మండలంలో స్వచ్ఛ భారత్ కింద ఈ కిట్లను అందజేసి, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పుల్లయ్య తెలిపారు. పాఠశాలల నుంచే పరిశుభ్రత రావాలని అందుకు కిట్లు ఎంతగానో దోహదపడతాయని ఎంపీపీ పద్మలత పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ అంటే పై పైన శుభ్రత కాదన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు కూడా శుభ్రంగా ఉండాలన్నారు. అందుకు స్వచ్ఛాంధ్రప్రదేశ్, స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఎంఈవో కోటేశ్వరరావు, జన విజ్ఞాన వేదిక సభ్యులు వల్లభాపుర ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

రుణమేళాకు విశేష స్పందన

తాడికొండ: తాడికొండ మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి క్రెడిట్ క్యాంప్ జరిగింది. 2017-18 సంవత్సరానికి గాను మండల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, కాపు అభ్యర్థులకు బ్యాంకుల వారు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండల పరిధిలోని గ్రామాల్లో ఎస్సీ కార్పొరేషన్‌కు 374 మంది దరఖాస్తు చేసుకోగా 149 మంది హాజరయ్యారు. ఎస్టీలు 80 మందికి గాను 15 మంది, బీసీలు 242 మందికి గాను 106 మంది, కాపు కార్పొరేషన్‌కు 147 మందికి గాను 43 మంది మైనార్టీకు సంబంధించి 287 మందికి గాను 49 మంది హాజరయ్యారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు రుణాలు మంజూరు చేస్తామని బ్యాంకర్లు తెలిపారు. మండల పరిధిలోని ఆంధ్రాబ్యాంక్, స్టేట్ బ్యాంక్, విజయ బ్యాంక్ ల వారు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ రిజ్వానా, ఎంపిడివో దొప్పలపూడి నరేంద్ర, తాడికొండ సర్పంచ్ నవీన్‌కుమార్, బ్యాంక్ మేనజర్లు పాల్గొన్నారు.

తుళ్లూరులో...

తుళ్లూరు: రుణ అభ్యర్థుల ఎంపిక కార్యక్రమం రెండవ రోజు మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగింది. శనివారం వెంకటపాలెం, మందడం, ఐనవోలు, తుళ్లూరు, దొండపాడు, బోరుపాలెం, హరిశ్చంద్రపురం, అబ్బరాజుపాలెం, నేలపాడు గ్రామాలకు చెందిన రుణ లబ్దిదారుల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. 2017-18 గాను మండలం మొత్తం మీద 1399 మంది రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. శుక్ర, శనివారాల్లో వారందరికీ బ్యాంకర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో బ్యాంకుల మేనేజర్లు, ఎంపీడీవో మోహన్‌రావు, ఈవోపీఆర్డీ నాగేశ్వరావు పాల్గొన్నారు. కొందరు ఆన్‌లైన్ నమోదు కాకుండా రావటంతో వారి అప్లికేషన్లు అధికారులు తిరస్కరించారు. ఆన్‌లైన్‌లో ఎప్పుడు దరఖాస్తు చేసుకోవాలో తెలియలేదని, మరలా రుణ మేళా ఎప్పుడు ప్రకటిస్తారోనని వారు వాపోతున్నారు.

పలకలూరు రోడ్డులో వ్యభిచార గృహంపై దాడి

గుంటూరు: స్థానిక పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలకలూరు రోడ్డులో వ్యభిచార గృహంపై పోలీసులు దాడి చేశారు. గోరంట్ల లక్ష్మీ అనే మహిళ ఇల్లు అద్దెకు తీసుకుని వ్యభిచారం నిర్వహిస్తోంది. విశాఖపట్నంకు చెందిన ఓ యువతి, పాత గుంటూరుకు చెందిన కొత్తమాసు సుధీర్ వ్యభిచారానికి పాల్పడుతుండగా పోలీసులు అరెస్ట్ చేశారు.

లక్ష్మీ, సుధీర్‌లను అరెస్ట్ చేసి పట్టుబడిన యువతిని హోంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

రైతులకు కౌలు కార్డుల పంపిణీ

తాడికొండ: రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం శనివారం పంచాయతీ కార్యాలయంలో జరిగింది. కార్యక్రమానికి తహసీల్దార్ అనిల్‌కుమార్ అధ్యక్షత వహించారు. భూసమస్యల పరిష్కారం కోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు ఏడు అర్జీలు అధికారులకు అందజేశారు. కౌలు రైతు కోసం 2 అర్జీలు, అడంగల్ సవరణ కోసం ఒకటి, భూమి సర్వేచేయడానికి ఒకటి, చుక్కల భూమి పరిష్కారానికి ఒకటి, ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఇంటిని తమకే ఇవ్వాలని ఒక అర్జీ ఇతరములు ఒకటి వచ్చాయి. గ్రామంలో 15 మంది కౌలు రైతులకు కౌలుదారు కార్డులను అందజేశారు.

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోకల శ్రీలత, ఉప సర్పంచ్ జెట్టి బ్రహ్మానాయుడు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు, సర్వేయర్ శ్రీనివాసరావు, వీఆర్వో తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.


కౌలురైతు కార్డులను అందజేస్తున్న తహసీల్దార్ అనిల్‌కుమార్, సర్పంచ్ శ్రీలత

వైభవంగా వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ

పెదకాకాని: వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. ఆటోనగర్ బైపాస్ వద్ద గల గణేష్ సాయి మందిరం ప్రాంగణంలో నూతనంగా వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠను శనివారం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠను వైభవంగా జరిపించారు. కొప్పురావూరు, నంబూరు, పెదకాకాని, వెనిగండ్ల, ఆటోనగర్, గుంటూరు, తక్కెళ్ళపాడుకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారి అన్న సంతర్పణలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త బండారు సుబ్బారావు దంపతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెండ్యాల బుల్లెబ్బాయి దంపతులు పూజా మహోత్సవాలను జరిపించారు.


ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

సినిమా గైడ్

వీఎం (తాడికొండ) నేనే రాజు, నేనే మంత్రి
సంధ్య (అమరావతి) జయజానకినాయక
ఆనందమహల్ (లేమల్లె) లై

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, హోటల్, క్యాటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

51 మండలాల్లో 5.1 మిల్లీ మీటర్ల వర్షపాతం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లాలో శనివారం ఉదయం 8 గంటల వరకు 51 మండలాల్లో 5.1 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. అమరావతి మండలంలో అధికంగా 36.4 మిల్లీ మీటర్ల చొప్పున వర్షపాతం నమోదు కాగా తక్కువగా రేపల్లె, వెల్దుర్తి మండలాల్లో 0.2 మిల్లీమీటర్ చొప్పున వర్షం కురిసింది. నెలాఖరు వరకు జిల్లాలో 152 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాలి. ఈ నెల 19 తేదీ ఉదయం 8 గంటల వరకు 97.3 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 113.4 మిల్లీమీటర్లు కురిసి 16 శాతం ఎక్కువగా ఉంది. జిల్లాలో తుళ్లూరు, తాడేపల్లి, దుగ్గిరాల, తాడికొండ, కారంపూడి, కాకుమాను, పెదకూరపాడు, భట్టిప్రోలు, వట్టిచెరుకూరు, గుంటూరు, మాచవరం, పొన్నూరు, నూజెండ్ల, ప్రత్తిపాడు మండలాల్లో వర్షపాతం తక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో అధికంగా శావల్యాపురం మండలంలో 126 శాతం వర్షపాతం నమోదైంది.

విజ్ఞానాన్ని సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలి



మోహనరావును సత్కరిస్తున్న డీన్ మధుసూధనరావు తదితరులు

గుంటూరు(విద్య): విద్యార్థులు విజ్ఞాన్ని సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలని హైదరాబాదు సీసీఎంబీ (సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ) డైరెక్టర్ సీహెచ్ మోహనరావు అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో 'అడ్వాన్స్ కెమికల్ మెటీరియల్స్ అండ్ ప్రాసెస్ ఫర్ టెక్నాలాజికల్ అప్లికేషన్' అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. మనదేశ శాస్త్రవేత్త సీవీ రామన్ అప్పట్లో రూ.250 ఖర్చుతో స్పెక్ట్రోమీటర్‌ను రూపొందించారని తెలిపారు. అయితే మనం దీనిని సమర్ధవంతంగాఉపయోగించుకోవడం లేదన్నారు. ఇదే సాంకేతిక పరిజ్ఞానాన్ని అమెరికాలోని విమానాశ్రాయాల్లో తనిఖీల కోసం విస్తృతంగా ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ రఘునాథన్ పాల్గొన్నారు.

ఉన్నత చదువులే విజేతలుగా నిలుపుతాయి

గుంటూరు(విద్య): ఉన్నత చదువులే యువతను విజేతలుగా నిలుపుతాయని విజ్ఞాన్ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ కేవీ కృష్ణకిషోర్ అన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ వర్సిటీ ఐటీ విభాగం విద్యార్థులు శనివారం వేజండ్లలోని జడ్పీ స్కూల్ విద్యార్థులకు ఉన్నత చదువులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బస్సు యాత్రను కృష్ణకిషోర్ ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అపారమైన అవకాశాలు ఉంటాయని వాటిని వారు అందిపుచ్చుకోవాలన్నారు. ఇందుకు ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు చేయూత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఐటీ విభాగం ఎన్ఎస్ఎస్ కన్వీనర్ ఎస్ సురేష్‌బాబు, వర్సిటీ ఎన్ఎస్ఎస్ సమన్వకర్తడి సురేష్‌బాబు,, వేజండ్ల జడ్పీ స్కూల్ హెచ్ఎం టీవీ సుబ్బారావు పాల్గొన్నారు.

కాపు విద్యార్థులకు ఉచిత శిక్షణ

గుంటూరు(విద్య): ఆంధ్రప్రదేశ్ కాపు కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ కాపు విద్యార్థులకు, యువతకు బ్యాంకు, గ్రూపు పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆదిత్య కాంపిటీషన్స్ డైరెక్టర్ కామిశెట్టి ప్రణయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు కుల, ఆదాయ, రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, ఇతర విద్యార్హతల సర్టిఫికెట్లుతో సంప్రదించాలని సూచించారు. పూర్తి వివరాలకు బ్రాడీపేట 2/1లోని ఆదిత్య కాంపిటిషన్స్‌లో(9849003166) సంప్రదించాలని పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి

బ్రాయిలర్ బర్డ్	94.00,102.00,113.00
చికెన్ విత్ స్కిన్	182.00
చికెన్ స్కిన్‌లెస్	192.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	88.00
రిటైల్ లైవ్	103.00
విత్‌స్కిన్	144.00
స్కిన్‌లెస్	170.00

జిల్లాలో నేటి వాతావరణం

గుంటూరు : జిల్లాలో ఆదివారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 30 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 25 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 29-25, తెనాలి 30-25, మాచర్ల 29-24, బాపట్ల 31-26, నరసరావుపేట 30-24 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు : స్థానిక ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి ఆదివారం రాత్రి బయలుదేరు దూర ప్రాంత సర్వీసుల సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం 9959061597కు సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00 - గుంటూరు - కేపీహెచ్‌బీ - గరుడ (ఏసీ) - 19, రాత్రి 10.50 - గుంటూరు - కేపీహెచ్‌బీ - అమరావతి (ఏసీ)- 14, రాత్రి 10.15 - గుంటూరు - కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ) - 8, రాత్రి 9.45 - గుంటూరు - కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ) - 26 రాత్రి 8.30 - గుంటూరు - చెన్నై- సూపర్‌లగ్జరీ - 0 అని ఆర్ఎం తెలిపారు.

సాగర్‌లో 500.30 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ నీటి మట్టం శనివారం నాటికి 500.30 అడుగులుంది. ఇది 115.78 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 600 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 865 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 865 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం 780.50 అడుగులుంది. ఇది 20.55 టీఎంసీలకు సమానం.

సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 4.76 టీఎంసీల నీరు నిల్వ వున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శేషారెడ్డి తెలిపారు. దిగువకు నీటి విడుదలను నిలిపివేశామన్నారు.

పులిచింతలలో 3.61 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో శనివారం 3.61 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ జీవీవీ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఎగువ నుంచి 965 క్యూసెక్కులనీరు పులిచింతలకు చేరుతుందన్నారు. పులిచింతల వద్ద స్లూయిజ్‌లను మూసివేసి దిగువకృష్ణకు నీటిని నిలిపివేశామన్నారు.

పశ్చిమ డెల్టాకు 4,513 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల : కృష్ణాపశ్చిమడెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 4513 క్యూసెక్కుల నీరు శనివారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద ప్రస్తుతం 10.7 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్ డివిజన్ నుంచి హైలెవెల్ చానల్‌కు 160 క్యూసెక్కుల నీరు, తూర్పుకాల్వకు 396 క్యూసెక్కుల నీరు, పశ్చిమ కాల్వకు 201 క్యూసెక్కుల నీరు, నిజాంపట్నం కాల్వకు 360 క్యూసెక్కుల నీరు, రేపల్లె కాల్వకు 962 క్యూసెక్కుల నీరు, కొమ్మమూరు కాల్వకు 1410 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

మోకీళ్ల మార్పిడిలో డాక్టర్ శివయ్య సహకారం ఎనలేనిది

జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజునాయుడు



మంత్రి కామినేనిని సత్కరిస్తున్న రాజానాయుడు, శివయ్య

గుంటూరు: గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో ఇటీవల 11 ఉచిత మోకీళ్ల మార్పిడి చికిత్సలు జరిగాయని, ఇందులో ఎంతో క్లిష్టమైన ఆపరేషన్‌లకు శ్రీరామచంద్ర జాయింట్ రీప్లేస్‌మెంట్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ పోట్లు శివయ్య సాంకేతిక సహకారం అందించారని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజునాయుడు అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆసుపత్రిలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి కామినేని శ్రీనివాస్, డాక్టర్ రాజునాయుడు, ఆర్థో విభాగాధిపతి డాక్టర్ వరప్రసాద్‌లు శివయ్యను అభినందించారు. డాక్టర్ పోట్లు శివయ్య గుంటూరు మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్, ఎంఎస్ చేసి సింగపూర్‌లో జాయింట్ రీప్లేస్‌మెంట్‌లో ఫెలోషిప్ చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శివయ్య మాట్లాడుతూ డాక్టర్ వరప్రసాద్ ద్వారా తన విజ్ఞానాన్ని విద్యార్థులకు పంచడం సంతోషంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థిగా జనరల్ హాస్పటల్లో పేదలకు సేవచేయడం ద్వారా కళాశాల రుణం కొంత వరకైనా తీర్చుకున్నందుకు గర్వంగా ఉందన్నారు. తన సేవలను ఇలానే కొనసాగిస్తానని ఆయన తెలిపారు.

26న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెనాలి రాక

● ఏర్పాట్లపై కలెక్టర్, రూరల్ ఎస్పీ పరిశీలన

తెనాలి రూరల్ : జిల్లా కలెక్టర్ కోన శశిధర్, రూరల్ జిల్లా ఎస్పీ వెంకట అప్పలనాయుడు తదితరులు శనివారం తెనాలి విచ్చేశారు. ఈ నెల 26న స్థానిక ఉడాకాలనీలోని చావాస్ గ్రాండ్ కల్యాణ మండపంలో జరుగనున్న మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలపాటి వెంకట్రామయ్య జ్ఞాపకార్థం ఆయన మనుమరాలు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోగినేని ఉమ ఏర్పాటుచేసిన పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రొటోకాల్‌లో భాగంగా ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఏర్పాటుచేయాల్సిన హెలిప్యాడ్, ఇతర సెక్యూరిటీ ఏర్పాట్లపై ఆర్డీవో జి.నరసింహులు, డీఎస్పీ రమణమూర్తితో చర్చించారు. హెలిప్యాడ్ ఏర్పాటు కోసం మార్కెట్ యార్డు, స్టేడియం, పట్టణంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. మూడు హెలికాప్టర్లు రానున్నందున పెద్ద ఖాళీ స్థలం కోసం మున్సిపల్ కమిషనర్ కె.శకుంతల తదితరులు కలిసి పరిశీలించారు. స్టేడియం ప్రాంతంలో విద్యుత్ వైర్లు ఉన్నందున హెలిప్యాడ్‌కు అనుకూలంగా ఉండదని భావిస్తున్నట్లు సమాచారం.



మార్కెట్ యార్డులో హెలిప్యాడ్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శశిధర్, రూరల్ జిల్లా ఎస్పీ అప్పలనాయుడు, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే గోగినేని ఉమ, ఆర్డీవో నరసింహులు, కమిషనర్ శకుంతల

ప్రభుత్వ వైద్యశాలలో నిర్మాణం జరుగుతున్న తల్లి, బిడ్డల వైద్యశాలను పరిశీలించారు. పనులు ఎంతవరకు పూర్తయిందీ సూపరింటెండెంట్ డాక్టర్ సనత్‌కుమారితో చర్చించారు. పనులు పూర్తయితే స్థానిక ఎమ్మెల్యే తదితరులతో చర్చించి అదేరోజు ప్రారంభించే ఏర్పాట్లపై ఆలోచన చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా వైద్యశాలలోని శవాగారంలో శీతలీకరణ బాక్సులు లేవని, దీంతో దుర్గంధం వెదజల్లడంతోపాటు అపరిశుభ్రంగా మారిపోయిందని ఓ విలేకరి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఆయన వైద్యశాల అభివృద్ధి కమిటీ నిధులతో వెంటనే ఏర్పాటుచేయాల న్నారు. అనంతరం కలెక్టర్ విలేకరు లతో మాట్లాడుతూ, ఉపరాష్ట్రపతి ప ర్యటన తమకు ఇంకా అధికారికంగా సమాచారం అందలేదన్నారు. నిర్వాహకులు ద్వారా తెలిసిన సమాచారాన్ని బట్టి ముందస్తుగా పరిశీ లనకు వచ్చినట్లు అధికారిక ప్రకటన అనంతరం మరోసారి ఏర్పాట్ల పరిశీలనకు రానున్నట్లు తెలిపారు. హెలిప్యాడ్ ఏర్పాట్లపై, సభ జరిగే హాలు ను పరిశీలించినట్లు తెలిపారు. పార్కింగ్ ఏర్పాట్లపై స్థానిక డీఎస్పీతో చర్చించినట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గోగినేని ఉమ, తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, విద్యుత్ శాఖ డీఈ ము రళీకృష్ణ, ఏడీఈ విశ్వేశ్వరప్రసాద్, ఆర్అండ్‌బీ ఈఈ పకీర్‌బాబు, సీఐలు బి.శ్రీనివాసరావు, అశోక్‌కుమార్, కళ్యాణ్‌రాజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న యడ్లపాటి రఘునాథబాబు

28న బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా పర్యటన

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథబాబు

తెనాలి అర్బన్ : బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఈ నెల 28 నుంచి 30వరకు విజయవాడలో పర్యటించనున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యడ్లపాటి రఘునాథబాబు చెప్పారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం విలేకర్లతో మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా విజయవాడ వస్తున్నట్లు చెప్పారు. బీసీ కమిషన్‌కు చట్టబద్దత కల్పించేందుకు బీసీ నాయకులతో సమావేశం అవుతారని, మేధావులతో, పార్టీ పధాదికారులతో విడివిడిగా సమావేశం నిర్వహించి పార్టీ పటిష్టతపై దృష్టి సారిస్తారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో పార్టీని అన్ని రాష్ట్రాలలో గెలిపించే దిశగా ప్రధాని మోదీతో కలిసి వివిధ పథకాలు రచిస్తున్నారని తెలిపారు. బూత్ కమి టీల పని తీరును కూడా ఈ సందర్భంగా పరిశీలించి సూచనలు చేస్తారని అన్నారు. కాట్రగడ్డ విజయ్‌కుమార్, యోగానందకిషోర్, తోటకూర కోటేశ్వరరావు, రవీంద్ర, శంకరరావు, జార్జి, రవి, సూర్యనారాయణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

SUNDAY CLASSIFIEDS

ANDHRA JYOTHI ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

➼ **గుంటూరు శ్యామలానగర్** డాక్టర్ గారి ఇంట్లో పనిచేయడానికి డ్రైవర్, వాచ్‌మెన్, పనిమనిషి కావలెను. వసతి కల్పించబడును. సంప్రః 8309811190, 7396524890
SJAA-406

➼ **శ్రీరామ్ సిటీ** యూనియన్ ఫైనాన్స్(లి) తెనాలి బ్రాంచి నందు పనిచేయుటకు యువతీ / యువకులు కావలెను. 27సం॥లోపు Q: డిగ్రీ, S: 12 వేలు. TA+DA+అలవెన్స్‌లు. ఇంటర్వ్యూలు జరుగుచున్నవి. ఫోన్ : 9000883264
AJG-400426

➼ **తెనాలిలోని ప్రముఖ** దంత వైద్యశాల నందు పని చేయుటకు లేడీ హెల్పర్స్, లేడీ రిసెప్షనిస్ట్ మరియు నర్సులు కావలెను. సెల్ : 9502441556, 08644-220669
AJG-400425

➼ **గుంటూరులోని బార్ & వైన్స్‌ల** నందు పనిచేయుటకు వెయిటర్‌లు, లిక్కర్ బాయ్స్, కంప్యూటర్ ఆపరేటర్‌లు, క్లీనర్స్ కావలెను. వసతి + భోజనం సదుపాయం కలదు. సంప్రః 7032784260.
AJG-400278

➼ **ప్రముఖ వస్త్ర దుకాణం** నందు పనిచేయుటకు అనుభవం గల సేల్స్‌మెన్స్, హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. అశోక్‌నగర్ 4వ లైన్, లక్ష్మీపురం, గుంటూరు. ఫోన్ : 9885513844
AJG-400488

➼ **గుంటూరు వారికి** అవకాశాలు ! ఇండియాలో 2000 మందికి పైగా సంవత్సరానికి 10 లక్షలు సంపాదిస్తున్న మా U.S.A కంపెనీ నందు P/T, F/T అవకాశాలు. Qul : Degree, B.Tech, MBA, MCA, Employees. Ph : 8885864844, 8143888150
AJG-400663

➼ **తెనాలి చెంచుపేట** శ్రీవెంకటేశ్వర HP GAS ఏజెన్సీ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, ఆఫీస్ స్టాఫ్ వెంటనే కావలెను. సెల్ : 9849381114
AJG-400404

➼ **HYD, మాదాపూర్ లో ఉన్న** FGEC కంపెనీ నందు డిగ్రీ, బిటెక్, బి.ఫార్మసి పూర్తిచేసిన వారికి లైఫ్‌టైం అవకాశాలు కలవు. సెల్: 9700521522, 7396140281
AJG-400478

➼ **Medical Laboratory** గుంటూరులో పని చేయుటకు Blood Sample Collection కొరకు M/F కావలెను. Age : Below 25 yrs. సంప్రః 9247407709, 9392227979
AJG-400652

➼ **పూర్ణ లేడీస్ టైలర్స్** : గుంటూరు, బృందావన్‌గార్డెన్స్ మెయిన్‌రోడ్ ప్రక్కన గల మా షాపు నందు పనిచేయుటకు నైపుణ్యం గల కట్టింగ్ మాస్టర్స్ (15000-20,000), స్టిచ్చింగ్ వర్కర్స్ (12,000-15,000), హెల్పర్స్ అర్జంటుగా కావలెను. సంప్రః 9951187275, 7386009593
AJG-387973

➼ **గుంటూరులో** అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ మరియు ఇంటి పనులకు 30సం॥లోపు డిగ్రీ చదివిన ఆడ/మగ సూపర్‌వైజర్/ వాచ్‌మెన్ కావలెను. జీతం : 6,000/-. ఫోన్ : 8106195430
AJG-387777

➼ **BKMN AQUA GROUP** కు వ్యవసాయం, రొయ్యల చెరువుల ఉత్పత్తులు అమ్మకాలు చేయుటకు కమిషన్ ఏజెంటులుగా పనిచేయుటకు చురుకైన యువతీ, యువకులు కావలెను. సంప్ర. సెల్ : 90105 88555
AJB-375900

➼ **Wanted freshers** ITI electronics for service inter & Degree candidates for Marketing Contact Supreme Technologies G.T.Road, Guntur. Ph : 9849634342
AJG-387951

➼ **గుంటూరు ఫిజియోథెరపి** కాలేజి నందు ఫ్యాకల్టీ (MPT) ఆయా, వంట, & కంప్యూటర్ ఆపరేటర్ (డి.టి.పి., తెలుగు, ఇంగ్లీష్) పోస్టులకు మహిళలు కావలెను. ఫోన్ : 8712100333, 8977365999
AJG-387820

➼ **గుంటూరులోని ప్రముఖ** సంస్థ నందు పనిచేయుటకు గృహిణులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ మరియు యువతీ యువకులు కావలెను. జీతం : 15000 నుండి 25000. సంప్రః 8801545629, 8121798117, 9110599854
SAAA-221

➼ **APSP(R) సంస్థ కంపెనీలో** కొత్త ఆఫీస్‌ల్లో గుంటూర్, తెనాలి, మాచర్ల, రేపల్లె, NS పేట, సత్తెనపల్లి మండలాల్లో TM,AM,BM గా జాబ్ చేయుటకు 7-డిగ్రీ, ITI P/F 18-24 సం॥లోపు యువకులు కావలెను. నోఫీ, రూంఫ్రీ. సంప్ర: 8074005538, 9676126200
AJW-5948

➼ **ఇంట్లో ఉండి** వంట పని చేయుటకు ఏ బాదర బంది లేని 35 సంవత్సరాల లోపు లేడీ కావలెను. సంప్రదించండి. సెల్ : 83414 65569
AJB-398651

➼ **కృష్ణా, గుంటూరు,** ప్రకాశం జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు 'లేడి సేల్స్ మేనేజర్స్' కావలెను. Age: 18-35 yrs, (P/F టైం), మంచి జీతం, వాహన సదుపాయం కలదు. Espionage Technologies సంప్రదించండి. సెల్ : 0866-6624959, 9246292679
AJB-450

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

మూడు నెలలైనా ..

ముడిపడలేదు !

● టీడీపీ నగర, యువత కమిటీల ప్రకటన ఎప్పటికో?

● రాష్ట్ర కమిటీ దృష్టి సారించాలని కోరుతున్న కేడర్

గుంటూరు, ఆంధ్రజ్యోతి: ఇన్‌చార్జ్ మంత్రి ఇప్పటికి మూడు దఫాలు జిల్లా కేంద్రానికి వచ్చి స్థానిక నాయకులతో తెలుగుదేశం పార్టీ అర్బన్, యువత కమిటీల నియామకంపై జిల్లా నాయకత్వానికి ఆదేశాలిచ్చారు. ఆయన వచ్చిన ప్రతీసారి వారం వ్యవధిలో కమిటీలు ప్రకటించే స్తామనడం, ఆ తర్వాత మరిచిపోవడం సర్వసాధారణంగా మారిపోయింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహానాడు ఏటా మే నెల చివరి వారంలో జరుగుతుంది. ఆ లోపే జిల్లాలో అన్ని స్థాయిల్లో పార్టీ కమిటీల కూర్పు పూర్తి అయి రాష్ట్ర నాయకత్వం ఆమోదం కూడా తీసుకోవాలి. అయితే ఈ ఏడాది రాష్ట్ర మహానాడు తేదీకి ముందు ఒక్క జిల్లా అధ్యక్షుడు ఎన్నికను మాత్రమే పూర్తి చేశారు. మహానాడు తర్వాత జిల్లా కమిటీని ప్రకటించారు. నాయకుల నుంచి ఒత్తిళ్లు రావడంతో తొలుత ప్రకటించిన కమిటీలో ఎంతమందికి అయితే చోటు కల్పించారో అంతకంటే ఎక్కువమందికి రెండో జాబితాలో కల్పించారు. రాష్ట్ర కమిటీ ఆమోదంతోనే కమిటీని విస్తరించామని చెప్పారు. అయితే దీనిపై కొంతమంది నాయకులు అసంతృప్తికి లోనయ్యారు.

ఇదిలావుంటే తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడి ఎన్నిక విషయంలో నెలా 15 రోజుల క్రితమే సుదీర్ఘంగా చర్చలు జరిపారు. సీనియర్ నాయకుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో పాటు మరికొందరు బోనబోయిన శ్రీనివాస్‌యాదవ్‌నే కొనసాగించాలని గట్టిగా కోరారు. తెలుగు యువత జిల్లా అధ్యక్షుడిగా మల్లినే కొనసాగించాలని ఇన్‌చార్జ్ మంత్రికి స్పష్టం చేశారు. అయితే అర్బన్ అధ్యక్షుడి విషయంలో నగర నాయకులు విభేదించారు. పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, తూర్పు ఇన్‌చార్జ్ మద్దాళి గిరిధర్, ఎంపీ గల్లా జయదేవ్ తదితరులు కాపు సామాజికవర్గానికి చెందిన నాయకుడు చందూ సాంబశివరావు పేరును సిఫార్సు చేశారు. ఇందుకు ఇన్‌చార్జ్ మంత్రి కూడా ఆమోదం తెలిపారని జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు ప్రకటించారు. అయితే ఏ కారణం చేతనో నేటికీ అధికారికంగా నగర అధ్యక్షుడిని ప్రకటించలేదు. బోనబోయినకు రాష్ట్ర కమిటీలో పదవి ఇచ్చిన తర్వాతనే నగర అధ్యక్షుడిని, కార్యవర్గాన్ని ప్రకటించవచ్చన్న చర్చ పార్టీవర్గాల్లో జరుగుతోన్నది. మరోవైపు తెలుగుయువత జిల్లా అధ్యక్ష పదవి విషయంలోనూ ఇదే తంతు కొనసాగుతోన్నది. మల్లిని తిరిగి అధ్యక్షుడుగా ప్రకటించబోయే సమయంలో పార్టీలో ఒక సీనియర్ నాయకుడు అభ్యంతరం పెట్టడంతో దానిని నిలిపేశారు. జిల్లా స్థాయిలో ఈ రెండు పదవులపై ఏకాభిప్రాయం వ్యక్తం కావడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర కమిటీ చొరవ తీసుకొని అర్బన్, యువత పదవుల విషయంలో తుది నిర్ణయం తీసుకోకపోతే క్యాడర్ మరింత నిరాశ, నిస్పృహలకు గురయ్యే ప్రమాదం లేకపోలేదు.

ఎల్‌టీ అప్రెంటిస్‌షిప్‌కు అనూహ్య స్పందన

గుంటూరు (మెడికల్): ప్రభుత్వ సమగ్రాస్పత్రిలో కొత్తగా ప్రారంభించిన ల్యాబ్ టెక్నీషియన్ అప్రంటిస్‌షిప్ ఏడాది శిక్షణ కోర్సుకు అభ్యర్థుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. పెద్ద సంఖ్యలో డీఎల్‌టీ, బీఎస్సీ ఎంఎల్‌టీ, ఇతర ల్యాబ్ టెక్నిషియన్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు శిక్షణ పొందేందుకు దరఖాస్తు చేసుకుంటున్నారు. ఈ విధానం వల్ల ప్రభుత్వాస్పత్రిలోని బయోకెమిస్ట్రీ, పెథాలజీ, మైక్రోబయాలజీ, బ్లడ్ బ్యాంకులో పూర్తి స్థాయిలో విధులు నిర్వహించి విలువైన అనుభవం పొందే అవకాశం, ఉద్యోగాల సాధన విద్యార్థులకు లభిస్తుందని సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయడు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం పర్యవేక్షించేందుకు మైక్రోయబయాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రశాంతిని ఇన్‌చార్జ్‌గా నియమించారు ల్యాబ్ టెక్నీషియన్ అప్రెంటిస్‌షిప్ శిక్షణ పొందదలచిన విద్యార్థులు ఆసుపత్రి అభివృద్ధి సంఘానికి రూ.వెయ్యి ఫీజు చెల్లించి ఆ రసీదును, దరఖాస్తును కలిపి అందజేయాలి. ఈ విధానం ఫిజియోథెరపీ, రేడియాలజీ, ఇతర విభాగాలకు కూడా వర్తింపజేయాలని అధికారులు యోచిస్తున్నారు. దీనిపై త్వరలో జరిగే ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి సంఘం (హెచ్‌డీఎస్) సమావేశంలో చర్చించాలని సూపరింటెండెంట్ డాక్టర్ రాజునాయుడు నిర్ణయించారు.

వృద్ధ దంపతుల ఆత్మహత్య



మృతులు రమేష్‌బాబు, ఉమాదేవి (పాత చిత్రం)

తెనాలిక్రైం: పురుగు మందు తాగి వృద్ధ దంపతులు ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం తెనాలి రూరల్ మండలం కంచర్ల పాలెంలో చోటు చేసుకుంది. తాలూకా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కంచర్ల పాలెం గ్రామానికి చెందిన గాలి రమేష్‌బాబు (65), ఉమాదేవి (55) దంపతులు పురుగు మందు తాగి శనివారం తెల్లవారుజామున ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఉదయం పది గంటలకు గ్రామానికి చెందిన పని మనిషి వారి ఇంటికి వచ్చి తలుపు తీయగా దంపతులిద్దరూ విగతజీవులై పడి ఉన్నారు. ఒక్కసారిగా ఉలిక్కి పడిన పని మనిషి ఇరుగు పొరుగువారికి విషయం చెప్పడంతో గ్రామస్థులు పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. రమేష్‌బాబు దంపతులకు ఒక కుమార్తె, ఒక కుమారుడు సంతానం కాగా, కుమారుడు శ్రీకాంత్ 20 సంవత్సరాల క్రితమే రోడ్డు ప్రమాదం లో మృతిచెందాడు. కుమార్తె శ్రీలతను విశాఖ జిల్లా కశింకోట మండలం తాళ్లపాలెం గ్రామానికి చెందిన వ్యక్తికిచ్చి వివాహం చేశారు. రమేష్‌బాబు ఆర్థిక పరిస్థితి బాగానే ఉన్నా భార్య ఉమాదేవి గత కొంతకాలంగా షుగర్ వ్యాధితో బాధపడుతూ తీవ్ర అనారోగ్యంతో ఉన్నారు. ఒక దశలో ఆమె రెండు కాళ్లు తొలగించే పరిస్థితి దాపురించింది. రమేష్‌బాబు స్వతహాగా ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. భార్య అనారోగ్యం తీవ్ర రూపం దాల్చడంతో చేసేవారు, చూసేవారు ఉండరని దంపతు లిద్దరూ ఆత్మహత్య చేసుకున్నట్లుగా స్థానికులు, బంధువులు చెప్పుకుంటున్నారు. ఘటనా స్థలాన్ని తెనాలి రూరల్ సీఐ బి.చినమల్లయ్య, ఎస్ఐ డి.జయకుమార్ సందర్శించారు. రాత్రికి విశాఖ జిల్లా నుంచి వచ్చిన రమేష్‌బాబు కుమార్తె కాకర్ల శ్రీలత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రమశిక్షణతో ఆడితే విజయం తథ్యం

మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా



షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తున్న సెలక్షన్ కమిటీ సభ్యులు

నరసరావుపేట టౌన్ : క్రీడాకారులు క్రమశిక్షణతో ఆడి విజయం సాధించాలని మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా అన్నారు. శనివారం స్థానిక డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో షటిల్ బాడ్మింటన్ అండర్-14, అండర్-17 బాలుర, బాలికల జిల్లా జట్టు ఎంపిక కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగసరపు సుబ్బరాయ గుప్తా మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని, స్పీకర్ డాక్టర్ కోడెల పట్టణంలో అద్భుతమైన స్టేడి యాన్ని ఏర్పాటు చేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా షటిల్ బాడ్మిం టన్ క్రీడాకారుల ఎంపిక కు వచ్చిన విద్యార్థులను ఆయనకు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ వైవీ చిరంజీవిరావు పరిచయం చేశారు. కార్యక్రమంలో మందాడి రవి, ఆకుల సత్యనా రాయణ, ఎంఎస్ఆర్‌కే ప్రసాదు, బీవీ ఏఎల్ వరప్రసాదు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అసిస్టెంట్ సెక్రటరీ పురుషోత్తమరావు, శ్రీకాంత్, ఖాదర్, ఎంవీ సుబ్బారావు, వీరయ్య, ఈఈ నాగమల్లేశ్వర రావు, ఎన్.సురేష్‌కుమార్ పాల్గొన్నారు. క్రీడాకారులకు భోజనం సదుపా యం, ఎంపికైన క్రీడాకారులకు దుస్తులు ఉచితంగా తన తండ్రి ఆకుల పాండు రంగారావు పేరిట అందజేస్తానని ఆకుల సత్యనా రాయణ ప్రకటించారు.

క్రీడాకారుల ఎంపిక

బాలికల అండర్-17లో కె.శ్రావ్య, ఎం.దయామణి, టి.దివ్య, కె.స్రవంతి, కె.మెహరున్నీసా, వై.మనీషా, ఏ.నాగమనీషా, ఎన్.సింధుజా, వి.హేమలత, కె.బ్యూలా ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్. సురేష్‌కుమార్ చెప్పారు. అండర్ - 14 బాలికల విభాగంలో ఎస్‌కే నసీమా, ఏ ప్రవల్లిక, కే వెనీలా, సీహెచ్ అక్షయ, విజయ కుమారి, పీ శివకుమారి, కే రాజ్యలక్ష్మి, ఈ పావని, జాహ్నవి, ఎస్‌కే నమీబా ఎన్నికయ్యారు. అండర్ - 14 బాలుర విభాగంలో జే నితిన్ కిరణ్, ఎస్‌కే మునీర్, బీ హర్ష, జీ ।విష్ణు ప్రసాదు, ఎం శివసాయి రెడ్డి, డీ హేమంత్, ఎస్‌కే నాగుల్ మీరా, వీ కరుణ్ కుమార్, ఎస్‌కే అబ్దుల్ రెహ్మాన్, అబ్దుల్ ఖాదూష్ ఎంపికయ్యారు. బాలుర అండర్ - 17 ఎంపిక జరుగుతుందని చెప్పారు.

44 మంది మందుబాబులకు ట్రాఫిక్ డ్యూటీ!

● మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఫలితం




నగరంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న మందుబాబులు

గుంటూరు: మద్యం తాగి వాహనాలు నడపరాదని ఎన్నిసార్లు హెచ్చరించినా, జరిమానాలు వసూలు చేసినా మందు బాబుల్లో మార్పు రావడం లేదు. ఈ క్రమంలో తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 44 మందికి జరిమానా విధించడంతో పాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. అర్బన్ ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డీఎస్పీ పాపారావు, ఈస్ట్ ట్రాఫిక్ సీఐ వంశీధర్ ఆధ్వర్యంలో మూడు వంతెనల వద్ద శుక్రవారం రాత్రి 9 గంటల నుంచి 11.30 వరకు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. మందుకొట్టి ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 49 మందిని, కార్లు నడుపుతున్న మరో నలుగురిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి శనివారం కోర్టులో హాజరు పరిచారు. వారికి ఒక్కొక్కరికి రూ. 2,500 జరిమానా విధించారు. అలాగే 44 మందిని నగరంలోని ప్రధాన కూడళ్లలో రెండు గంటలు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. శనివారం వారు నగరంలోని ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ విధులు నిర్వహించారు.

'కష్టాలు ఎదురైనప్పుడు సహనమే పరిష్కారం'

గుంటూరు: కష్టాలు ఎదురైనప్పుడు సహనం వహించడమే పరిష్కారమని బ్రదర్స్ మీరయ్య, డిసిల్లా అన్నారు. వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగుతున్న యోహోషువా సాక్షుల ప్రాదేశిక సమావేశం రెండో రోజు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై దైవ సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవుడు తనకు ఉన్నవాటితో సంతృప్తి కలిగి జీవించాలన్నారు. పిల్లలు దారితప్పకుండా చూసుకోవాలని సూచించారు. పిల్లలు నడవాల్సిన దారిని చూపాలన్నారు. అత్యాశ, మితిమీరిన కోరికలు మనిషిని దిగజారుస్తాయన్నారు. ప్రతి ఒక్కరికీ నిరీక్షణ అవసరమన్నారు. చివరి రోజు ఆదివారం అంతవరకు సహించే వారే రక్షించబడతారనే అంశంపై సందేశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా బ్రదర్స్ జయరాజు, ఐజాక్ సందేశమిచ్చారు. కార్యక్రమానికి పెద్దసంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

ఘనంగా ఆర్టీసీ ఆర్ఎం బర్త్‌డే



కేక్ కట్ చేస్తున్న జ్ఞానంగారి శ్రీహరి

గుంటూరు: ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జ్ఞానంగారి శ్రీహరి జన్మదిన వేడుకలు శనివారం ఎన్టీఆర్ బస్టాండ్‌లోని తిక్కన సమావేశ మందిరంలో ఘనంగా జరిగాయి. అధికారులు, సిబ్బంది, కార్మిక సంఘాల నాయకుల సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్లు, డిప్యూటీ సీటీఎం వాణిశ్రీ, ఏటిఎం వీవీ సుబ్బారావు, కార్మిక సంఘాల నాయకులు హనుమంతరావు, స్వామి, రవీంద్రరెడ్డి, పలువురు అధికారులు, అనధికారులు పుష్పగుచ్ఛాలు, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్ఎం శ్రీహరి హయాంలో రీజియన్ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

పబ్లిక్ నోటీసు

మా క్లయింటు గుంటూరు నగర కొరిటెపాడు, హనుమయ్య నగర్, 1వ లైను, డోర్ నెం. 4-6-55 కాపురస్థులు లేటు పయ్యావుల రామ సుబ్బారావు వురఫ్ సుబ్బారావు గారి ఏకైక కుమార్తె పయ్యావుల జానకి గారి వల్ల పొందబడిన సమాచారము ప్రకారం తెలియజేయునది. మా క్లయింటుకు ఇప్పటికి 29 సం॥ల క్రితం అనగా ది.25-8-1988 తేదీన గుంటూరు జిల్లా నర్సరావుపేట డోర్ నెం. 7-102/1ఇ, యస్.యస్.పి.కాలనీ కాపురస్థులు సోమల గరటాలు గారి కుమారుడు అంజనేయకుమార్‌తో వివాహము జరిగినది. దరిమిలా ఇద్దరు పిల్లలు కలిగి వారికి వివాహాది శుభకార్యక్రమాలు జరిగి ఉన్నవి. మా క్లయింటు తన భర్త అన్ని వ్యసనములకు బానిస అయినందున మా క్లయింటు అతనితో కాపురం చేయలేని పరిస్థితుల వల్ల ఇద్దరు కలిసి గుంటూరు నగర కుటుంబ న్యాయస్థానములో ఎస్.సిఓపి. 465/16 అనే కో పిటీషన్‌ను వారి వివాహమును రద్దు చేయుటకు దాఖలు చేయగా ది.12-4-2017న కోర్టు వారు విడాకులు మంజూరు చేసివున్నారు. మా క్లయింటు తన తల్లిగారైన పయ్యావుల అంజమ్మతో కలిసి తన తండ్రి ద్వారా ది.8-10-2004నదాఖల దస్తావేజు ద్వారాతనకు సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతోగుంటూరు నగర కొరిటెపాడు డోర్ నెం. 4-6-55 గల ఇంటిలోనే నివశిస్తూ ఉన్నది. సదరు ఆస్తితో నా క్లయింటుకు తప్ప ఇతరులకు ఎలాంటిహక్కులు లేవని మరియు మా క్లయింటును స్వాధీన హక్కుభుక్తములు ఎవరు ఎలాంటి ఆటంకములు కలిగించిన పక్షములో నా క్లయింటు తీసుకొనబోయే చట్ట ప్రకార చర్యలకు బాధ్యులు అగుదురని తెలియజేయడమైనది.

జె.నరసింహారావు, యమ్.శ్రీనివాసకుమార్, కె.నరసింహం, న్యాయవాదులు
శ్రీనగర్, గుంటూరు. ఫోన్ : 9848245350

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

లాలాపేట: విద్యుత్‌లైన్‌ల ఏర్పాటులో భాగంగా ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గుంటూరు టౌన్-4 ఏడీఈ ఎం సురేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. వేణుగోపాలస్వామి గుడి, బాపూజీ మఠం ఏరియా, పాతగుంటూరు, బీఆర్ స్టేడియం రోడ్డు, సుద్దపల్లి డొంక, ఆలీ నగర్, పాతగుంటూరు పోలీస్‌స్టేషన్ ప్రాంతాల్లో ఉదయం 8నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

వినాయక చవితి పందిళ్ల నిర్మాణం షురూ

లాలాపేట: వినాయక చవితి సమీపిస్తుండటంతో గణేశ్ మహోత్సవాల పందిళ్ళకు ఏర్పాట్లు మొదలయ్యాయి. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు ప్రారంభించారు. ఇందులో భాగంగా నగరంలోని ఆర్ అగ్రహారం, డీఎస్ నగర్, నల్లచెరువు, నెహ్రూనగర్, కొత్తపేట, పాతగుంటూరు ప్రాంతాల్లో నిర్వాహకులు శనివారం నుంచి ఏర్పాట్లు ప్రారంభించారు. నగరంలో ప్రముఖంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించే వాసవీ యూత్ ఆధ్వర్యంలో చవితి పందిళ్ళకు ఏర్పాట్లు ప్రారంభించారు. ఆర్ అగ్రహారంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం ఎదుట 19వ గణేష్ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి రెండో తేదీ వరకు నవరాత్రులు నిర్వహిస్తున్నట్లు వాసవీ యూత్ అధ్యక్షుడు తూనుగుంట్ల నాగేశ్వరరావు తెలిపారు. అలాగే 3వ తేదీన పూర్ణాహుతి, భారీ అన్నదాన కార్యక్రమం, నాలుగో తేదీన గణపతి నిమజ్జనోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు నల్లచెరువు, డీఎస్ నగర్, పాతగుంటూరు ప్రాంతాల్లో గణపతి మహోత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

ఆంధ్రజ్యోతి
గుంటూరు తూర్పు
5
గుంటూరు | ఆదివారం 20, ఆగస్టు 2017

స్తంభాల గరువులో చోరీ

గుంటూరు : స్థానిక పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని స్తంభాల గరువు మూడో లైనుకు చెందిన పాటిబండ్ల కోటేశ్వరరావు ఇంట్లో చోరీ జరిగింది. కిటికీలో నుంచి కర్ర సాయంతో తలుపు తెరిచి లోపలకు ప్రవేశించిన దొంగలు కంప్యూటర్ టేబుల్‌పై ఉంచిన కోటేశ్వరరావు కుమార్తెకు చెందిన నల్లపూసల గొలుసును అపహరించుకు పోయారు. కోటేశ్వరరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

త్వరలో ఆర్టీసీ సిటీ బస్ పాస్‌లు

రెండు, మూడు రోజుల్లో నగరవాసులకు అందుబాటులో..

గుంటూరు: ఆర్టీసీ సిటీ బస్‌లు నగరవాసులకు మరింత చేరువకానున్నాయి. ఇందుకోసం ఆర్టీసీ సిటీ బస్సులకు పాస్‌లు అందజేయాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. మరో రెండు, మూడు రోజుల్లో పాస్‌లు జారీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ప్రైవేటు సిటీ బస్సుల కంటే తక్కువ ఛార్జీలతో ఆర్టీసీ సిటీ బస్సులు రవాణా సేవలందిస్తున్నాయి. రూ. 5ల కనీస ఛార్జీలతో నగరంలో సిటీ బస్సులు ప్రజల్ని గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. గుంటూరు నగరంలో వేర్వేరు ప్రాంతాలకు అనుసంధానంగా సచివాలయానికి కలుపుకొని 70 సర్వీసులకు పైగా ఆర్టీసీ సిటీ బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. ముఖ్యంగా పేరేచర్ల నుంచి తెనాలి, ఎస్‌వీఎన్ కాలనీ నుంచి ఆటోనగర్, పెద కాకానికి వేర్వేరు సర్వీసులు రాకపోకలు సాస్తున్నాయి. అంతేగాక బృందావన్‌గార్డెన్స్, శ్యామలానగర్,ఏటి అగ్రహారం, కలెక్టరేట్ రోడ్డు, లక్ష్మీపురం, గుజ్జనగుండ్ల, రింగ్ రోడ్డు, గోరంట్ల, పట్టాభిపురం, అరండల్‌పేట మీదుగా ఆర్టీసీ సిటీ బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. అయితే సమయాలు తెలియకపోవటంతోపాటు వెను వెంటనే ఆర్టీసీ సిటీ సర్వీసులు లేకపోవటంతో ఆశించిన స్థాయిలో ఫలితాలు ఉండటం లేదు. సిటీ బస్సులకు కిలో మీటర్‌కు సుమారు రూ.10ల వరకు నష్టాల్ని చవి చూడాల్సి వస్తోందని, అయినప్పటికీ ప్రజల నుంచి వస్తోన్న విజ్ఞప్తులు, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సిటీ సర్వీసులు నడుపుతున్నామని రీజనల్ మేనేజర్ జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు.

త్వరలో మినీ సర్వీసులు..

త్వరలో నగరానికి మరో పది మినీ సర్వీసులు రానున్నాయి. ప్రస్తుతమున్న పెద్ద బస్సుల స్థానంలో మినీ సర్వీసులను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు ఆర్ఎం పేర్కొన్నారు. నగరంలో రోడ్లు ఇరుకుగా ఉండటం, మలుపుల వద్ద పెద్ద బస్సులకు సమస్యగా ఉండటంతో మినీ సర్వీసులు ప్రవేశపెట్టనున్నారు. తిరుమల నుంచి మినీ సర్వీసుల కోసం ఇప్పటికే లేఖ రాశారు. మరో వారం రోజుల్లో మినీ సర్వీసులు నగరానికి చేరుకోనున్నాయి.

త్వరలో పాస్‌లు జారీ..

త్వరలోనే సిటీ బస్సు సర్వీసులకు పాస్‌లు జారీ చేయనున్నారు. ప్రయాణికులకు నెలవారీ పాస్‌లు అందజేయాలని నిర్ణయించినట్లు ఆర్ఎం తెలిపారు. ఆన్‌లైన్‌లోనూ పాస్‌లు జారీ చేయనున్నారు. ముందుగా నెలవారీ పాస్‌లు జారీ చేసిన తరువాత ఫలితాలనుబట్టి వారం, రోజువారీ పాస్‌లు జారీ చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ముందుగా నెలవారీ పాస్‌లకు 8 కిలో మీటర్‌లకు రూ.400లు, 12కిలోమీటర్ల మార్గానికి రూ. 480లుగా నిర్ణయించారు. సిటీ పరిధిలో ఎన్నిసార్లైనా ఎక్కడికైనా రాకపోకలు సాగించేందుకు పాస్‌కు రూ. 750లు ఛార్జీ నిర్ణయించారు. ఇందులో భాగంగా విద్యార్థుల పాస్‌లకు ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే అనేక రూట్‌లలో విద్యార్థులకు పాస్‌లు జారీ చేసిన విషయం తెలిసిందే. సిటీ సర్వీసులకు కూడా పాస్‌లు జారీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

సెంటర్ పార్కింగ్‌లో కార్లు నిలువరాదు

గుంటూరు: బ్రాడీపేట 4వ లైనులో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వ్యాపారులు వాహన చోదకులకు సహకరించాలని ట్రాఫిక్ డీఎస్పీ పాపారావు కోరారు. ఈ మేరకు శనివారం వెస్ట్ ట్రాఫిక్ సీఐ వేమారెడ్డితో కలిసి బ్రాడీపేట 4వ లైనులోని సెంటర్ పార్కింగ్‌ను పరిశీలించారు. అనంతరం తోపుడు బండ్లు, దుకాణాల వ్యాపారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ బ్రాడీపేట 4వ లైనులో ద్విచక్ర వాహనాలను మాత్రమే సెంటర్ పార్కింగ్‌లో ఉంచాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కార్లను నిలుపరాదన్నారు. 1, 2 అడ్డ రోడ్లకు సంబంధించి కార్లును, బ్రాడీపేట ఐదో లైనులోని జైలు ప్రహరీ గోడ పక్కన నిలుపుకోవాలన్నారు. వ్యాపారస్తులు సెల్లార్లను పార్కింగ్ కోసం వినియోగించుకోవాలన్నారు. వ్యాపారులు తమ వాహనాలను, దుకాణానికి వచ్చే వారి వాహనాలను సెల్లార్‌లో పార్కింగ్ చేసుకునేలా చూడాలన్నారు. అదే విధంగా తోపుడు బండ్ల వ్యాపారులు ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగకుండా బండ్లు పెట్టుకోవాలన్నారు.


వ్యాపారుల సమస్యలు తెలుసుకుంటున్న ట్రాఫిక్ డీఎస్పీ పాపారావు, సీఐ వేమారెడ్డి

కేసుల ఉపసంహరణపై ప్రాసిక్యూటర్లకు అవగాహన ఉండాలి

గుంటూరు(లీగల్): కేసుల ఉపసంహరణపై ప్రాసిక్యూటర్లకు పూర్తి అవగాహన ఉండాలని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్ పి మధుసూధనరావు అన్నారు. నగరంలోని కార్యాలయంలో శనివారం జరిగిన ప్రాసికూటర్ల అవగాహన కార్యక్రమంలో ఆయన నాన్ బెయిలబుల్ వారెంట్స్, ఐపీసీ అంశాలను వివరించారు. పీవోసీఎస్‌వోఏ యాక్ట్‌పై తీసుకోవాల్సిన చర్యలపై పీపీ కట్టా కాళిదాసు వివరించారు. నిర్భయ చట్టం, పోలీసులు ఇన్వెస్టిగేషన్ ఎలా చేయాలో తెలియజేశారు. కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ జి లక్ష్మయ్య, పోలీస్ సిబ్బంది, ప్రాసిక్యూటర్లు, కేడర్, టెన్యూర్, డీడీవోపీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మధుసూధనరావు



23న కలెక్టరేట్ ఎదుట ఎంహెచ్‌పీఎస్ మహాధర్నా

గుంటూరు: ముస్లింల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 23వ తేదీన కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించనున్నట్లు ముస్లిం హక్కుల పోరాట సమితి అధ్యక్షులు షేక్ ఖాజావలి తెలిపారు. అరండల్‌పేటలోని కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో సంఘం నాయకులతో కలిసి ఆయన మహాధర్నా పోస్టర్లను విడుదల చేశారు. సమావేశంలో సంఘం నగర అధ్యక్షుడు షేక్ బాజీషహీద్, నాయకులు రబ్బాని, అబ్దుల్ రెహమాన్, జిలాని, సిద్ధిక్, అమీర్, షబ్బీర్ తదితరులున్నారు.

వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు

గుంటూరు(సాంస్కృతికం): కృష్ణనగర్ 1/1లోని శ్రీవెంకయ్య స్వామి కుటీరంలో శనివారం 18వ ఆరాధనోత్సవాలు నూకల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శివప్రసాద్, వీరయ్య, వెంకటేశ్వరరావు, రవి, బుచ్చయ్య, సుబ్రహ్మణ్యం, పవన్, నాగేశ్వరరావు, కుమార్, రమేష్, షణ్ముఖం, రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి సారె సమర్పించిన భక్తులు

గుంటూరు(సాంస్కృతికం): అరండల్‌పేట 4/4 అష్టలక్ష్మీ ఆలయంలో కోటి కుంకుమార్చన సందర్భంగా అర్చనలో పాల్గొన్న 30 మంది సువాసినులు శనివారం అమ్మవారికి సారె (చీర, గాజులు, పసుపు, కుంకుమ, తాంబూలం, ఫలహారం) సమర్పించారు. అమ్మ వారి సారెకు శోభాయాత్రతో తీసుకువచ్చి సమర్పించారు. అమ్మవారికి విశేషాభిషేకాలు, అర్చనలు నిర్వహించిన అనంతరం సారెను అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు ప్రసాద్ మాట్లాడుతూ సోమవారం అమ్మవారికి లక్ష గాజులతో అర్చన, హోమం, మహాపూర్ణాహుతి జరుగుతాయన్నారు.



అన్నదాన సమాజంలో మెగా రక్తదాన శిబిరం

గుంటూరు(సాంస్కృతికం): అమరావతి రోడ్డు అన్నదాన సమాజం ఆడిటోరియంలో భారతీ సాంస్కృతిక, సంగీత కళావేదిక, అఖిల భారత చిరంజీవి యువత కార్యనిర్వాహక అధ్యక్షులు మేకల రవీంద్రబాబు సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిబిరం జరిగింది. శిబిరాన్ని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ కర్తదానం చేయడం వలన ఎన్నో ప్రాణాలను కాపాడగలుగుతామన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ రక్తసేరకణ చేసి దాతలకు సర్టిఫికెట్లు అందించారు. శిబిరంలో 125 మంది హిందూ ఫార్మశి కళాశాల విద్యార్థులు, చిరంజీవి అభిమానులు రక్తందానం చేశారు. కార్యక్రమంలో కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మిరియాల ప్రసాదరావు, అఖిల భారత పంచాయితీ పరిషత్ జాతీయ కార్యదర్శి జాస్తి వీరాంజనేయులు, హిందూ ఫార్మశి కళాశాల చైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి, వైస్ చైర్మన్ డాక్టర్ ఎస్ మధుసూధనరావు, మాజీ ఎమ్మెల్యే చదలవాడ జయరాంబాబు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, జిజిహెచ్ ఆర్ఎంవో డాక్టర్ రాజ్‌నారాయణ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు యర్రగోపు నాగేశ్వరరావు, రూరల్ ఎంపిపి తోట లక్ష్మీకుమారి, టిడిపి నాయకురాలు పోలా విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, కామర్తి శ్రీనివాసరావు, శివప్రసాద్ పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ



ఆకట్టుకున్న మార్కండేయ హరికథాగానం

గుంటూరు(సాంస్కృతికం): గార్డెన్స్ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శ్రీ మద్జాడాధిభట్ల నారాయణదాసు కథాగాన పరిషత్ ఆధ్వర్యంలో ఆదిభట్ల 154వ జయంతి సందర్భంగా శనివారం జరిగిన హరికథాగానం ప్రేక్షకులను ఆకట్టుకుంది. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షులు మస్తానయ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ హరికథా భాగవతార్ పెండెం ధర్మారావు మార్కండేయ కథను హరికథాగానం చేశారు.

అరండల్‌పేటలో అన్నదానం

అరండల్‌పేట 11/1లో సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో 15వ కృష్ణాష్టమి ఉత్సవాల ముగింపు సందర్భంగా శనివారం అన్నదాన కార్యక్రమం జరిగింది. సంస్థ ఉత్సవ కమిటీ చైర్మన్ రాజా యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ప్రపంచ ఫొటోగ్రఫీ వేడుకలు

లక్ష్మీపురం లయన్స్ అసోసియేషన్ హాలులో ఫొటోగ్రఫిక్ అండ్ ఎలైడ్ ట్రేడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పట్వా) ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏసీబీ ఏఎస్పీ జె భాస్కరరరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్వా సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఉదయం ఎండో లైఫ్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో బ్లడ్ షుగర్, బిపి పరీక్షలు, రక్తదాన శిబిరం జరిగాయి. పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాలు, అంధ విద్యార్థులకు బ్రెయిలీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమానికి సంస్థ చైర్మన్ కె కృష్ణ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో అడ్వైజింగ్ కమిటీ సభ్యులు వి శ్రీమన్నారాయణ, పట్వా అధ్యక్షులు గర్నేడి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు అల్లాబక్షు, కార్యదర్శి ఎం సురేంద్ర, కోశాధికారి ఆలా సత్యనారాయణ సభ్యులు పాల్గొన్నారు.





స్తంభాల గరువులో చోరీ


గుంటూరు : స్థానిక పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని స్తంభాల గరువు మూడో లైనుకు చెందిన పాటిబండ్ల కోటేశ్వరరావు ఇంట్లో చోరీ జరిగింది. కిటికీలో నుంచి కర్ర సాయంతో తలుపు తెరిచి లోపలకు ప్రవేశించిన దొంగలు కంప్యూటర్ టేబుల్‌పై ఉంచిన కోటేశ్వరరావు కుమార్తెకు చెందిన నల్లపూసల గొలుసును అపహరించుకు పోయారు. కోటేశ్వరరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



త్వరలో ఆర్టీసీ సిటీ బస్ పాస్‌లు

రెండు, మూడు రోజుల్లో నగరవాసులకు అందుబాటులో..

గుంటూరు: ఆర్టీసీ సిటీ బస్‌లు నగరవాసులకు మరింత చేరువకానున్నాయి. ఇందుకోసం ఆర్టీసీ సిటీ బస్సులకు పాస్‌లు అందజేయాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. మరో రెండు, మూడు రోజుల్లో పాస్‌లు జారీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ప్రైవేటు సిటీ బస్సుల కంటే తక్కువ ఛార్జీలతో ఆర్టీసీ సిటీ బస్సులు రవాణా సేవలందిస్తున్నాయి. రూ. 5ల కనీస ఛార్జీలతో నగరంలో సిటీ బస్సులు ప్రజల్ని గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. గుంటూరు నగరంలో వేర్వేరు ప్రాంతాలకు అనుసంధానంగా సచివాలయానికి కలుపుకొని 70 సర్వీసులకు పైగా ఆర్టీసీ సిటీ బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. ముఖ్యంగా పేరేచర్ల నుంచి తెనాలి, ఎస్‌వీఎన్ కాలనీ నుంచి ఆటోనగర్, పెదకాకానికి వేర్వేరు సర్వీసులు రాకపోకలు సాస్తున్నాయి. అంతేగాక బృందావన్‌గార్డెన్స్, శ్యామలానగర్,ఏటి అగ్రహారం, కలెక్టరేట్ రోడ్డు, లక్ష్మీపురం, గుజ్జనగుండ్ల, రింగ్ రోడ్డు, గోరంట్ల, పట్టాభిపురం, అరండల్‌పేట మీదుగా ఆర్టీసీ సిటీ బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. అయితే సమయాలు తెలియకపోవటంతోపాటు వెనువెంటనే ఆర్టీసీ సిటీ సర్వీసులు లేకపోవటంతో ఆశించిన స్థాయిలో ఫలితాలు ఉండటం లేదు. సిటీ బస్సులకు కిలో మీటర్‌కు సుమారు రూ.10ల వరకు నష్టాల్ని చవి చూడాల్సి వస్తోందని, అయినప్పటికీ ప్రజల నుంచి వస్తోన్న విజ్ఞప్తులు, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సిటీ సర్వీసులు నడుపుతున్నామని రీజనల్ మేనేజర్ జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు.



త్వరలో మినీ సర్వీసులు..

త్వరలో నగరానికి మరో పది మినీ సర్వీసులు రానున్నాయి. ప్రస్తుతమున్న పెద్ద బస్సుల స్థానంలో మినీ సర్వీసులను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు ఆర్ఎం పేర్కొన్నారు. నగరంలో రోడ్లు ఇరుకుగా ఉండటం, మలుపుల వద్ద పెద్ద బస్సులకు సమస్యగా ఉండటంతో మినీ సర్వీసులు ప్రవేశపెట్టనున్నారు. తిరుమల నుంచి మినీ సర్వీసుల కోసం ఇప్పటికే లేఖ రాశారు. మరో వారం రోజుల్లో మినీ సర్వీసులు నగరానికి చేరుకోనున్నాయి.

త్వరలో పాస్‌లు జారీ..

త్వరలోనే సిటీ బస్సు సర్వీసులకు పాస్‌లు జారీ చేయనున్నారు. ప్రయాణికులకు నెలవారీ పాస్‌లు అందజేయాలని నిర్ణయించినట్లు ఆర్ఎం తెలిపారు. ఆన్‌లైన్‌లోనూ పాస్‌లు జారీ చేయనున్నారు. ముందుగా నెలవారీ పాస్‌లు జారీ చేసిన తరువాత ఫలితాలనుబట్టి వారం, రోజువారీ పాస్‌లు జారీ చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ముందుగా నెలవారీ పాస్‌లకు 8 కిలో మీటర్‌లకు రూ.400లు, 12కిలోమీటర్ల మార్గానికి రూ. 480లుగా నిర్ణయించారు. సిటీ పరిధిలో ఎన్నిసార్లైనా ఎక్కడికైనా రాకపోకలు సాగించేందుకు పాస్‌కు రూ. 750లు ఛార్జీ నిర్ణయించారు. ఇందులో భాగంగా విద్యార్థుల పాస్‌లకు ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే అనేక రూట్‌లలో విద్యార్థులకు పాస్‌లు జారీ చేసిన విషయం తెలిసిందే. సిటీ సర్వీసులకు కూడా పాస్‌లు జారీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

సెంటర్ పార్కింగ్‌లో కార్లు నిలువరాదు

గుంటూరు: బ్రాడీపేట 4వ లైనులో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వ్యాపారులు వాహన చోదకులకు సహకరించాలని ట్రాఫిక్ డీఎస్పీ పాపారావు కోరారు. ఈ మేరకు శనివారం వెస్ట్ ట్రాఫిక్ సీఐ వేమారెడ్డితో కలిసి బ్రాడీపేట 4వ లైనులోని సెంటర్ పార్కింగ్‌ను పరిశీలించారు. అనంతరం తోపుడు బండ్ల, దుకాణాల వ్యాపారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ బ్రాడీపేట 4వ లైనులో ద్విచక్ర వాహనాలను మాత్రమే సెంటర్ పార్కింగ్‌లో ఉంచాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కార్లను నిలుపరాదన్నారు. 1, 2 అడ్డ రోడ్లకు సంబంధించి కార్లను, బ్రాడీపేట ఐదో లైనులోని జైలు ప్రహరీ గోడ పక్కన నిలుపుకోవాలన్నారు. వ్యాపారస్తులు సెల్లార్లను పార్కింగ్ కోసం వినియోగించుకోవాలన్నారు. వ్యాపారులు తమ వాహనాలను, దుకాణానికి వచ్చే వారి వాహనాలను సెల్లార్‌లో పార్కింగ్ చేసుకునేలా చూడాలన్నారు. అదే విధంగా తోపుడు బండ్ల వ్యాపారులు ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగకుండా బండ్లు పెట్టుకోవాలన్నారు.


వ్యాపారుల సమస్యలు తెలుసుకుంటున్న ట్రాఫిక్ డీఎస్పీ పాపారావు, సీఐ వేమారెడ్డి



కేసుల ఉపసంహరణపై ప్రాసిక్యూటర్లకు అవగాహన ఉండాలి

గుంటూరు(లీగల్): కేసుల ఉపసంహరణపై ప్రాసిక్యూటర్లకు పూర్తి అవగాహన ఉండాలని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్ పి మధుసూధనరావు అన్నారు. నగరంలోని కార్యాలయంలో శనివారం జరిగిన ప్రాసికూటర్ల అవగాహన కార్యక్రమంలో ఆయన నాన్ బెయిలబుల్ వారెంట్స్, ఐపీసీ అంశాలను వివరించారు. పీవోసీఎస్‌వోఏ యాక్ట్‌పై తీసుకోవాల్సిన చర్యలపై పీపీ కట్టా కాళిదాసు వివరించారు. నిర్భయ చట్టం, పోలీసులు ఇన్వెస్టిగేషన్ ఎలా చేయాలో తెలియజేశారు. కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ జి లక్ష్మయ్య, పోలీస్ సిబ్బంది, ప్రాసిక్యూటర్లు, కేడర్, టెన్యూర్, డీడీవోపీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మధుసూధనరావు





కార్పొరేషన్ హెల్ప్ లైన్			
అదనపు కమిషనర్(రెవెన్యూ, ఎడ్యుకేషన్)	9849908386	ఎంహెచ్‌వో -2(పశ్చిమ)....	9177001865
డిప్యూటీ కమిషనర్(శానిటేషన్, ఉపాసెల్)....	9849908364	బయాలజిస్ట్-	9849908366
సూపరింటెండెంట్ ఇంజనీర్	9849908400	మేనేజర్ -	9849908374
సిటీ ప్లానర్	9959666914	ఫిర్యాదుల విభాగం -	
ఎంహెచ్‌వో-1(తూర్పు)	9849908398		0863 -2345103

ఎయిడెడ్ పాఠశాలల్లో పదోన్నతులు పారదర్శకంగా జరపాలి


వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

గుంటూరు(విద్య): జిల్లాలోని ఎయిడెడ్ స్కూల్స్‌లో జరిగే అక్రమ పదోన్నతులపై దృష్టిసారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు కె నాగ మల్లేశ్వరరావు, ఎం హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు జేసీ-2 ఎం వెంకటేశ్వరరావుకు శనివారం ఫిర్యాదు చేశారు. ఎయిడెడ్ పాఠశాలల్లో పదోన్నతుల కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, అయితే నిబంధనలను తుంగలో తొక్కి కొంతమంది యాజమాన్య పదోన్నతులు కల్పిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సీనియార్టీ జాబితా తయారు చేసి ఖాళీలను స్పష్టంగా ప్రకటించిన తరువాత పారదర్శకంగా నిర్వహించాల్సిన పదోన్నతుల్ని ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. సీనియార్టీ ఉన్న వారిని రెండు, మూడు స్థానాల్లో ఉంచడం, అన్ని ఖాళీలను చూపకుండా కొన్నిటిని బ్లాక్‌చేయడం చేస్తున్నారని పేర్కొన్నారు. అక్రమ పదోన్నతులపై విచారణ జరిపించి వాటిని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, పి ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పురుషులను మహిళలుగా మార్చే కాస్మోటిక్ సర్జరీలు

● ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ సుమితా శంకర్ వెల్లడి



గుంటూరు (మెడికల్): పురుషులను మహిళలుగా మార్చే శస్త్ర చికిత్సలు చిన్న నగరాలకు సైతం అందుబాట్లోకి వస్తున్నట్లు ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ సుమితా శంకర్ తెలిపారు. గుంటూరు వైద్య కళాశాలలో జరుగుతున్న భారతీయ శస్త్రచికిత్స వైద్యనిపుణుల సంఘం (ఏఎస్ఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సదస్సులో కాస్మోటిక్ శస్త్రచికిత్సలపై ఆమె ప్రసంగించారు. పురుషులను మహిళగా మార్చే శస్త్రచికిత్సలకు గతంలో మెట్రోపాలిటన్ నగరాలకు వెళ్లాల్సి వచ్చేదని ఆమె వివరించారు. రొమ్ము కేన్సర్ రోగులకు సర్జరీతో రొమ్ము తొలగించకుండా, దాని ఆకృతి చెడకుండా కేన్సర్ సోకిన కణజాలం తొలగించే ఆధునిక పద్ధతులు అందుబాట్లోకి వచ్చాయన్నారు. మ్యాస్టెక్టమీతో రెండు రొమ్ములు తొలగించినా వాటిని తిరిగి యథాస్థానంలోకి తీసుకొచ్చే రీకన్‌స్ట్రక్టివ్ శస్త్రచికిత్సలు ఉన్నాయని ఆమె వివరించారు. ఫ్లాబ్ ద్వారా కొత్త రొమ్ములు అమర్చవచ్చన్నారు. కొందరు యువతుల్లో రెండు స్థనాలు పరిమాణంలో తేడా ఉండటంతో నలుగురిలో కలిసేందుకు మానసిక ఒత్తిడికి గురవుతుంటారని తెలిపారు. ఇలాంటి వారికి కూడా రెండు రొమ్ములు సమాన పరిమాణంలో ఉంచే కాస్మోటిక్ చికిత్సలు ఉన్నాయని ఆమె వివరించారు.

చెత్త కుండీల్లోనే వ్యర్థాలు వేయాలి


యాప్రాన్‌ను యంత్రం ద్వారా శుభ్రపరుస్తున్న రైల్వే అధికారులు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: రైల్వేస్టేషన్ ఆవరణల్లో వ్యర్థ పదార్థాలను చెత్తకుండీల్లో మాత్రమే వేయాలని దక్షిణ మధ్య రైల్వే సీనియర్ అధికారి బీ సింగయ్య అన్నారు. స్వచ్ఛ పక్వాడా కార్యక్రమంలో భాగంగా శనివారం గుంటూరు రైల్వే స్టేషన్ ఆవరణలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కాంట్రాక్టు సిబ్బంది, ప్రయాణికులతో ఆయన సంభాషించారు. రైల్వే స్టేషన్ ఆవరణలను శుభ్రంగా ఉంచేందుకు ప్రయాణికులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఫిల్ డస్ట్‌బిన్ - డొనేట్ డస్ట్‌బిన్ నినాదాన్ని అమలు చేయాలన్నారు. అనంతరం ప్రత్యేక యంత్రం ద్వారా రైల్వేస్టేషన్‌లోని యాప్రాన్‌లను శుభ్రపరిచారు. కార్యక్రమంలో రైల్వే సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

బొంగరాల బీడులో వ్యక్తి అదృశ్యం

గుంటూరు : స్థానిక అరండల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బొంగరాల బీడు 6వ లైనుకు చెందిన దాసరి శ్రీనివాసబాబు అనే వ్యక్తి ఈ నెల 17న అదృశ్యమయ్యాడు. భార్య వెంకటరమణ సుందరితో కలిసి 17న బాపట్లలో పెళ్లికి హాజరయ్యాడు. అదే రోజు మధ్యాహ్నం ఇద్దరు వ్యక్తులు కారులో ఇంటికి వచ్చి శ్రీనివాసబాబు గురించి కుమార్తెను అడిగి వెళ్లారు. రాత్రికి ఇంటికి వచ్చిన శ్రీనివాసబాబుకు కుమార్తె విషయం చెప్పింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసి వస్తానని బావమరిది స్కూటీ తీసుకుని 17న రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లిన శ్రీనివాసబాబు కనిపించకుండా పోయాడు. శ్రీనివాసబాబుకు అప్పు ఇచ్చిన వారే బకాయి డబ్బు కోసం ఆ రోజు ఇంటికి వచ్చి వాకబు చేసినట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. భార్య వెంకటరమణ సుందరి ఫిర్యాదు మేరకు అరండల్‌పేట పోలీసులు మిస్సింగ్‌కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డుపై చెత్త కుప్పలుంటే ఉపేక్షించేది లేదు

కమిషనర్ అనురాధ


అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్ అనురాధ

గుంటూరు (కార్పొరేషన్): రోడ్డుపై చెత్త కుప్పలు ఉంటే ఉపేక్షించేది లేదని, ఇంటింట చెత్త సేకరణ సక్రమంగా జరిగేలా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా అనురాధ అధికారులను ఆదేశించారు. శనివారం నగర పర్యటనలో భాగంగా వెంగళరావునగర్, రెడ్డిపాలెం, జేకేసీ కాలేజి రోడ్డులో ఆమె పర్యటించారు. పారిశుధ్యం, రోడ్డు విస్తరణ పనులను తనిఖీ చేశారు. తొలుత వెంగళరావునగర్‌లో పర్యటించి పారిశుధ్యం అధ్వానంగా ఉండటంపై కమిషనర్ శానిటరి ఇన్‌స్పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫంక్షన్‌లు జరిగినప్పుడు వచ్చే వర్థాలను రోడ్లపై వేయకుండా సంబంధిత శానిటరి ఇన్‌స్పెక్టర్‌కు తెలియజేసేలా అవగాహన కల్పించాలన్నారు. రోడ్లపె వర్షపు నీరు నిల్వకుండా కాల్వలకు మళ్లించాలని సూచించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తమ వార్డులో ఉన్న బ్లాక్ స్పాట్స్‌ను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రెడ్డిపాలెం పాఠశాలలో స్వచ్ఛభారత్ కింద నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను తనిఖీ చేశారు. జేకేసీ కాలేజి రోడ్డులో విస్తరణ పనులను తనిఖీ చేశారు. రోడ్డు విస్తరణ, డ్రెయిన్ నిర్మాణాలకు అడ్డుగా ఉన్న భవనాలను తొలగించాలని సూచించారు. కమిషనర్ వెంట సీపీ చక్రపాణి, డీసీపీ సత్యనారాయణ, డీఈ ప్రభాకర్‌రెడ్డి, రమేష్ బాబు, ఏసీపీ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో రేపు రుణ మేళా

గుంటూరు (కార్పొరేషన్): నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ స్వయం ఉపాధి పథకాలతో రుణ మేళాను బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో 21వ తేదీ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ సి అనురాధ తెలిపారు. లబ్ధిదారుల ఆన్‌లైన్ దరఖాస్తుల పరిశీలన చేయటం జరుగుతుందన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తూర్పు నియోజకవర్గం, అంకిరెడ్డిపాలెం, ఏటుకూరు, బుడంపాడు, పొత్తూరు, చౌడవరం గ్రామాల అర్జీలు పరిశీలించబడతాయన్నారు. ఆయా స్కీమ్‌ల కింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు విద్యార్హత సర్టిఫికెట్‌తో పాటు కుల, ఆదాయ, రేషన్ కార్డు, మూడు పాస్‌పోర్టు ఫొటోలతో హాజరు కావాలని తెలిపారు.

నేడు ఎల్‌వీఆర్ పాలకవర్గ ఎన్నికలు

హోరాహోరీగా తలపడుతున్న మూడు ప్యానెల్స్ అభ్యర్థులు

గుంటూరు: అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎల్‌వీఆర్ అండ్ క్లబ్ సన్స్ పాలక వర్గానికి ఆదివారం ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో పాలక వర్గం పగ్గాలను కైవసం చేసుకునేందుకు మూడు ప్యానల్స్ హోరాహోరీగా తలపడుతున్నాయి. ఇందుకుగాను శనివారం రాత్రి ప్రముఖ కల్యాణ మండపాల్లో భారీ ఎత్తున విందు పార్టీలు ఏర్పాటు చేశారు. ఎక్కువ మంది సభ్యులు మూడు పార్టీలకు హాజరై అభ్యర్థులను అయోమయంలోకి నెట్టారు. అయితే ఈ ఎన్నికల్లో ఎవరి పానెల్ విజయం సాధిస్తుందన్నది ప్రశ్నార్థకంగా మారింది. క్రాస్ ఓటింగ్ జరిగి అన్ని పానల్స్ నుంచి కొందరుచొప్పున ఎన్నికవుతారని భావిస్తున్నారు. కొందరు రాజకీయ పెద్దలు తెరవెనుక నుంచి చక్రం తిప్పుతున్నారు. అయితే అది ఎంతవరకు ఫలిస్తుందనేది వేచి చూడాలి. కాగా ఆదివారం ఉదయం 9 గంటలకు పోలింగ్ మొదలై, మధ్యాహ్నం 3 గంటలకు ముగియనుంది. ఆ తరువాత కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో 1200 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

పలకలూరు రోడ్డులో వ్యభిచార గృహంపై దాడి

గుంటూరు : స్థానిక పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలకలూరు రోడ్డులో వ్యభిచార గృహంపై పోలీసులు దాడి చేశారు. గోరంట్ల లక్ష్మీ అనే మహిళ ఇల్లు అద్దెకు తీసుకుని వ్యభిచారం నిర్వహిస్తోంది. విశాఖపట్నంకు చెందిన ఓ యువతి, పాత గుంటూరుకు చెందిన కొత్తమాసు సుధీర్ వ్యభిచారానికి పాల్పడుతుండగా పోలీసులు అరెస్ట్ చేశారు. లక్ష్మీ, సుధీర్‌లను అరెస్ట్ చేసి పట్టుబడిన యువతిని హోంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

నగరంలో నేడు...

- ఉదయం 7 గంటలకు లక్ష్మీపురం మథర్ థెరిస్సా విగ్రహం వద్ద ఆనంద ఆదివారం
- 8 గంటలకు బ్రాడీపేట 1/2 వీరాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో నాగేంద్ర స్వామికి సహస్ర నామార్చన
- ఎల్‌వీఆర్ క్లబ్ ఎన్నికలు
- బ్రాడీపేట 2/13 శ్రీ షిరిడి సాయి దీనజన సేవా సమితిలో అంధ బాల బాలికలకు యోగ శిక్షణ
- 9.30 గంటలకు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శ్రీరామ భక్త సేవా రాజ్ సం స్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు పుస్తకాల పంపిణీ
- 10 గంటల నుంచి నాజ్ సెంటర్ లోని గుంటగ్రౌండ్‌లో చేనేత హస్త కళల ప్రదర్శన
- బ్రాడీపేట 2/1 ఎస్‌హెచ్‌వో కార్యాలయంలో సాహితీ మిత్రుల సమావేశం
- 10.30 గంటలకు జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో టైపిస్టు, స్టెనో గ్రాఫర్ల అసోసియేషన్ ఎన్నికలు
- 11 గంటలకు ఎన్‌జీవో హోమ్‌లో మహిళా శిశు సంక్షేమ ఉద్యోగుల అసోసియేషన్ ఎన్నికలు
- సాయంత్రం 4 గంటలకు హాలివుడ్, బాలివుడ్ థియేటర్ వెనుక బ్రాడీపేట ఎల్‌ఈఎం స్కూల్ గ్రౌండ్‌లో హ్యాండ్లూం, హ్యాండీ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్
- 6.30 గంటలకు బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గుంటూరు హ్యూమర్ క్లబ్ హాస్యవల్లరి